





epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం








: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

17-11-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 286 పేజీలు: 16 వెల: 6.50


## రాజ్యాంగంవల్లే హక్కులపై కోర్టుల్లో అప్పీలు

### సిజెఐగా ఇది నా చివరి కార్యక్రమం: గవాయ్

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ అన్నారు. 75 యేళ్ల భారత రాజ్యాంగంపై ఎపి హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ హాజరయ్యారు. ఎపి చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, సిఎం చంద్రబాబులు సిజెఐ బిఆర్ గవాయ్‌కు స్వాగతంపలికారు. జ్యోతి ప్రజల్వనచేసి సదస్సును ప్రారంభించిన సిజెఐ గవాయ్, ప్రారంభిం >>2



ఆదివారం విజయవాడలో ఎపి హైకోర్ట్ న్యాయవాదుల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పాల్గొన్న సిజెఐ జస్టిస్ గవాయ్, హైకోర్టు సిజె ధీరజ్ సింగ్ ఠాకూర్, సిఎం చంద్రబాబు

# మన విధానం 'నేషన్ ఫస్ట్'

### చాయ్‌వాలా ప్రధాని అయ్యారంటే రాజ్యాంగ ఔన్నత్యమే కారణం

### గవాయ్ వంటి జస్టిస్ గైడెన్స్ అవసరం

### 75 యేళ్ల రాజ్యాంగ సదస్సులో సిఎం చంద్రబాబు

### హాజరైన సిజెఐ గవాయ్, హైకోర్టు సిజె ఠాకూర్

**విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** నేషన్ ఫస్ట్ అనే విధంగానే ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోషల్ ఈక్వాలిటీ, ఎకనామిక్ ఈక్వాలిటీ ఉండే సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం కన్పిస్తోం దని... ఈ రకమైన సమానత్వాన్ని సాధించడానికి పబ్లిక్ పాల సీలు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలో అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం సికె కన్వెన్షన్‌లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయవాదుల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిజెఐ జస్టిస్ గవాయ్, ఎపి హైకోర్టు సిజె ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ఛాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించిన నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నారంటే అందుకు భారత రాజ్యాంగమే కారణమనిఅన్నారు. ఇలాంటి సందర్భంలో అంబేద్కర్‌ను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధా నిగా నరేంద్ర మోడీ అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారని వివరించారు.

**ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయవ్యవస్థే**

సమాజంలో ఏమైనా తప్పిదాలు జరిగితే వాటిని సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయవ్యవస్థేనని ముఖ్యమంత్రి అన్నారు. 'సోషల్ మీడియా వచ్చాక ప్రతి ఒక్కరూ ఎడిటర్లు అయిపోతు న్నారు.. వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారని అభిప్రాయ పడ్డారు. వన్ పర్సన్ - వన్ ఓట్.. అనేది అంబేద్కర్ ఇచ్చిన వరం. కొన్ని దేశాల్లోని ఓటర్లకు సమాన హక్కులు >>2

## రూ. 50 లక్షల కోట్లపెట్టుబడులు

# ఐదేళ్లలో రాక

### విశాఖ సిఐఐ సదస్సు ఫలితంగా రానున్న రూ. 13 లక్షల కోట్లు పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా ఎపికి ప్రపంచ గుర్తింపు

### ఇక వివిధ రంగాల సత్వర అభివృద్ధి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా ఎపిని ప్రపంచం గుర్తించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖలో రెండు రోజుల పాటు నిర్వహించిన సిఐఐ పెట్టుబడులదారుల భాగస్వామ్య సదస్సు అత్యంత విజయవంత మైందన్నారు. ఎనర్జీ, పర్యాటక, అతిథ్యేయ, విద్యా, ఎఐ, క్వాంటం కంప్యూటస్, టెక్స్‌టైల్, ఎలక్ట్రానిక్, రవాణా రంగాల్లో పెట్టుబడుల ద్వారా లాభాలను అర్జించేందుకు అవసరమైన పెట్టుబడులు పెట్టేందుకు పలు విదేశీ సంస్థలు ఆసక్తి చూపాయన్నారు. ముఖ్యంగా డ్రోన్స్ ఇతర రంగాల్లో యువత ఆంధ్ర పట్ల మొగ్గు చూపిందన్నారు. వివిధ దేశాల నుంచి 30కి పైగా మంత్రులు ఈ భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. భాగస్వామ్యాలు, పెట్టుబడులు, ఎంవోయూలు ఇలా 67 సెషన్లను రెండ్రోజుల్లో నిర్వహించగలిగామని సిఎం వివరించారు. 45దేశాల్లో మనసమ్మిట్ చర్చనీయాంశమైందన్నారు. విశాఖ పేరు మార్మోగుతోందంటే టీం వర్క్‌తోనే ఇది సాధ్యమైంది. దావోస్‌లో ఎంవో యూలు బయట జరుగుతాయి. ప్రపంచం ఏ దిశగా ముందుకు వెళుతోంది అన్నారు. భవిష్యత్ ఏ విధంగా ఉంటుంది, ఎదురయ్యే సవాళ్లు, అందివచ్చే అవకాశాలపై మెయిన్ వెన్యూలో చర్చిస్తారు అన్నారు. కానీ వినూత్న పద్ధతిలో విశాఖ సమ్మిట్‌కు మనం శ్రీకారంచుట్టాం. ఎవరికి ఏ సబ్జెక్ట్ పైన ఆసక్తి ఉంటే ఆ సెమినార్‌కు సమ్మిట్‌లో అంతా ప్లానింగ్ తో నిర్వహించామన్నారు. ప్రధాని మోడీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. దేశంలో సుస్థిర ప్రభుత్వం ఉంది, పెట్టుబడులు పెట్టొచ్చనే ధైర్యాన్ని పారిశ్రామికవేత్తల్లో కలిగించారు అని అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. విధ్వంసపాలనకు చరమగీతం పలికారు. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో కూటమి ప్రభుత్వాన్ని >>2

## ఇక పంచాయతీలకు ఐఎస్ఓ గుర్తింపు

### రాష్ట్రంలోని 19 జిల్లాల్లో ప్రయోగాత్మకంగా 24 గ్రామాల ఎంపిక

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 24 గ్రామ పంచాయితీలకు అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్‌వో) గుర్తింపు కోసం కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. 52 పంచాయితీలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి తొలి దశలో 24కు గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటోంది. రెండోదశలో మిగిలిన 28 పంచాయితీల్లో ఏర్పాట్లు చేయనుంది. ప్రజలకు అందిస్తున్న పౌర సేవలు,దస్త్రాల నిర్వహణ, సుపరిపాలన, ఘనవ్యర్థాల నిర్వహణ,పాలనలో పారదర్శకత, ధ్రువపత్రాల జారీ, జవాబుదారీతనం, ఇలా 32 అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబర్చిన పంచాయితీలకు ఐఎస్‌వో సర్టిఫికెట్ జారీ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీల్లో పలు సంస్కరణలు తీసుకొస్తోంది. పాలనలో పారదర్శకత, మెరుగైన పౌరసేవల కోసం చర్యలుతీసుకుంటోంది. తాజాగా 'స్వర్ణ పంచాయితీ' పోర్టల్‌ను ప్రారంభించింది. కేరళ స్ఫూర్తితో ఐఎస్‌వో గుర్తింపునకు ఇప్పుడు అడుగులు వేస్తోంది. ఆ రాష్ట్రంలో 941 పంచాయితీలు,152 బ్లాకులు, ఐఎస్‌వో గుర్తింపు సాధించాయి. దేశంలో ఈ ఘనత సాధించిన తొలి రాష్ర ంగా కేరళ గుర్తింపు సాధించింది. ఏపీలో 19 జిల్లాల్లో ఎంపిక చేసిన 25 పంచాయితీల్లో ఆరు నెలల క్రిందట కసరత్తు ప్రారంభమైంది. కేరళకు చెందిన స్థానిక పరిపాలనా వ్యవహారాల సంస్థ సేవలను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించు కుంటోంది. ఐఎస్‌వో ప్రమాణాల మేరకు 80% పనులు పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నారు. నెలాఖరులోగా మిగతా 20% పూర్తి చేసి ఐఎస్‌వో గుర్తింపునకు నివేదించనున్నారు. దీనిపై సంబంధిత ప్రతినిధుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుని సర్టిఫికెట్ కోసం సిఫార్సు చేయనుంది. సేవలు,నాణ్యత,భద్రత,ఉత్పత్తులు,సామర్థ్యం వంటి అంశాల్లో తగిన ప్రమాణాలు పాటించే సంస్థలకు జెనీవా ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్‌వో) సర్టిఫికెట్ జారీ చేస్తుంది. ఇది ప్రభుత్వేతర సంస్థ.160కి పైగా సభ్య దేశాలు ఈ సంస్థకు అనుబంధంగా ఉన్నాయి. ఇందులో భారత్ కూడా ఒకటి. ప్రపంచంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు,పరిశ్రమలు ఐఎస్‌వో గుర్తింపు పొంది నిర్ధేశిత గడువు తర్వాత మళ్లీ పునరుద్ధరించుకుంటాయి. వీటిలో స్థానిక ప్రభుత్వాలూ ఉన్నాయి. దేశంలో మహారాష్ట్ర,ఒడిశా ప్రభుత్వాలు కూడా తమ రాష్ట్రాల్లో పంచాయితీలకు ఐఎస్‌వో గుర్తింపునకు తాజాగా ధరఖాస్తు చేశాయి. రాష్రంలో ఎంపిక చేసిన పంచాయితీల్లో పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురాను న్నారు. ప్రతి కార్యాలయంలోనూ ఫ్రంట్ ఆఫీస్‌ప్రజలు తమ సమస్యలు ఒకరి తర్వాత మరొకరు సిబ్బందికి తెలిపేలా టోకెన్ సిస్టంసమస్యలు పరిష్కరించాక ప్రజల మొబైల్ ఫోన్లకు సమాచారం అందుబాటులోకి అనేక దశాబ్దాల క్రితం నాటి దస్త్రాలుప్రజలు అడిగిన సమాచారం నిర్ధేశిత గడువులోపు అందించే ఏర్పాట్లు మరణ, జనన ధ్రువీకరణ,ఇతర సర్టిఫికెట్లు గంటల వ్యవధిలో జారీ చేసే వ్యవస్థ 500 రకాలైన సేవలు ప్రజలకు తెలిసేలా సమాచార బోర్డుల ప్రదర్శనసేవలపై ఏటా అంతర్గత ఆడిట్‌నైపుణ్యాలు పెంచుకునేలా సిబ్బందికి ఎప్పటికప్పుడు శిక్షణ కార్యాలయాలకు వచ్చేవారికోసం ఆవరణలో మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయం, చంటిపిల్లల సంరక్షణ కేంద్రాలు ఉంటాయి. పంచాయి తీలను నూతన సంస్కరణలతో పట్టణ పాలకసంస్థలకు దీటుగా రూపొందిస్తు న్నామని డిసిఎం పవన్ వెల్లడించిన నేపథ్యంలో ఐఎస్ఓ గుర్తింపుకు కృషి జరుగుతుంది.

### మరో ఎన్‌కౌంటర్

### మహిళ సహా ముగ్గురు మావోయిస్టుల మృతి

2లో

## ప్రభుత్వ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం

### పెరిగిపోతున్న అప్పులు: మాజీ సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నేతృత్వంలోని టిడిపి కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్సీ అధినేత జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. కాగ్ విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు.

"2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో చాలా నిరుత్సాహకరమైన వృద్ధిని వెల్లడిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఆదాయాలు వేగంగా పెరుగు >>2



రైలు నుంచి కిందపడిన బొమ్మను పరిశీలిస్తున్న ఎఎస్పీ, సిబ్బంది

## వీడని సతీష్ మృతి మిస్టరీ

### బొమ్మతో బండారం బయటపడేనా?

### మొన్న రెండు, నిన్న మూడు బొమ్మలతో పరిశీలన

**తాడిపత్రి, నవంబరు16, ప్రభాతవార్త:** టిటిడి మాజీ ఎవిఎస్‌వో సతీష్‌కుమార్ హత్యకేసు బండారాన్ని బొమ్మతో బయటపెట్టాలనే పోలీసుల ప్రయత్నం ఏ మేరకు ఫలించనుందోననే విషయం ఆసక్తికరంగా మారింది. శుక్రవారం సతీష్ మృతి సంఘటన చోటు చేసుకున్నప్పటి నుంచి రాష్ట్రంలో ఈ కేసు దర్యాప్తుపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. శనివారం రెండు బొమ్మలు ఒక రైలు..ఆదివారం మూడు బొమ్మలు..ఒక రైలును వినియోగించిన పోలీసులు సీన్ రీకన్‌స్ట్రక్షన్ ద్వారా సతీష్ మృతిపై నెలకొన్న సందిగ్ధతకు తెరదించాలని ప్రయత్నిస్తున్నారు. జిఆర్‌పి నుంచి కేసును బదిలీ చేసుకున్న తాడిపత్రి పోలీసులు ఆదివారం సంఘటనా స్థలంలో మరోసారి సీన్ రీకన్‌స్ట్రక్షన్‌ను ప్రయోగించి ఘటన జరిగిన తీరును అంచనా వేసే ప్రయత్నం చేశారు. ఎఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి నేతృత్వంలోని పోలీసు బృందం చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్‌లో మూడు బొమ్మలను ఉంచి వివిధ రకాలుగా ప్రయోగ పూర్వక చర్యలు చేపట్టారు. సతీష్‌కుమార్ ఎత్తుకు, బరువుకు సమానంగా ఉండేలా మూడు బొమ్మలను తయారుచేసి నిలబడిన స్థితిలో తోస్తే ఎలా..కూర్చున్న స్థితిలో ప్రమాదవ >>2




17-11pg2exHMNWJQER.qxd:17-11pg2exHMNWJQER.qxd 1/1/02 6:57 AM Page 1





ఆదివారం సూరత్‌లో బుల్లెట్ రైలు స్టేషన్ నిర్మాణం పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలపై తర్జనభర్జనలు

## ఆఫ్‌లైన్/ఆన్‌లైన్ విధానం టోకెన్లు విడుదలపై కుదరని ఏకాభిప్రాయం!, రేపు టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసంలో మోక్షమార్గం వైకుంఠద్వారం పదిరోజులు తెరచి దర్శనాలు చేయించే విధానంపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. గతంలోలాగా వైకుంఠ ఏకాదశి,వైకుంఠ ద్వాదశి(డిసెంబర్ 30,31తేదీలు)పర్వదినాలతోబాటు మరో ఎనిమిదిరోజులు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు విడుదల చేయడంతోబాటు ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్(ఎస్‌ఎస్‌డి)టోకెన్లు జారీ విధానంపై టిటిడి బోర్డు, అధికారులు ఒక నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. ఇప్పటికే ఈ అంశంపై బోర్డు, టిటిడి అధికారులు పలు దఫాలుగా సమాలోచనలు చేసినా సామాన్యభక్తులను దృష్టిలో ఉంచుకుని ఎలా అమలుచేస్తే సాఫీగా ప్రశాంతంగా తిరుమలకు చేరుకుని వివాదాలు లేని వైకుంఠద్వార దర్శనం చేసుకోగలరనే విషయంపై అధికారులు తలలుపట్టుకుంటున్నారు. పదిరోజులకు సంబంధించి తిరుపతిలో ప్రత్యేక కౌంటర్లు అదనంగా ఏర్పాటుచేసి పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఒకేసారి టోకెన్లు జారీచేయాలా లేక ఆయా రోజులకు సంబంధించి ఏరోజుకారోజుముందురోజు టోకెన్లు జారీచేయడం వల్ల సమస్య పరిష్కారం చేయగలమా అనే చర్చ సాగిస్తున్నారు.పదిరోజులకు సంబంధించి టోకెన్లు పూర్తిఅయ్యేవరకు జారీ చేసినా భక్తులు తిరుమలకు చేరుకోవడంపై ఆందోళనలు రేకెత్తుతున్నాయనేది ప్రధాన సమస్య.అంతేగాక గతంలోలాగా టోకెన్లు,టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతించాలా?లేదా అనేది కూడా ఇప్పుడు గందరగోళంగా మారింది. ఎలాంటి టోకెన్లు, టిక్కెట్లు లేకుండా అనుమతించినా భక్తుల రద్దీని నియంత్రించడం కూడా చాలా కష్టంగా మారుతుందనేది అధికారులు మల్లగుల్లాలు పడతున్నారు. డిసెంబర్‌నెల అందునా వర్షాలు కురిసినా, చలిగాలులు,మంచు ప్రభావం తీవ్రంగానే ఉంటుంది. దీనివల్ల తిరుమలకు భక్తులను అనుమతించినా రెండులక్షలమందిచేరితే పరిస్థితులు తారుమారయ్యే ప్రమాదం లేకపోలేదనేది టిటిడి అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాది పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు దాదాపు 7.80లక్షల మంది భక్తులకు కల్పించారు. ఇందుకోసం 2024 డిసెంబర్‌నెలలోనే పదిరోజుల ముందే ఆన్‌లైన్‌లో (పది రోజులకు) 1.59లక్షల ఎస్ఇడి టిక్కెట్లు విడుదల చేయడం జరిగింది. అలాగే ఆఫ్‌లైన్‌లో (పది రోజులకు) 4లక్షల టైమ్‌స్లాట్ (ఎస్ఎస్‌డి)ఉచిత టోకెన్లు జారీ చేశారు. వీరేగాక వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో వివిఐపిలు, విఐపిలు స్వయంగా వచ్చి వైకుంఠద్వారంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో గత జనవరిలో చోటుచేసుకున్న ఘటనలతో టిటిడి అధికారులు ఇప్పుడు తీసుకోనున్న నిర్ణయంపై దర్శనాలు అనుమతించే విధానం మంగళవారం (రేపు)తిరుమలలో జరగనున్న టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆధ్వర్యంలోసమావేశంలో ఖరారుకానుంది.

**గత ఘటనలతోనే అధికారుల్లో భయం!:**

సాక్షాత్తు మహావిష్ణువే కలియుగంలో ఏడుకొండలవేంకటేశ్వరస్వామిగా భక్తులను కటాక్షిస్తున్నారని, ఆలయంలోపల వైకుంఠద్వార దర్శనం చేసుకుంటే పాపాలనుండి విముక్తికలిగి మోక్షం లభిస్తుందని కోట్లాదిమంది భక్తుల విశ్వాసం. ఇదే ప్రగాఢనమ్మకంతో దేశంలోని అనేక రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివస్తారు. 2019వరకు ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లోమాత్రమే వైకుంఠద్వారాలను తెరచి భక్తులకు మోక్షం కల్పించేవారు. ఆ రెండురోజులు అన్ని ప్రత్యేక దర్శనాలను ,ఆర్జితసేవలు రద్దుచేసి గతంలో ఎలాంటి టోకెన్‌లేని భక్తులు కూడా తిరుమలకు చేరుకుని సాఫీగా ప్రశాంతంగా 1.80లక్షలమంది వరకు వైకుంఠద్వార దర్శనం చేసుకునేవారు. అందుకు తగ్గట్లు అప్పటి టిటిడి బోర్డు, ఉన్నతాధికారులు ప్రణాళికలు అమలుచేసి పటిష్టంగా ఏర్పాట్లుతో ముగించేవారు. అయితే 2020వ సంవత్సరం నుండి గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి బోర్డు పెద్దలు పదిరోజులు వైకుంఠద్వారాలను తెరచి భక్తులను అనుమతించేలా చూస్తున్నారు. దీనివల్ల భారీగా భక్తులు తరలివస్తుండటంతో నియంత్రించలేక విఫలమై ఈ ఏడాది జనవరి 8వతేదీ తిరుపతిలో దురదృష్టవశాత్తు ప్రత్యేక కౌంటర్ల వద్ద తోపులాట తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుని భక్తులు ప్రాణాలు కోల్పోయారు.

దీంతో ఇప్పుడు మళ్ళీ పదిరోజులు వైకుంఠ ద్వారదర్శనాలు కొనసాగిస్తున్నా భక్తులను అనుమతించే విషయంపై కీలక నిర్ణయాలు ఓ కొలిక్కిరాలేదు. పూర్తిగా ఆఫ్‌లైన్‌లో జారీచేస్తే ఎలా అమలుచేయాలి?పూర్తిగా ఆన్‌లైన్‌లో జారీచేస్తే సామాన్యభక్తులు, తిరుపతి స్థానికులు అందుకోలేక మరింత గందరగోళం నెలకొనే పరిస్థితులు తలెత్తుతాయి. ఇవన్నీ భేరీజు వేసుకుని డిసెంబర్ 30,31తేదీల్లో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియల టోకెన్లు స్థానికులకు మాత్రమే కేటాయిస్తే మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2026 జనవరి 1వతేదీకి సంబంధించి అన్ని దర్శనాలు రద్దుచేసినా పూర్తిగా మిగిలిన వైకుంఠ దర్శనాలు ఆన్‌లైన్ చేయడం వల్ల కొంతవరకు భక్తుల రద్దీని నియంత్రించే అవకాశం ఉంటుందనేది అధికారుల ఆలోచన. మరీ రేపు మంగళవారం జరగనున్న టిటిడి బోర్డు సమావేశంలో ఎలాంటి నిర్ణయం వెలువడనుందనేది భక్తుల్లో ఉత్కంఠగా మారింది.

**మోక్షమార్గం దర్శనాలకు అనూహ్యరద్దీ:**

తిరుమల ఆలయంలో వైకుంఠద్వారాలను ప్రతి ఏడాది ధనుర్మాసంలో వచ్చే వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో తెరచి దర్శనభాగ్యం కల్పిస్తారు. ఈ రోజుల్లో వైకుంఠద్వారంలో ఇష్టదైవాన్ని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోయి మోక్షం కలుగుతుందని భక్తుల విశ్వాసం. తిరుమల ఆలయంలో స్వామివారికి కుడివైపున వైకుంఠద్వారం ఉంది. వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లోమాత్రమే 48గంటలు పాటు (రెండు రోజులు మాత్రమే)తెరచివుంచి భక్తులకు దర్శనం కల్పించేవారు. ఆ తరువాత భక్తుల నుండి వస్తున్న అనూహ్యస్పందనతో శ్రీరంగంలోని రంగనాథస్వామి ఆలయం తరహాలో తిరుమల ఆలయంలోనూ పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు తెరచి సామాన్యభక్తులకు మోక్షం కల్పిస్తున్నారు. సామాన్యభక్తులు, ధనవంతులు టిక్కెట్లు,టోకెన్లు లేకుండా నేరుగా ఆ పది రోజులు తిరుమలకు వస్తే ఆలయంలోనికి ప్రవేశించే అవకాశం కూడా ఉండదు.

# మన విధానం 'నేషన్ ఫస్ట్'

>> ఉండవని.. ఓటు హక్కు విషయంలో పేదధనిక, లింగ బేధాలు లేని దేశంగా భారత్ దేశం ఉందని చెప్పారు. ఓటు విషయంలో ఇంకా పేదధనిక తారతమ్యాలు ఉన్నాయని.. ఈ అంతరాలను తగ్గించేలా అందరూ ఆలోచన చేయాలని సిఎం సూచించారు. అందరికీ సమాన అవకాశాలు కలిగేలా చేయగలిగితే.. ఈ తారతమ్యాలు మాయం అవుతాయని అభిప్రాయపడ్డారు. అందుకే నేను హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రచిస్తున్నామని.. దీనికి అందరి నుంచి సహకారాన్ని కోరుతున్నా" అనిని సిఎం చెప్పారు. ప్రధాని మోడీకూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతారని.. ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబ సభ్యులుగానే భావించాలని.. వసుధైక కుటుంబం భావన ఉండాలని వివరించారు. అలాగే ఒకరి సార్వభౌధికారంలో వేరే వారు జోక్యం చేసుకోకుండా పరిధులు దాటకుండా ఉండాలని.. ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పిందని సిఎం చంద్రబాబు అన్నారు.

**గవాయ్ లాంటి వ్యక్తులు గైడ్ చేస్తూనే ఉండాలి**

జస్టిస్ బిఆర్ గవాయ్ సిజెఐ స్థాయిలో ఉన్నా... చాలా సింపుల్‌గా ఉంటారని ముఖ్యమంత్రి చెప్పారు. సమానవత్వానికి సిజెఐ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని... చాలా మంచి మనస్సున్న వ్యక్తి జస్టిస్ గవాయ్ అనే చెప్పారు. తన విధి నిర్వహణలో గవాయ్ మంచి తీర్పులు ఇచ్చారని... ప్రజలంతా ఆ తీర్పులు గుర్తు పెట్టుకునేలా ఉంటాయని చంద్రబాబు అన్నారు. గవాయ్ లాంటి వారు దేశాభివృద్ధి కోసం నిరంతరం గైడ్ చేస్తూనే ఉండాలని కోరారు. "అమరావతిలో ఈ సదస్సు జరుగుతోంది... సిజెఐ బిఆర్ గవాయ్ కూడా మహారాష్ట్రలోని అమరావతి నుంచే వచ్చారని సిఎం వివరించారు. తాను సిఎంగా, సిజెఐగా గవాయ్, ఎపి హైకోర్టు సిజెగా ధీరజ్ సింగ్ ఠాకూర్ ఉన్నామని... మేం మా విధులను రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

**దేశంలో పెద్దఎత్తున మానవ వనరులు**

ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానం మారిందని.. పరిస్థితులు కూడా మారుతున్నాయని సిఎం చంద్రబాబు చెప్పారు. చాలా దేశాలు యువత లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని.. కానీ భారత దేశానికి అలాంటి సమస్య లేదు. మన దేశంలో పెద్ద ఎత్తున మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని.. భారత దేశాన్ని ప్రపంచంలో నెంబర్1 స్థానంలో నిలిపేలా ప్రధాని పనిచేస్తున్నారని చెప్పారు. 2047 నాటికి ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు ప్రథమ స్థానంలో నిలిచే స్థాయికి ఎదగాలనేదే లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు బిటిని ప్రమోట్ చేయాలనే విధాన నిర్ణయం తీసుకున్నామని.. హైదరాబాద్ అభివృద్ధే దానికి నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

# రాజ్యాంగంవల్లే హక్కులపై కోర్టుల్లో అప్పీలు

>> వారు. ఈ సందర్భంగా సాంఘిక ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారని జస్టిస్ బిఆర్ గవాయ్ అన్నారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన ప్రసంగం ప్రతి న్యాయవాదికి కంఠోపాఠం కావాలని చెప్పారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఓ స్థిర పత్రంగా చూడలేదని కాలానుగుణంగా మార్పులు అవసరమనే భావించారని తెలిపారు. కొన్ని అంశాల్లో సవరణ సులభమని కాని మరి కొన్ని అంశాల్లో చాలా కఠినమని జస్టిస్ గవాయ్ చెప్పారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మరుసటి యేడాదే రిజర్వేషన్ల అంశంపై మొదటి సవరణ చేసుకున్నామని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఏడుగురు జడ్జిల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చిందని జస్టిస్ గవాయ్ వివరించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రిమీలేయర్ విధానం ఉండాలన్నది నా అభిప్రాయమని పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండరాదని విశాఖ కేసు తీర్పులో సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపారు. మరో 2 రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్నాను. సిజెఐగా ఇది నా చివరి కార్యక్రమం. నా స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతి. సిజెఐగా నా చివరి కార్యక్రమంలో కూడా అమరావతిలోనే కావడం విశేషం. ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం ఇచ్చింది. సాంఘిక, ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా తనను నియమించిన తర్వాత తొలిసారిగా ఎపి రాజధాని అమరావతికి వచ్చానని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలోనఎపి హైకోర్టు సిజె జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత చాలా మైలురాళ్లు అధిగమించాం అన్నారు ప్రజలందరికీ సమాన అవకాశాలు, జవాబుదారీతనం ఉండేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. పేదలకు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీలకు వివిధ అంశాల్లో రక్షణ కల్పించేలా రాజ్యాంగాన్ని రాశారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు. జాతీయ సమగ్రత, ప్రజాస్వామ్య భావన, సోషల్ ఇంటిగ్రేషన్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాజ్యాంగ రచన చేశారు. రాజ్యాంగానికి 1951 సంవత్సరంలో తొలి సవరణ చేస్తే.. ఇప్పటి వరకు 106 రాజ్యాంగ సవరణలు జరిగాయి అన్నారు. మహిళా రిజర్వేషన్ల చట్టం, వర్క్ ప్లేసులో మహిళలపై వేధింపుల నిరోధక చట్టం, లోకాయుక్త చట్టం ఇలాంటి వాటి ద్వారా న్యాయ వ్యవస్థలో మార్పులు వచ్చాయి అన్నారు.

# రాష్ట్రంలో నేడు, రేపు భారీ వర్ష సూచన

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంక తీరంలో శనివారం అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో బుధవారం వరకూ తమిళనాడు,కేరళ రాష్ట్రాల్లో,సోమ,మంగళ వారాల్లో ఏపీ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. సోమవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,అన్నమయ్య,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు,ప్రకాశం,వైఎస్సార్ కడప జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. మంగళవారం నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు,ప్రకాశం, శ్రీసత్యసాయి వైఎస్సార్ కడప, అన్నమయ్య,చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవచ్చని అంచనా వేస్తోంది. అల్పపీడనం ప్రభావంతో కోస్తా తీరం వెంబడి గంటకు 35 కి.మీ.వేగంతో గాలులు వీచే అవకాశ ముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని సూచించింది. ఈ నెల 21 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. దీని ప్రభావంతో 24 నుంచి 27 వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. మరో పక్క రాష్ట్రంలో చలి తీవ్రతం కొనసాగుతోంది. తెలంగాణ,ఒడిశా సరిహద్దుల్లోని పలు ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో అత్యల్పంగా 7 డిగ్రీలు నమోదైంది. అదే జిల్లా లోని దుంబ్రిగుడలో 7.6,హుకుంపేట, ముంచంగిపుట్టులో 8.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## వారం - వర్జ్యం

17-11-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
త్రయోదశి పూర్తి
చిత్త తె.5.01, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.11.19-1.07
దు.ము.12.16-1.01, 2) ము.2.32- 3.17
శుభసమయం : ఉ.9.15 - 9.55
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** పలుకుబడి కలిగినవ్యక్తులతో పరిచయాలు లాభిస్తాయి. సోదరుల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందం కలుగుతుంది.

**వృషభం:** కొన్ని అవకాశాలు అనుకోకుండా లభిస్తాయి. ప్రయాణాలు. సంతానం ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. శ్రమ ఫలించే సమయం.

**మిథునం:** ముఖ్య వ్యవహారాలలో తొందర పాటు వద్దు. వ్యాపారాలు అనుకూలంగా వుంటాయి.పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కర్కాటకం:** పాత మిత్రలను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.వస్తు,వస్త్రాలాభాలు పొందుతారు.

**సింహం:** కార్యాలయములో ఉన్నతాధికారుల మెప్పును పొందే శుభసూచనలు ఉన్నాయి.పోటీ పరీక్షలలో, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య :** నూతన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. శ్రమకు తగ్గిన ఫలితం దక్కుతుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**తుల :** మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుని పనులు పూర్తి చేస్తారు.బాంధవ్యాల యత్నాలు అనుకూలిస్తాయి.

**వృశ్చికం:** శత్రువులు సైతం మిత్రలుగా మారి సాయం అందిస్తారు. సంగీత సాహిత్యా విషయాలలో ఆసక్తి చూపుతారు.వస్త్రలాభాలు.

**ధనుస్సు:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడుతారు.వృత్తివ్యాపారాలు విస్తరిస్తారు.

**మకరం:** రాజకీయ, కళారంగాల వారికి విదేశీ యోగం. వాహన సౌఖ్యం. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**కుంభం:** మరిన్ని లాభాలు కోసం అదనపు మార్గాలను అన్వేషిస్తారు, అంతంత ఫలితాలు సాధిస్తారు.కోర్టుకేసుల నుండి బయట పడతారు.

**మీనం :** స్త్రీలలో విభేదాలు ఏర్పడే సూచనలు ఉన్నాయి. జాగ్రత్తలు పాటించండి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రూ. 50 లక్షల కోట్ల పెట్టుబడులు ఐదేళ్లలో రాక

>> గెలిపించారు. 60 దేశాలకు చెందిన ప్రతినిధులు భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. 700కు పైగా బీటూబీ సమావేశాలు జరిగాయన్నారు. మొత్తంగా రూ.13లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సిఐఐ సదస్సు కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే కాదని అన్నారు. మేధోపరమైన చర్చలకు, వినూత్న ఆవిష్కరణల్ని పంచుకునేందుకు కూడా దేశవిదేశాల నుంచి పారిశ్రామిక వేత్తల్ని, మేధావుల్ని, విదేశీ ప్రతినిధుల్నికూడా ఆహ్వానించాంఅన్నారు. 500 మంది విద్యార్థు లను సెలెక్ట్ చేసి ఈ సిఐఐ సదస్సుకు ఆహ్వానించాం అన్నారు ఔత్సాహిక పారిశ్రామికవేత్త లుగా వారిని మార్చాలన్నదే మా ఉద్దేశం అన్నారు.ఆస్పిరెంట్ ఇండస్ట్రియలిస్ట్స్‌గా వారిని మార్చే అవకాశం ఉంటుంది అన్నారు. ఆర్టీఐహెచ్ ద్వారా వినూత్న ఆవిష్కరణల్ని,ఆలోచనల్ని, స్టార్టప్‌లను పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యం యువత, విద్యార్థుల ఆలోచనలకు ఇదో వేదిక కావాలన్నదే మా ఉద్దేశం అన్నారు.

ఇదోక వినూత్నమైన పారిశ్రామిక అభివృద్ధి మోడల్. కేంద్ర ప్రభుత్వం క్వాంటం మిషన్ తీసుకువచ్చింది. క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేసి దానిని మనం అందిపుచ్చుకున్నాం అన్నారు. 2026 జనవరికి క్వాంటం వ్యాలీ ఏర్పాటు అవుతుంది అన్నారు. గ్రీన్ ఎనర్జీ లేకపోతే గూగుల్ డేటా సెంటర్ రాదు. ఎకోసిస్టం తయారైంది కాబట్టే మరో నాలుగైదు డేటా సెంటర్లు ఏర్పాటుకు ముందుకు వచ్చారు. ఈజ్ నుంచి గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వచ్చాం. సింగపూర్‌ను ఒప్పించి మళ్లీ రాష్ట్రానికి తీసుకువచ్చాం. అమరావతిలో భాగస్వామి కాకపోయినా ఇతర ప్రాంతాల్లో కలిసి పనిచేసేలా ఒప్పించాం. బ్రాండ్ దెబ్బతింది. రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ 18 నెలల్లో వచ్చాయి. 17 లక్షల ఉద్యోగాలుకూడా వస్తాయి. పరిశ్రమలకు విశ్వాసం కల్పించాలనే దేశంలో ఎక్కడా లేనట్టుగా ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తున్నాం. దీనికి సావరిన్ పవర్‌ను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. గుడ్ గవర్నెన్స్, డెవలప్మెంట్‌పై శ్రద్ధపెడతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాం. 10 ఏళ్లలో 1 ట్రిలియన్ డాలర్ల కోటిమందికి ఉద్యోగాలు తీసుకురావటమే లక్ష్యంగా పనిచేస్తున్నాం అన్నారు. శ్రీకాకుళంనుంచి కుప్పం వరకూ అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతోంది. ఎంఎస్ఎంఇ పార్కులు, పోర్టులు, రైలు,రోడ్ లాంటి ఇన్ ఫ్రా అభివృద్ధి చేస్తున్నాం. ఈస్ట్ టు వెస్ట్ లాజిస్టిక్స్ డెవలప్ చేయాలని నిర్ణయించాం అన్నారు. డీప్ టెక్నాలజీలను అభివృద్ధి చేయాలని నిర్ణయించాం, ఏరోస్పేస్, క్వాంటం, ఏఐ, 12శాతం కాదు. సీరియస్ ఇన్వెస్టర్స్‌తోనే మాట్లాడి ఒప్పందాలు చేసుకున్నాం అన్నారు. 8.8 లక్షల కోట్లు పెట్టుబడులు కేబినెట్‌లో క్లియర్ చేసి ఉత్పాదన దశకు వస్తాం అన్నారు. 20 లక్షల కోట్ల పెట్టుబడులు మెటీరియలైజ్ అవుతుంది అన్నారు. ప్రతీ 15 రోజులకూ ఎస్ఐపీసీ, ఎస్ఐపిబి సమావేశాలు, విజన్ డాక్యుమెంట్, 25 పాలసీలు పెట్టుకుని ప్రోత్సహిస్తున్నాం అన్నారు. గతంలో బకాయిలు పెట్టిన పరిశ్రమలకూ ఇన్సెంటివ్‌లు ఇచ్చాం. బ్రాండ్ ను రివైజ్ చేసుకుని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో వెళ్తున్నాం అన్నారు. 3 ఏళ్లలోనే ఈ పెట్టుబడులు అన్నీ ఉత్పత్తి దశకు వస్తాయి, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ దీనిని పర్యవేక్షి స్తుంది. అన్నారు పరిశ్రమలు వచ్చేందుకు ఇప్పటికే మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అలాగే వాటికి ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు కూడా మా వద్ద విధానం ఉంది. మొత్తంగా ఎకనామిక్ యాక్టివిటీ రివైవ్ అవుతుంది. జీఎస్టీ ఆదాయం కూడా వస్తుంది అన్నారు.



ఆదివారం పాట్నాలోని హరిమందిర్‌ను కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించిన కేంద్ర మంత్రి పాశ్వాన్

# నితీశ్ ప్రమాణోత్సవానికి హాజరుకానున్న ప్రధాని



**పాట్నా, నవంబరు 16:** బీహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాజధాని పాట్నా గాంధీ మైదానంలో ప్రమాణస్వీకారానికి సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎవరనేది కూడా లాంఛనంగా ప్రకటించాల్సి ఉంది. అయితే పాశ్వాన్, మాంఝీ వంటి నేతలు నితీష్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. సిఎం పదవిలో నితీష్ కొనసాగుతారని చెబుతున్నారు. ఈ నెల 19 లేదా 20 తేదీన నితీష్ కుమార్ ముఖ్యమంత్రిగా, ఎన్‌డిఎ కూటమి మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పలువురు కేంద్రమంత్రులు, ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఇక కొత్త ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా సోమవారంనాడు నితీష్ మంత్రివర్గం సమావేశమై త్వరలో గడువు తీరనున్న అసెంబ్లీని రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకుంటుంది. అనంతరం నితీష్ తన రాజీనామాను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు సమర్పిస్తారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తారు. ఆ తరువాత ఎన్‌డిఎ ఎమ్మెల్యేలతో సమావేశమై శాసనసభా పక్ష నేతగా నితీష్ కుమార్‌ను ఎన్నుకోనున్నారు. 243 అసెంబ్లీ స్థానాల్లో ఎన్‌డిఎ కూటమి 202 స్థానాల్లో విజయం సాధించింది. ప్రతిపక్ష మహాగఠ్ బంధన్ 35 స్థానాలకు పరిమితమైంది. దీంతో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 19 లేదా 20న బీహార్ సిఎంగా నితీష్‌కుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. కేబినెట్ కూర్పు కోసం కూటమిని ప్రతి పార్టీకి ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి పదవి చొప్పున నితీష్ కుమార్ ప్రభుత్వం చోటు కల్పించనున్నట్లు సమాచారం. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్‌కుమార్ సహా ఎన్‌డిఎ కూటమి సీనియర్ నేతల సమావేశంలో ఈ మేరకు అవగాహన కుదిరినట్లు తెలుస్తోంది. ఈ ఫార్ములా ప్రకారం, బిజెపికి కేబినెట్‌లో సింహభాగం వాటా దక్కనుంది. కమలం పార్టీకి 15 నుంచి 16 మంత్రి పదవులు లభించే అవకాశముంది. జెడియుకు 14, ఎల్‌జెపికి 3 మంత్రిపదవులు దక్కే అవకాశం కనిపిస్తోంది. జితిన్ రామ్ మాంఝీ సారథ్యంలోని హెచ్ఏఎం (సెక్యులర్)కు ఒకటి, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ ఆర్ఎల్ఎంకు ఒక మంత్రి పదవి దక్కే వీలుంది. కాగా, కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారం తేదీని ఇంకా ప్రకటించనప్పటికీ సాధ్యమైనంత త్వరలోనే ఉండవచ్చని తెలుస్తోంది.

# మరో ఎన్‌కౌంటర్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2024 జనవరి నుండి ఆపరేషన్ ఖగార్ పేరిట నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో దండకార్యాలను జల్లెడ పడుతుండడంతో 23 మాసాలుగా ఇప్పటికే వందలాది మంది నక్సల్స్ మృతి చెందగా సుమారు 300 మంది ఛత్తీస్‌గఢ్, మహరాష్ట్ర, తెలంగాణ ప్రభుత్వాల ముందు లొంగిపోయిన విధితమే. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లా పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు జెజ్జి, చింతగుఫా పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమల్‌పాడ్ అటవీ ప్రాంతంలో జిల్లా రిజర్వ్‌డ్ భద్రతా బలగాలకు నక్సలైట్లకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు దళ కమాండర్స్‌తో పాటు ముగ్గురు మరణించినట్లు సుకుమా జిల్లా పోలీస్ సూపరిండెంట్ కిరణ్ ఛవాన్ ఆదివారం సాయంత్రం విలేకరులకు వెల్లడించారు. మృతి చెందిన వారిలో మద్వీదేవా అలియాస్ జెనివి లిథియా కమాండర్‌తో పాటు మరో మావోయిస్టు మహిళా కోంత ఏరియా కమిటి దళ కమాండర్ పోడియం గంగి ఇద్దరి దళ కమాండర్ లు మృతి చెందగా మరో మహిళ నక్సలైట్ కిస్తారామ్ ఏరియా కమిటి దళ సభ్యురాలు సోడి గంగి మృతి చెందినట్లు ఎస్పి కిరణ్ ఛవాన్ వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టు ఒక్కొక్కరిపై 5 లక్షల రూపాయల చొప్పున రివార్డు ఉన్నట్లు వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో మృతి చెందిన మావోయిస్టుల నుండి కిట్ బ్యాగ్‌లు, 303 రైఫిల్స్, బిజిఎల్ లాంఛర్లు, ఇతర ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

**ఇప్పటికైనా లొంగిపోండి: బస్తర్ రేంజ్ ఐజి సుందర్‌రాజన్**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో దండకారణ్యంలో మిగిలిపోయిన మావోయిస్టులు ఇప్పటికైనా ఆయుధాలతో వచ్చి ప్రభుత్వానికి లొంగిపోతే ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందని, సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని, ఆయుధాలు దించి లొంగిపోవాలని బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజన్ మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం చివరి దశలో ఉందని, ఆ ఉన్న కొద్దిమంది అయిన ప్రభుత్వానికి లొంగిపోతే ప్రాణాలు దక్కుతాయని, హింసను విడిచిపెడితే పునరావాసం కల్పిస్తామని సుందర్‌రాజన్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం

>> తాయని టిడిపి, జనసేన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది. టిడిపి కూటమి ప్రభుత్వ ఆర్థిక పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2025- 26 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో గతేడాదితో పోలిస్తే కేవలం 7.03 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్ల వినియోగానికి అడ్డం పడతాయి. ఈ రెండింటి ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే కేవలం 2.85 శాతం మాత్రమే పెరిగింది.

గత రెండేళ్ల (2023-24 నుంచి 2025- 26) మొదటి అర్థభాగంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి వార్షిక వృద్ధి రేటు కేవలం 2.75 శాతంగా ఉంది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం. అయినా, రాష్ట్రం అద్భుతమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని చంద్రబాబు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. 2024 -25లో 12.02 శాతం, 2025-26లో 17.1 శాతం జీఎస్‌డీపీ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉంటే పన్నుల రాబడి కూడా 12 శాతం నుంచి 15 శాతం వరకు పెరగాలి. కానీ వాస్తవ వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే. మరోవైపు, మూలధన వ్యయం గత రెండేళ్లలో మైనస్ 16 శాతం వార్షిక వృద్ధి రేటుతో క్షీణించడం మరింత బాధాకరమని జగన్ అన్నారు.

# వీడని సతీష్ మృతి మిస్టరీ

>> శాత్తు పడితే ఎలా..ఆత్మహత్యకు పాల్పడితే ఎలా అనే విషయాలను బొమ్మల ద్వారా పరిశీలనాత్మకంగా ప్రయోగించి చూశారు. మొదటి బొమ్మను నిల్చోబెట్టి కిందకు పడవేయగా అది 61 అడుగుల దూరంలోనూ, రెండవ బొమ్మ నిలబడి ప్రమాదవశాత్తు కాలు జారేలా చేయగా అది 88 అడుగుల దూరంలోనూ, మూడవ బొమ్మ కూర్చొని జారి పడగా 46 అడుగుల దూరంలో పడిపోవడాన్ని పోలీసులు డ్రోన్ కెమెరాతో చిత్రీకరించారు. ఈ కేసు విచారణలో కొన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. రైల్వే టిసి, ఇతర సిబ్బందిని విచారించిన పోలీసులు డ్రోన్ కెమెరాల సాయంతో సీన్ రీకన్‌స్ట్రక్షన్ దృశ్యాలను చిత్రీకరించారు. సతీష్‌కుమార్ అనుమానాస్పద మృతి కేసులో ఆదివారం మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన ప్రయాణించిన రైలులో లభించిన లగేజి సంచిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన 29వ సీటు రిజర్వు చేసుకుంటే 11వ సీటులోకి సదరు లగేజి ఎలా వచ్చిందనే అంశం అనుమానాస్పదంగా మారింది. తిరుపతి ఆర్పీఎఫ్ కార్యాలయంలో ఉదయం 8 గంటలకు అప్పగించారని చెబుతున్న ఈ లగేజి బ్యాగును ఎవరు అప్పగించారనే అంశం కూడా సందిగ్ధంగా మారింది. ఆదివారం సుమారు 5 గంటల పాటు కొనసాగిన సీన్ రీకన్‌స్ట్రక్షన్ ద్వారా కేసు దర్యాప్తు వేగవంతం కానుందని పోలీసు వర్గాలు తెలిపాయి. టిటిడి పరకామణి కేసులో కీలక అధికారిగా ఉన్న పూర్వ ఎవిఎస్‌వో సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి కేసును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు, సాధ్యమైనంత త్వరగా కేసు దర్యాప్తును పూర్తి చేసి దోషులను కోర్టుముందర పెట్టాలనే పట్టుదలతో ఉన్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు. శవపరీక్ష నివేదిక రావాల్సి ఉండటం, సతీష్ చరవాణితో పాటు ఆయన భార్య చరవాణిని కూడా సాంకేతిక సాయంతో పరిశీలించిన వివరాలు బహిర్గతం కావాల్సి ఉండటంతో ఇప్పుడే పూర్తి వివరాలు వెల్లడించలేమని పోలీసులు చెబుతున్నారు.

17-11Pg3exHMNWJQER.qxdo/p:17-11Pg3exHMNWJQER.qxd 1/1/02 7:10 AM Page 1





ఆదివారం రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డు ప్రదానోత్సవంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సిఎం చంద్రబాబు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, సుప్రీం మాజీ సిజె ఎన్.వి.రమణ తదితరులు

# ఆలోచనలను సంస్థలుగా మార్చిన రామోజీ

## రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

## నమ్మిన సిద్ధాంతాలను వదలని అక్షరయోధుడు: సిఎం చంద్రబాబు

### రామోజీ పేరే ఒక బ్రాండ్: తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు16:** తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని, సమస్యల పరిష్కారం కోసం సీఎంలు ముందుకు వస్తే సహకరిస్తామని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల సమస్యలు కుటుంబంలోని సమస్యల్లాంటివే, కలిసి కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. రామోజీ ఓ కుగ్రామం నుంచి వచ్చి ఎంతో గొప్పస్థాయికి చేరారని, ఆలోచనలను సంస్థలుగా తీర్చిదిద్దిన వ్యక్తి రామోజీరావు ఆయన పేర్కొన్నారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ విపత్తు వచ్చినా రామోజీరావు స్పందించేవారని చెప్పారు. రామోజీరావు దానం చేస్తూ ప్రజలనూ భాగస్వాములను చేసేవారని,సమాజానికి స్ఫూర్తిగా నిలవడమే ఓ గొప్ప విజయమన్నారు. మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలని సూచించారు. ఏఐ యుగంలో ఫేక్ న్యూస్‌ను కనిపెట్టడం సవాలుగా మారిందని పేర్కొన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం, విలువల కోసం చివరి శ్వాస వరకు పోరాడిన రామోజీరావు సేవలు చిరస్మరణీయమని ఏపీ సిఎం నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఆయన ఏర్పాటు చేసిన వ్యవస్థలు శాశ్వతంగా నిలిచి ఉంటాయని, ఆయన స్ఫూర్తి ఎందరికో ఆదర్శమని అన్నారు. అక్షర యోధుడు రామోజీరావుకు నా ఘన నివాళులు. ఆయన సేవలను ఎప్పటికీ మర్చిపోలేం. సమాజంలో ప్రతిపక్షం బలహీనంగా ఉన్నప్పుడు, ఆ లోటును రామోజీరావే తన పత్రిక ద్వారా భర్తీ చేసేవారు. ప్రభుత్వాల లోపాలను ఎత్తిచూపుతూ, ప్రజల గొంతుకగా నిలిచారు. ఆయన కేవలం ఒక మీడియా అధినేత మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కలిగిన ఒక మార్గదర్శకుడు అని ప్రశంసించారు. నమ్మిన సిద్ధాంతం కోసం దేనినైనా వదులుకునే తత్వం ఆయనది. ఈనాడు పత్రికను కేవలం వార్తలకే పరిమితం చేయకుండా, ప్రజలను సమాజ సేవలో భాగస్వాములను చేశారు. ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, తన సొంత డబ్బుతో బాధితులను ఆదుకోవడానికి ముందుకు వచ్చేవారు. రామోజీరావుకు తెలుగు భాషపై ఉన్న మమకారాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. రామోజీరావు స్ఫూర్తితో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగు భాష పరిరక్షణకు, దాని అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒక సీఎంగా తెలుగు భాషను కాపాడేందుకు ఏమైనా చేస్తాను.రామోజీరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపైనా ఉంది అని ఆయన స్పష్టం చేశారు. రామోజీరావు సంస్థలు తెలంగాణకు గర్వకారణంగా నిలిచాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీ రెండువేల ఎకరాల కళాఖండమని, తెలంగాణకు నాలుగో అద్భుతంగా ఆర్‌ఎఫ్‌సీ నిలిచిందని కొనియాడారు. పొంతన లేని వివిధ రంగాల్లో ఒకే వ్యక్తి రాణించడం చాలా కష్టం. రామోజీరావు రోజుకు 18 గంటలు శ్రమించే వారు. రామోజీ ఏ రంగంలో అడుగుపెట్టినా తనదైన ముద్ర వేసేవారు. రామోజీ అవార్డు గొప్ప గౌరవంగా భవిష్యత్‌లో నిలుస్తుంది. రామోజీరావు స్ఫూర్తిని భావితరాలకు మనం అందించాలి. పదవుల గురించి సీఎంలకు తాను సిఫార్సు చేయనని నిక్కచ్చిగా చెప్పేవారు. రామోజీరావు పేరు కాదు, ఒక బ్రాండ్. రామోజీ గ్రూపు సంస్థలకు మా సంపూర్ణ సహకారం ఉంటుంది. రామోజీ అవార్డుల ఆలోచన చేసిన కుటుంబసభ్యులను అభినందిస్తున్నా.రామోజీ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కుటుంబసభ్యులు భావించడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ భారత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, కేంద్రమంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండిసంజయ్, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ ఐటి,పరిశ్రమల శాఖ డి. శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, మానవ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళసంస్కృతి, మహిళా సాధికారత, యూత్ ఐకాన్ వంటి ఏడు విభాగాల్లో ఈరామోజీ ఎక్సలెన్స్ అవార్డులను ప్రదానం చేశారు. రామోజీరావు ఆదర్శాలను,ఆయన సేవా దృక్పథాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ అవార్డులను ఏర్పాటు చేసినట్లు రామోజీ గ్రూప్ సంస్థల ప్రతినిధులు తెలిపారు.





మీట్ ది ప్రెస్‌లో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

# ప్రశ్నార్ధకంగా మారిన ఎన్నికల సంఘం

## సమగ్ర సంస్కరణలు అవసరం

### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగబద్ధ ఎన్నికల సంఘం పాత్ర ప్రశ్నార్థకమైందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా అన్నారు.ఈ నేపథ్యంలో సమగ్ర ఎన్నికల సంస్కరణలు ఆవశ్యమని ఉద్ఘాటించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం ఎన్నో ఇబ్బందులను కల్పించిందన్నారు. తల్లిదండ్రుల పుట్టిన తేదీ సర్టిఫికెట్లను సమర్పించాలంటూ తీవ్రమైన ఆంక్షలు విధించిందని, తద్వారా అత్యధిక సంఖ్యాకులు ఓటర్లుగా నమోదు చేసుకోలేకపోయారని ఆయన పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమి పార్టీలను నిరాశపరిచాయన్నారు. దీనిపై వారు నిశితంగా ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో డి. రాజా మాట్లాడారు. దేశం నేడు సంక్లిష్ట పరిస్థితుల్లో ముందుకు సాగుతున్నదని, భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో ఎన్నడూ పాల్గొనని ఆర్‌ఎస్‌ఎస్ తపాలా బిళ్ళను, ఆ సంస్థ శత వార్షికోత్సవం సందర్భంగా, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విడుదల చేయడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ నగర యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు ఐజేయూ సభ్యులు షేక్ బాబు. సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ .రమణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు పాల్గొన్నారు.

## అమరావతి భూ సమీకరణ పంచాయతీల్లో

# రూ.1305 కోట్లతో మౌలిక సదుపాయాలు

### అమరావతిలో 423 కోట్లతో ఫ్లడ్ పంపింగ్ స్టేషన్లు

### టెండర్లు పిలిచిన అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**రాజంపేట, నవంబరు 16 ప్రభాతవార్త:** రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులకు శుభవార్త. సి ఆర్ డి ఏ భూములు సమీకరించిన గ్రామపంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎట్టకేలకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చర్యలకు కార్యాచరణ సిద్ధం చేసింది. రోడ్లు, డ్రైనేజీ, అవెన్యూ ప్లాంటేషన్లు, విద్యుత్, మొత్తం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, నిర్మాణం పనులు చేపట్టేందుకు ఎడిసిఎల్ ఆదివారం టెండర్ ప్రక్రియ ప్రారంభించింది. రాజధాని జోన్ 8 తో పాటు రాజధాని అమరావతి చుట్టుపక్కల జోన్ల అభివృద్ధికి కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. ప్రభుత్వం భూములు సమీకరించిన కృష్ణాయ పాలెం, వెంకట పాలెం, పెనుమాక, ఉండవల్లి గ్రామపంచాయతీలలో 1305.39 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టనుంది. అలాగే రాజధానికి వరద ముప్పు లేకుండా 8400 క్యూసెక్కుల వరద నీటిని పంపింగ్ చేసేం దుకు ప్రపంచ బ్యాంక్, ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో 423.64 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచింది. అలాగే రాజధాని నీటి అవసరాలు తీర్చేందుకు కొండవీటి వాగు, గుంటూరు ఛానల్ లకు రెగ్యులేటర్ కూడా ఏర్పాటు చేస్తారు. రెండు లైన్ల బ్రిడ్జిని కూడా నిర్మించేందుకు 55 కోట్లతో టెండర్లు పిలిచారు.1784 కోట్ల ఏంతో పిలిచిన టెండర్లను పనులు చేపట్టడంతో పాటు పూర్తయిన తర్వాత రెండేళ్ల పాటు నిర్వహణ చేసేందుకు కూడా టెండర్లలో షరతు విధించారు. టెండర్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమవుతుంది. టెండర్లలో పాల్గొనేందుకు డిసెంబర్ 9 చివరి గడువుగా నిర్ణయించారు. ఇదే రోజున టెక్నికల్ బిడ్ కూడా ఓపెన్ చేసి నిర్మాణ సంస్థను ఖరారు చేస్తారు.

# 'సిట్'వద్దకు రాలేను, విచారణకు హైదరాబాద్‌కు రండి

### మాజీ టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి సమాచారం

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని చెంత సేవకుడిగా సేవలందించిన టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కల్తీనెయ్యి కేసులో విచారణ చేయడానికి సిబిఐ సిట్ అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం ఇప్పటికే ఆయనకు సిట్ అధికారులు గత వారమే నోటీసులు జారీచేశారు. అయితే కొన్ని అనివార్యకారణాల వల్ల 13వతేదీ ,16వతేదీ విచారణకు రాలేనని 17వతేదీ తరువాత వస్తానని సమాచారం



ఇచ్చారు. ఇప్పుడు ఆయన ఏకంగా శనివారం సిట్ అధికారులకు తనదైన శైలిలో సమాచారం ఇవ్వడం, తనకు ఆరోగ్యం సరిగా లేనందున తిరుపతిలోని సిట్ తాత్కాలిక కార్యాలయానికి రాలేనని, వీలైతే 20వతేదీ హైదరాబాద్‌లోని తన ఇంటికి వచ్చి విచారణ చేయవచ్చని తెలిపారు. దీంతో సిట్ అధికారులు ఇప్పుడు అనుసరించే వ్యూహం ఏంటనేది కల్తీనెయ్యి ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న, రిమాండ్‌లో ఉన్న నిందితుల్లో మరింత ఆందోళన నెలకొందని తెలుస్తోంది. ఇదేసమయంలో వైవి మాజీ పిఎ చిన్నఅప్పన్నను కస్టడీకి తీసుకునే అంశంపై నేడు నెల్లూరు ఏసిబి కోర్టు తీర్పువెలువరించనుంది. ఒకవేళ కోర్టు కస్టడీకి ఇస్తే అప్పన్నను కూడా హైదరాబాద్‌కు తీసుకెళ్ళి సుబ్బారెడ్డితో బాటు కలిపి విచారణ చేస్తారా అనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే 20వతేదీ విచారణకు వస్తున్నామని సిట్ కూడా ఆయనకు సమాచారం అందించడం విశేషం.

# రాజకీయాల్లోకి మోహనరంగా కుమార్తె ఆశా కిరణ్

**విజయవాడ, నవంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత వంగవీటి మోహనరంగా కుమార్తె వంగవీటి ఆశా కిరణ్ రాజకీయాల్లో క్రియాశీలకం కానున్నారు. విజయవాడలో ఆదివారం తన తండ్రి వంగవీటి మోహన రంగా విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం కుమార్తె వంగవీటి ఆశా కిరణ్ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. రాధా రంగా మిత్రా మండలి ఆహ్వానం మేరకు తాను ఇకపై కార్యక్రమాల్లో చురుకు



గా పాల్గొంటానని తెలిపారు. తన తండ్రి రంగా ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తాననిఆమె పేర్కొన్నారు. కొంతకాలంగా ప్రజా జీవితానికి దూరంగా ఉన్న ఆశా కిరణ్, ఇకపై తన ప్రయాణం పూర్తిగా బహిరంగంగా, ప్రజల మధ్య ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాధా రంగా మిత్రా మండలి మధ్య ఉన్న గ్యాప్‌ను పూరించడానికి తాను వస్తున్నానని ఆశా కిరణ్ స్పష్టం చేశారు.

# అప్పు చెల్లించమని అడిగినందుకు హత్య

### కర్ణాటక పోలీసుల అదుపులో నిందితులు

**కుప్పం, నవంబర్ 16 ప్రభాతవార్త:** తన పెదనాన్న కుమారుడి వద్ద నుంచి తీసుకున్న నలభై లక్షల అప్పు తిరిగి చెల్లించక ఎగ్గొట్టాలని భావించి వరుసకు అన్న అయ్యే వ్యక్తి మరొకరి సాయంతో తమ్ముడినే హతమార్చి ఇంటి కింద గుంతలో పూడ్చి పెట్టిన సంఘటన చిత్తూరు జిల్లా కుప్పంలో ఆదివారం వెలుగుచూసింది. ఈసంఘటనకు సంబంధించి కర్ణాటక, ఆంధ్ర పోలీసు అధికారులు తెలిపిన మేరకు కుప్పం పట్టణంకుచెందిన కమలనాథ్ కుమారుడు శ్రీనాథ్ తనకుటుంబంతో బెంగళూరులో స్థిరపడ్డాడు. శ్రీనాథ్ చిన్నాన్న అయిన బలరాం కుమారుడు ప్రభాకర్ డికెపల్లిలో ఉంటూ 2013లో ఓ హత్య కేసులో నిందితుడుగా ఉండడంతో జైలుకు వెళ్లి 2022లో బయటకు వచ్చాడు. ఇతని భార్యది ముద్దనపల్లి. కాగా ప్రభాకర్ బెంగళూరులో శ్రీనాథ్ ఇంట్లో జరిగిన ఓ శుభకార్యానికి హాజరయ్యాడన్నారు. ఈ నేపథ్యంలో శ్రీనాథ్ బాగానే ఉండడంతో అతన్ని వ్యాపారం చేద్దాం అరవై లక్షలు పెట్టుబడి పెట్టు ఏడాది లోపే లాభాలు



కర్ణాటక పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

వస్తాయని చెప్పి ప్రభాకర్ శ్రీనాథ్ నుంచి దాదాపు 40లక్షలు అప్పు తీసుకున్నాడు. అయితే ఏడాది అనంతరం ఎలాంటి లాభం ఇవ్వలేదు, శ్రీనాథ్ ఈవిషయంపై ప్రభాకర్‌ను అడిగాడు. చివరకు తన పాప ఆరోగ్యం బాగా లేదని పది లక్షలు కావాలని అడిగితే గత అక్టోబర్ నెలలో కుప్పానికి రమ్మని ఇస్తానని చెప్పి పని కాలేదని ప్రభాకర్ పంపేశాడన్నారు. కుప్పం వచ్చే సమయంలో ఫోన్ తేవద్దని సైతం సూచించాడన్నారు. ఈ నేపథ్యంలో గత నెల 27న శ్రీనాథ్ కుప్పంకు వచ్చాడని అప్పటికే శ్రీనాథ్‌ను హతమార్చాలని నిర్ణయించుకున్న ప్రభాకర్ తనకు జైలులో పరిచయం అయిన చిత్తూరుకు చెందిన మరో నిందితుడ్ని కుప్పంకు పిలిపించుకున్నాడు. స్థానిక కాలనీలో అసంపూర్తిగా ఉన్న ఇంటిని ఇదివరకే కొనుగోలు చేసిన ప్రభాకర్ శ్రీనాథ్‌కు అక్కడకు తీసుకెళ్లి మత్తుమాత్రలు ఇచ్చాడన్నారు. అనంతరం అతని తలపై సమ్మెటతో కొట్టి హతమార్చి ఇంట్లో తీసిన గుంతలో పూడ్చిపెట్టి వెళ్లిపోయారన్నారు. తన భర్త కుప్పం వెళ్లి రాకపోగా శ్రీనాథ్ భార్య అక్టోబర్ 31న కుప్పంకు వచ్చి ప్రభాకర్‌ను అడిగితే తనకు తెలియదని పేర్కొన్నాడన్నారు. దీంతో శ్రీనాథ్ భార్య బెంగళూరు అత్తిబెలే స్టేషన్‌లో తన భర్త కన్పించడం లేదని ఫిర్యాదు చేసింది. దీంతో కర్ణాటక పోలీసులు ప్రభాకర్‌ను అదుపులో తీసుకుని విచారించగా బుకాయించాడన్నారు. చివరకు అతని సెల్‌ఫోన్ కాల్ డేటా పరిశీలించి చిత్తూరుకు చెందిన వ్యక్తిని అదుపులో తీసుకుని విచారించగా హత్య కేసు వెలుగుచూసిందన్నారు. ఆదివారం కర్ణాటక పోలీసులు నిందితులను తీసుకువచ్చి కాలనీలోని ప్రభాకర్ ఇంటినుంచి శ్రీనాథ్ మృతదేహాన్ని వెలికితీశారు. కర్ణాటక పోలీసులకు అర్బన్ సిఐ శంకరయ్య, ఎస్సై బాబులు సహకరించారు.

# రెండోఘాట్‌లో కారు బోల్తా

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినుండి తిరుమలకు వస్తున్న తమిళనాడు భక్తుల కారు రెండోఘాట్‌లో లింకురోడ్డుకు కిలోమీటరు ముందే అదుపు తప్పి బోల్తాపడింది. కారు అతివేగంగా నడపడంతో మలుపువద్ద అదుపుచేయలేక రైలింగ్‌ను ఢీ కొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో తమిళనాడు భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. ఐదేళ్ళచిన్నారి ఉన్నట్లు పోలీసులుతెలిపారు. అదేమార్గంలో వెళుతున్న ప్రయాణీకులు కారులోంచి భక్తులను బయటకు తీసి వాహనంలో తిరుమల అశ్వనీఆస్పత్రికి తరలించారు.ఈ సంఘటనతో తిరుమలకు వచ్చే వాహనాలు కిలోమీటరు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు, తిరుమల



ట్రాఫిక్ పోలీసులు అక్కడకు చేరుకుని కారును తొలగించారు. ఆ తరువాత వాహనాలు తిరుమలకు కదిలాయి. తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు.

# చరిత్రాత్మక వేదికగా విశాఖ సిఐఐ సమ్మిట్

**సచివాలయం,నవంబర్ 16,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చిన చారిత్రాత్మక వేదికగా విశాఖ సీఐఐ సమ్మిట్ నిలిచిందని రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.ఏపిని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ ఎంతగా శ్రమిస్తున్నారో నిరూపించింది.పెట్టుబడులకు ఏపిని గమ్య స్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన సత్తాను చాటారుమూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారు.మిగిలిన రాష్ట్రాలకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుం డడంతో ఏపికి పరిశ్రమలు క్యూ కట్టాయి. మొత్తం రూ.13లక్షల కోట్ల పెట్టుబ డులు,16లక్షల ఉద్యోగాలు రావడం ఏపి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం.అన్ని కీలక శాఖలతో ఒప్పందాలు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షి స్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపింది. మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టు బడులు వెళ్ళడం..ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం.సీఐఐ సదస్సులో ప్రతి జిల్లాకి ప్రాధాన్యత లభించింది.ప్రతి జిల్లాకు పరిశ్రమలను తీసుకొచ్చారు.సదస్సు విశా ఖలో జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సిఎం చంద్ర బాబు,మంత్రి లోకేష్ కృషి చేశారు.

# రామోజీ అవార్డు గ్రహీతలు వీరే..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్16:** రామోజీరావు అవార్డు గ్రహీ తలకు రూ.5లక్షల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం,జ్ఞాపికను అందజేసి సత్కరించారు. **అమలా రూయా:** గ్రామీణాభివృద్ధి విభాగంలో అసాధారణ కృషి చేసినందుకు అవార్డు లభించింది. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రయోజనం చేకూర్చారు. **శ్రీకాంత్ బొల్లా:** యూత్ ఐకాన్ కేటగిరీలో గుర్తింపు పొందారు. యువతకు ప్రేరణగా నిలిచి, విద్య,ఉపాధిరంగాల్లో కొత్త మార్గాలను సృష్టించారు. **మాధవీలత:** సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అద్భుత ప్రతిభ చూపి అవార్డు సాధించారు. **ఆకాశ్ టాండన్:** మానవసేవా రంగం లో అమానత్వంగా కృషి చేసినందుకు గౌరవం లభించింది. అసహాయులకు, అనాథలకు అందించిన సేవలు అపూర్వమైనవి. **ప్రసన్న శ్రీ:** కళ సంస్కృతి క్షేత్రంలో సృజనాత్మకతకు అవార్డు. భారతీయ సంస్కృతి, కళలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారు. **జైదీప్ హార్దికర్:** జర్నలిజం రంగంలో సత్య సంధత,నిర్మలతతో పనిచేసినందుకు గుర్తింపు. **పల్లవి ఘోష్:** మహిళా సాధికారత కేటగిరీలో అవార్డు. మహిళల హక్కులు, సాధికారత కోసం చేసిన కృషి ప్రశంసనీయమైనది.

# తిరుమల సమాచారం



## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి

### సుప్రీంకోర్టు జడ్జి సూర్యకాంత్

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై కలగాలని వేడుకున్నట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జి కుటుంబంతో కలసి ఆదివారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించి, తీర్థప్రసాదాలు అందజేశారు.



## అంతా మంచి జరగాలి: హైదరాబాద్ సిపి సజ్జనార్

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం శుభకరమని,అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు తెలంగాణ హైదరాబాద్ మహానగర సిపి సజ్జన్నార్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం స్వామివారి నైవేద్యవిరామ సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులుతీర్చుకున్నారు.ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సిపి సజ్జ నార్ వెంట తిరుపతిజిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ,డిఎస్పీ విజయశేఖర్ పోలీసు అధికారులు ఉన్నారు.తిరుమలలో ఏర్పాట్లు,దర్శన సౌకర్యం బావుందన్నారు.



## భగవంతుని నామస్మరణతోనే మోక్షం


### కంచిపీఠాధిపతి విజయేంద్రసరస్వతి

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో మానవాళి ప్రతిఒక్కరూ భగవంతుని నామస్మరణతోనే మోక్షం కలుగుతుందని ,తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మానవాళి సుభిక్షంగా ఉంటారని కంచికామకోటిమఠం పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి అనుగ్రహభాషణం చేశారు. కార్తీకమాసంలో ద్వాదశి ఘడియల్లో ఆదివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఆలయమర్యాదలతో మహద్వారం వద్ద స్వాగతం పలికారు.స్వామి ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ నాయుడు, ఇఒ సింఘాల్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఫిబ్రవరి నెల టిక్కెట్లు రేపు ఆన్‌లైన్‌లో విడుదల

### 21న వర్చువల్ సేవా, 24న అంగప్రదక్షిణ టోకెన్లు

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి 2026 ఫిబ్రవరి నెలాకోటా టిక్కెట్లు మంగళవారం ఉదయం నుండి టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఇందుకు టిటిడి ఐటి విభాగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఫిబ్రవరినెలకు సంబంధించి రేపు



మంగళవారం 18వతేదీ ఉదయం 10గం టలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 20వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 20వతేదీ నుండి 22వతేదీ మధ్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. 21వ తేదీ ఉదయం 10గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవల టిక్కెట్లను విడుదల చేయనుంది.24న ఉదయం 10గంటలకు అంగప్రదక్షణ టోకెన్లు, శ్రీవాణి టిక్కెట్లు 24న ఉదయం 11గంటలకు, వృద్దులు దివ్యాంగులు దర్శన కోటా 24వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 25న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. గదుల కోటాను మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులుఆన్‌లైన్‌లో స్వామివారి దర్శన టిక్కెట్లను 'టిటిదేవస్థానమ్స్. ఎపి.జిఒవి.ఇన్' వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

**ENDOWMENTS DEPARTMENT**

**SRI ESWARA SWAMY TEMPLE**
Kokkarayapalli (V), Chennuru (M), YSR Kadapa District
e-Procurement Tender

NIT.NO.P/COE/813/2025-31 Dt:15-07-2025

E-Tenders are invited through the e-Procurement portal for Reconstruction of Temple. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.

-EXECUTIVE OFFICER

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** NIWAS HOUSING FINANCE

(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

NHFPL ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసిత గృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ / RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. అందువలన NHFPL సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణ బకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణ బకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే NHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం / రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీతలు/ హామీదారు | NPA తేది | తేది & డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం |
|---|---|---|---|---|
| 1. | విజయనగరం LNANDLAP-07210017516 | 1. సతీష్ గందవరపు (రుణగ్రహీత) 2. వరలక్ష్మి మటక (సహ-రుణగ్రహీత) | 20-నవంబర్-2025 | 07.11.2025 రూ.454387/- 06-నవంబర్-2025 నాటికి |

ఆస్తి యొక్క వివరణ: 38.66 చ.గజాల యొక్క విస్తీర్ణం కలిగిన, 348 చ.అ. R.C.C స్లాబ్ ఇ.నం.13-300bతో కలిపి, అసెస్‌మెంట్ నం.7780 కలిగిన S నం.450, చాకల వీధి, బ్లాక్ నం.6, శృంగవరపు కోట, గ్రామ రెవెన్యూ, విజయనగరం జిల్లా ఆస్తి యొక్క మొత్తం అదంతా. స్థలం కొలతలు:- తూర్పు నుండి పడమర ఉత్తరం వైపు-12 అ., ఉత్తరం నుండి దక్షిణం తూర్పువైపు 29 అ. మొత్తం విస్తీర్ణం: 38.66 చ.గ. (31.551 చ.మీ.) R.C.C స్లాబ్ ఇల్లు విస్తీర్ణం: 348 చ.అ. (37.584) చ.మీ. ఈ క్రింది సరిహద్దులు: తూర్పు: గంధవరపు సురేష్ యొక్క R.C.C స్లాబ్ ఇల్లు, దక్షిణం: గంధవరపు అప్పలకొండ యొక్క R.C.C స్లాబ్ ఇల్లు, పడమర: మెట్టా లక్ష్మణరావు యొక్క R.C.C స్లాబ్ ఇల్లు, ఉత్తరం: పంచాయతీ CC రోడ్.

ప్రదేశం : విజయనగరం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 17.11.2025

సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

కోరికలు తీర్చుకునేందుకు, పనులు సానుకూలమయ్యేందుకు దైవాన్ని కొలిచే భక్తి భక్తికాదు. మనసును దైవమందు నిలపడానికి చేసే ప్రయత్నమే భక్తి.

న-ఇ.గిబ్బన్

# కాటేస్తున్న 'కాలుష్య చలి'

దేశమంతటా శీతలగాలులు ప్రారంభమయ్యాయి. ఎన్నడూ లేనిది ఈసారి 'సింగిల్ డిజిట్' ఉష్ణోగ్రత ప్రజల్ని ఇంట్లోంచి బయటకు రానీయడం లేదు. చలి రోజురోజుకి పెరిగిపోతోంది. సాధారణ ఉష్ణోగ్రతలు మటుమాయమై చలిగాలులు ప్రారంభమయ్యాయి. ఉష్ణోగ్రతలు బాగా పడిపోతాయన్న హెచ్చరికల మధ్య జనం ఇల్లు దాటి బయటకు రావడం లేదు. ఈ చలిని తట్టుకోవడం నిజానికి కష్టంగానే ఉంది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత కోర్ కోల్డ్‌వేవ్ జోన్‌లో ఉందని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్ (ఎన్‌పిపిసిసిహెచ్‌హెచ్), లోగడనే ప్రకటించింది. ఈసారి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోదగినవేమీ లేవు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5డిగ్రీల కన్నా కిందకు పడిపోయే ప్రమాదం ఉంది. మరో 2రోజులు ఆగితే జనం పూర్తిగాఇంటికే పరిమితమైపోవాల్సి వస్తుంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు 8.5డిగ్రీల నుంచి 12.5డిగ్రీల వరకు ప్రకృతి ఉత్పాతాలు వచ్చినప్పుడు వాతావరణ శాఖ సూచించే 'అలర్ట్'లు చలికి వేడికీ కూడావర్తిస్తాయి. చలి తీవ్రతకు సంబంధించి తెలంగాణలోని మంచిర్యాల జయశంకర్ భూపాలపల్లి, ఆసిఫాబాద్, ఆదిలాబాద్‌లకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఈ జిల్లాలలో 10 డిగ్రీలకన్నా తక్కువకు పడిపోవచ్చునని వాతావరణ విశ్లేషణల ద్వారా కనుగొన్న హెచ్చరికలివి. మిగిలిన జిల్లాలు కూడా కనిష్ట ఉష్ణోగ్రతలకు పడిపోవచ్చుననే అంచనాతో ఎల్లోఅలర్ట్ జారీ అయింది. ఇప్పటికే చలి తీవ్రతతో ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. ఉదయం 9 గంటల దాకా పొగమంచు ఉంటోంది. రాష్ట్రవ్యాప్తంగా పరిశీలిస్తే గత మూడు రోజుల్లో సాధారణం కన్నా 4 నుంచి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. తెలుగు రాష్ట్రాలకు చలీ వదిలేటట్లు లేదు. వాన చినుకులు వదిలేటట్లు లేవు. ఈ వరుణుడి శాపం ఈనాటిది కాదు. గత 5,6 నెలలుగా ఈ రెండు రాష్ట్రాల రైతాంగం నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. 'మొంథా'తుఫాను ప్రభావం నుంచి కుదుటపడుతున్నారనేలోపే మరో అవాంతరం మీద పడనున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. చలి తీవ్రత పెరిగిపోతోంది. అల్లూరి జిల్లా జి.మాడుగులలో 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏజెన్సీ ప్రాంతాలేకాదు మైదాన ప్రాంతాల్లోని శ్రీకాకుళం, కర్నూలు, ఎన్టీఆర్ జిల్లాలో కూడా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 6నుంచి 16 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలున్నాయి. కొన్ని జిల్లాలో వేడి గాలులు ఉన్నాయి. రానున్న రోజుల్లో 19వ తేదీ నాటికి దక్షిణ అండమాన్ సముద్రంలో ఆవర్తనం ఏర్పడ్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. 21న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుంది. అల్పపీడనం వాయుగుండగా మారితే ఈ నెల 24నుంచి 27 వరకు కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీవర్షాలకు అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాల వర్ష వాతావరణం నుంచి శీతల కాలానికి ప్రవేశిస్తున్నామనుకున్న తరుణంలో మళ్లీ వర్షాలంటే ఇక రైతు ఏమాత్రమూ కోలుకునే పరిస్థితి లేదనే భావన రైతాంగంలోఉంది. నిన్నమొన్నటి వరకు అధిక కాలుష్య సూచీలతో సతమతమైన ఢిల్లీ కూడా శీతల గాలులు వ్యాపిస్తున్నాయి. రాజధాని వాసులకు ఎలాంటి ఊరట లభించే అవకాశం లేదు. తెలుగురాష్ట్రాలకు సంబంధించి మరికొన్ని రోజులు చలిగాలులను భరించక తప్పదు. ఝామును పొద్దుటే ఎవరూ బయటకు రాలేకపోతున్నారు. రాత్రిపూట చలిగాలులకు శరీరం మంటలెక్కుతోంది. ఎముకలు కొరికే చలికి ప్రజలు గజగజలాడుతున్నారు. తెలంగాణలోని పది జిల్లాల్లో సింగిల్ డజన్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సంగారెడ్డిజిల్లా కోహీర్‌లో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత 7.8డిగ్రీలు నమోదైంది. అన్ని చోట్ల దాదాపు 9డిగ్రీల కన్నా తక్కువే. వచ్చే నాలుగైదు రోజుల్లో కొన్ని ప్రాంతాలలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 నుంచి 4డిగ్రీల మేరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది. ఆంధ్రాలో అల్పపీడనం వాయుగుండం ప్రభావం ఉండనే ఉంది. ఈ కారణం చేత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశాలో భారీ వర్షాలు కురుస్తాయి. ఇలాంటి వర్షాలకు పంటలు చివరి ప్రయత్నంగా మరోసారి నష్టాలతో చతికిలపడిపోవడం ఖాయం. చలి నుంచి కాచుకునేందుకు తెల్లారి లేచి చలిమంటలు వేసుకుంటున్నప్పుడు కాలుష్యం వెదజల్లుతుందని వాటి జోలికి పోరాదని వైద్యులు చెబుతున్నారు. మంటల వేడిమి కోసం ప్లాస్టిక్ రబ్బరు, ఇతరత్రా చెత్త కూడా మండుతున్నప్పుడు కాలుష్యం నుంచి కాపాడడం కష్టమని వాటికి పిల్లల్ని దూరంగా ఉంచమని వేడుకుంటున్నారు. ఇలాంటి మంటల సమయంలో సూక్ష్మ ధూళికణాలు వ్యాప్తి చెంది విషతుల్యమౌతుంటాయి. ఈ గాలులు కారణంగా శ్వాసకోస సమస్యలు వస్తాయని, తమవద్ద ఇలాంటి వ్యాధులకు గురయిన పిల్లలు, పెద్దలు, వృద్ధులు చికిత్సకు కోసం వస్తున్నారని వైద్యులు చెప్తున్నారు. ఆస్తమా, కేన్సర్, దీర్ఘకాలిక సమస్యలు ఏర్పడకుండా హార్మోన్ల అసమతుల్యత, ఆమ్లవర్షాల నుంచి కట్టడి చేసుకోవాలి. ఇంటిలోకి చలి ప్రవేశించకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ మధ్యనే చలితీవ్రత తట్టుకో లేక ఇద్దరు వృద్ధులు దుర్మణంపాలయ్యారు. ఉలెన్ దుస్తులు ధరించి బయటకు రావచ్చునని డాక్టర్లు సూచిస్తున్నారు. చలి పెరగడంతో తాము నిల్వ చేసుకున్న పత్తిపై తేమ శాతం పెరుగుతోందని పత్తి రైతులు ఆందోళన వ్యక్తం చేయడం చూస్తున్నాము.

పుస్తకాలు చదవాలనే అభిలాష ఉన్నవారు ఎక్కడ ఉన్నా సుఖంగా ఉంటారు.



ఆస్కార్‌వైల్డ్

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.



జార్జి ఎలియట్

# ఎన్నికల సంస్థపై కేంద్ర పెత్తనమా!

**భారతీయులు తమ విలువైన ఓటు హక్కుతో నచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే క్రమంలో లేని వ్యక్తులపై ఓట్లుచూయించి, ఒక వ్యక్తికే అనేక ప్రాంతాల్లో ఓట్లు చూయించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అంటే భారతీయ ప్రజల ఆలోచనకి వ్యతిరేకమైన ప్రభుత్వాలు ఏర్పడుతున్నప్పుడు, ప్రజల ఇష్టాలకి గౌరవం లేనప్పుడు దేశ ప్రజలను,గొప్పనైన రాజ్యాంగాన్ని పాలకులు ఇష్టానుసారం అగౌరవపరుస్తున్నట్లే కదా. అలాంటప్పుడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు ఎలా వర్ధిల్లాబడతాయి.! కాబట్టి అంతిమంగా ఇలాంటిఅనేక సందేహాలకు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు నైతిక విలువలతో వ్యవహరించి 140కోట్ల మంది భారతీయులకి వాస్తవాలతో కూడిన సమాధానం చెప్తూ, భారత సార్వభౌమాధికారాన్ని, భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని, కేంద్ర ఎన్నికల కమిషన్‌కి ఉండే స్వతంత్ర ప్రతిపత్తిని రక్షించి కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదనే విషయాన్నిలోతుగా ఆలోచిస్తూ పార్టీలకు, కుల,మతాలకు, ప్రాంతాలకు అతీతంగా మేధావులు, విద్యావంతులు,సామాన్య ప్రజలు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం.**

పుల్లెంల గణేష్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం లేకుండా స్వతంత్రంగా పనిచేసే అతికొద్ది సంస్థల్లో భారతీయ ఎన్నికల వ్యవస్థ ప్రధానమైనది. ఎందుకంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటుకై ఓటర్లకు సంబంధించిన ఓటర్ లిస్ట్‌ని తయారు చేసేది, వివిధ రాజకీయ పార్టీలకి గుర్తింపుని, రాజకీయ పార్టీలకి చిహ్నాలని కేటాయించేది కేంద్ర ఎన్నికల సంస్థ. కాబట్టి ఐదు సంవత్సరాలకి ఒకసారి నూతనంగా ఏర్పాటు అయ్యే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల వ్యవస్థపై పెత్తనం చూయించి వివిధ రాజకీయ పార్టీలకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి అనుకూలంగా వ్యవహరించేలా వేటికి కూడా హక్కు ఎన్నికల వ్యవస్థపై ఉండదు. భారతదేశం అంటే స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యా దేశంగా ఉండడానికి భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 324 ద్వారా అంబేద్కర్ ఎన్నికల వ్యవస్థకు చాలా పటిష్టమైన భద్రతను ఇస్తూ, స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించారు. అందుకే కేంద్ర, రాష్ట్రాల్లో ఎంతటి బలమైన ప్రజాబలం ఉన్న నాయకులు ఉన్నప్పటికిని ఎన్నికల వ్యవస్థని, వాటిని నడిపే అధికారులని ఆయా పార్టీలకి, ప్రభుత్వాలకి అనుకూలంగా వ్యవహరించడానికి అవకాశం లేదు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాడానికి భారత రాజ్యాంగం రూపంలో ఎన్నికల వ్యవస్థకి అత్యున్నతమైన స్వేచ్ఛ స్వతంత్ర ఉన్నది. ఇది భారత దేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని చెప్పడానికి నిదర్శనం. కానీ గత దశాబ్ద కాలంగా కేంద్ర ప్రభుత్వంలో బిజెపి అనుబంధ ఎన్డీయే ప్రభుత్వ హయాంలో కేంద్ర ఎన్నికల వ్యవస్థ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రికి అనేక సందర్భాల్లో అనుకూలంగా వ్యవహరిస్తున్నదని ప్రతిపక్ష పార్టీ నాయకులు బలమైన ఆధారాలతో ఆరోపణలు చేస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపిస్తూ హర్యానా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాని ఎన్నికల వ్యవస్థని తమకి అనుకూలంగా మలుచుకొని హర్యానాలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఆధారాలతో సహా ఆరోపిస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా ఢిల్లీలో ప్రొజెక్టర్లో ఫోటో, వీడియోలు వేసి ఎన్నికల వ్యవస్థ లోపాలను వివరిస్తూ దాదాపు 25 లక్షల నకిలీ ఓట్లు హర్యానాలో ఉన్నాయని చెప్తున్నారు. అందువల్లనే హర్యానాలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు. అందుకు బలమైన ఆధారాలు చూపిస్తూ బ్రెజిల్ దేశానికి చెందిన మోడల్ పేరుపై వివిధ పేర్లతో హర్యానాలో 22 చోట్ల ఓటు హక్కు ఉండడం రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోర్ విధానానికి బిజెపి పాల్పడుతున్నదని నమ్మక తప్పని పరిస్థితి నెలకొన్నది. అంతేకాదు బ్రెజిల్ మోడల్ కూడా రాహుల్ గాంధీ చూయించిన ఆధారాలకు స్పందించి అవి తన గతంలోని మోడల్ ఫొటోస్ అని, ప్రస్తుతం భారతదేశంలో తాను వైరల్ అవ్వడం ఓటు హక్కు కూడా ఉండడాన్ని తీవ్రంగా




ఖండించింది. ఇది మన దేశంలోని ఎన్నికల వ్యవస్థలోని లోపాలకి నిదర్శనం కాదా, విదేశీయుల ముందు అత్యున్నత విలువలతో కూడిన భారత రాజ్యాంగాన్ని అవమానపరచడం కదా..! మరి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై ఎన్నికల వ్యవస్థ తప్పు లేనప్పుడు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఎన్నికల వ్యవస్థ వ్యవహరించనప్పుడు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల వ్యవస్థపై తప్పుడు ఆరోపణ చేస్తూ, ఎన్నికల వ్యవస్థనే అభాసుపాలు చేస్తున్నారని ఎన్నికల అధికారులు ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదు. కేంద్ర ఎన్నికల సంఘం తమ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకోలేకపోతున్నదంటే కేంద్ర ఎన్నికల వ్యవస్థ ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తున్నదా..? అనే విషయాన్ని మేధావులు, విద్యావంతులు, సామాన్య ప్రజలు సైతం నమ్మక తప్పడం లేదు.! ఎందుకంటే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఒక్క ఓటే నాయకుల గెలుపు, ఓటమిని నిర్ణయిస్తుంది. కాబట్టి భారతదేశమంటేనే ఒకే వ్యక్తి ఒకే ఓటు ఒకే విలువ అనే రాజ్యాంగబద్ధమైన ఉన్నత విలువలతో కూడిన అంశం కాబట్టి ఒక్క ఓటు ఐన ముఖ్యమైనదనే విషయం జగమెరిగిన సత్యం. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా చూయిస్తూ, బిజెపి కేంద్ర ప్రభుత్వంఓటు దొంగతనానికి పాల్పడుతున్నదనే అంశంలో ఎన్డీఏ ప్రభుత్వంలో, మోడీ నేతృత్వంలో ఎలాంటి లోపాలు లేనప్పుడు కేంద్ర ఎన్నికల సంస్థని తమకి అనుకూలంగా కీలు బొమ్మగా మార్చుకోవడం లేదని నిజం ఐతే, తప్పుడు ఆరోపణలు చేస్తూ భారతీయ ప్రజల ఓట్లని, ప్రజల ఆత్మ గౌరవాన్ని కించపరచేలా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ పై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు! అంటే రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉన్నదని కేంద్ర ఎన్నికల వ్యవస్థ, కేంద్ర ప్రభుత్వ గుప్పిట్లో ఉన్నదని ప్రధాని చెప్పదలుచుకున్నారా? అంటే భారత రాజ్యాంగం ద్వారా ఎన్నికల వ్యవస్థకి కల్పించిన స్వతంత్ర ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదంటే భారత రాజ్యాంగాన్ని, 140 కోట్ల భారతీయ ప్రజల ఆత్మ గౌరవాన్ని అవమాన పరుస్తున్నట్లే కదా! భారతీయులు తమ విలువైన ఓటు హక్కుతో నచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే క్రమంలో లేని వ్యక్తులపై ఓట్లు చూయించి, ఒక వ్యక్తికే అనేక ప్రాంతాల్లో ఓట్లు చూయించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అంటే భారతీయ ప్రజల ఆలోచనకి వ్యతిరేకమైన ప్రభుత్వాలు ఏర్పడుతున్నప్పుడు, ప్రజల ఇష్టాలకి గౌరవం లేనప్పుడు దేశ ప్రజలను, గొప్పనైన రాజ్యాంగాన్ని పాలకులు ఇష్టానుసారం అగౌరపరుస్తున్నట్లే కదా. అలాంటప్పుడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు ఎలా వర్ధిల్లాబడతాయి.! కాబట్టి అంతిమంగా ఇలాంటిఅనేక సందేహాలకు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు నైతిక విలువలతో వ్యవహరించి 140 కోట్ల మంది భారతీయులకి వాస్తవాలతో కూడిన సమాధానం చెప్తూ, భారత సార్వభౌమాధికారాన్ని, భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని, కేంద్ర ఎన్నికల కమిషన్‌కి ఉండే స్వతంత్ర ప్రతిపత్తిని రక్షించి కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదనే విషయాన్ని లోతుగా ఆలోచిస్తూ పార్టీలకతీతంగా, కుల, మతాలకతీతంగా,ప్రాంతాలకు అతీతంగా మేధావులు, విద్యావంతులు, సామాన్య ప్రజలు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం. •

# పిల్లలపై తల్లిదండ్రుల ప్రవర్తన ప్రభావం

మేకిరి దామోదర్

నారుతోపాటు నీరు పోసే తీరుపైనే మొక్క ఎదుగుదల ఆధారపడి ఉంటుంది. పిల్లల పెంపకం కూడా అంతే! చిన్నప్పటినుంచి వారితో తల్లిదండ్రులుగా, పిల్లల ఎదుగుదలలోని వివిధ దశల్లో ఎలా ప్రవర్తిస్తున్నామనే దాన్నిబట్టి వారి వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుంది. మన పిల్లలు మొట్టమొదటి సూపర్ హీరోల్లా ఆరాధించేది సూపర్ మ్యాన్‌నో, సూపర్ హీరోనో, స్పైడర్ మాన్నో కాదు..తమ తల్లిదండ్రులనే. చిన్నారులు తొలుత ఎక్కువగా విశ్వసించేది, ప్రేమించేది తాము అనుకరించాలని కోరుకునేది కూడా వారినే. తల్లిదండ్రులు పరిపూర్ణ వ్యక్తులుగా వ్యవహరిస్తూనే, కన్నబిడ్డల్ని ప్రేమగా చూసుకుంటూవారితో గడిపేందుకు తరచూ సమయం కేటాయించుకుంటే చాలు. పిల్లలకు గొప్ప మేలు చేసినట్లేనని మానసిక నిపుణులు అంటున్నారు. ప్రతి కుటుంబంలో పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర చాలాకీలకం, ఇది కాదనలేని వాస్తవం. తల్లిదండ్రుల పెంపకాన్ని బట్టి పిల్లల ప్రవర్తన ఉంటుందనేది నిజం. కానీ ఆధునిక టెక్నాలజీ మారుతున్న సామాజిక పరిణామాలు,ఆర్థిక పరిస్థితుల ప్రభావం తదితరాల మూలంగా తల్లిదండ్రుల భావోద్వేగాల ప్రతికూల ప్రభావం, తరచూ గొడవలు పడడం మూలంగా పిల్లలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని మానసిక వైద్య నిపుణులు అంటున్నారు. ఇలాంటి ఘటనలు ఎదిగే వయసులో వారిని మానసికంగా కృంగిపోయేలా చేస్తాయని హెచ్చరిస్తున్నారు. ఇంట్లో పిల్లలు పెద్దవారయ్యాక కూడా తల్లిదండ్రులు ప్రవర్తనలో మార్పులు రాకపోవడం. అదే తరహా గొడవలు వాదోపవాదాలు ఎదిగిన పిల్లల ముందు పెట్టడం మూలంగా యువతరం భావోద్వేగాలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని చెప్తున్నారు. ఒక వయసు వచ్చి చదువు పూర్తయి పరీక్షలకు సన్నద్ధం కావటమో, ఉద్యోగాలు, వ్యాపారం వంటివి చేస్తున్న పిల్లలకు తల్లిదండ్రులు తగులాటడం అనేది వారి సంతతికి ఆధునిక సమస్యగా పరిణమించింది. అలాంటి సందర్భాల్లో గొడవలు ఆపాలని ప్రయత్నించినా తల్లిదండ్రులు వినకపోవడం, తిరిగి వారి ఎదిగిన పిల్ల




లనే నిందించడం వంటివి చేస్తున్నారు. ఉద్యోగం, పెండ్లి, భవిష్యత్తు వంటి అనేక బాధ్యతలు మీద పడుతున్న సమయంలో ఇలాంటివి దేశంలోని పలు కుటుంబాల్లో యువతి, యువకులకు ఇబ్బందికరంగా మారాయని మానసిక నిపుణులు అంటున్నారు. ఫలితంగా వారు తీవ్ర ఒత్తిడి గురవుతున్నారని చెప్తున్నారు. పిల్లలు పెద్దవారయ్యాక కూడా తల్లిదండ్రుల మధ్య గొడవలను చూసి పెరిగిన కారణంగా వారిలో కలిగే బాధ,ఆందోళన, దుఃఖము వంటివితగ్గిపోవు. తల్లిదండ్రుల మధ్య జరిగే గొడవల్లో పిల్లలు పావులుగా చిక్కుకపోతున్నారు. ఇద్దరినీ సముదాయించాలని వారు ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో పంతాలకు పోవడం కారణంగా పిల్లలకు ఏమి చేయాలో పాలు పోనీ పరిస్థితి నెలకొంటున్నాయి. ఇలా పిల్లలే మధ్యవర్తులుగా మారుతున్న సందర్భాల్లో తల్లిదండ్రులు పిల్లలను పక్షపాతం వహిస్తున్నవంటూ తిరిగి తల్లిదండ్రులే పిల్లలను ఆరోపిస్తున్న సందర్భాలు ఉంటున్నాయి. ఇలాంటి స్థితి పిల్లల, ఎదుగుతున్న యువత మానసిక భావోద్వేగాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దేశంలోని మెజార్టీ యువత ఇదే అనుభవాలను ఎదుర్కొంటుందని మానసిక వైద్యులు చెప్తున్నారు. తల్లిదండ్రులు పిల్లలకు విలువలు బోధించాలి. ఇక్కడ ప్రధానంగా తల్లిదండ్రులు జాగ్రత్తగా వహించాల్సిన విషయం ఏమంటే? గొడవలు ఆపాలన్న మధ్యవర్తి పాత్ర పిల్లల బాధ్యత కాదన్న విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలి. పిల్లలు తల్లిదండ్రుల నుంచి సంస్కారం నేర్చుకోవాలి. మరోవైపు పలువురు తల్లిదండ్రులకు కూడా పిల్లలకు మంచి, చెడు చెప్పే సమయం ఉండటం లేదు. విలువల గురించి మాట్లాడుకోవడం కష్టమయింది. ఇలాంటి పరిస్థితుల్లో పెరుగుతున్న పిల్లలు దారి తప్పుతున్నారు. పరిస్థితి చేయి దాటిన తరువాత తల్లిదండ్రులు బాధపడుతున్నారు. అందుకే పిల్లల పెంపకం విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి. విలువలు పాటించాలి, పిల్లలకు బోధించాలి. ఇంట్లో ఎప్పుడు ఘర్షణ వాతావరణం ఉంటుందో అప్పుడు పిల్లల మానసిక ప్రశాంతత దెబ్బతింటుంది. అభద్రతా భావం ఏర్పడుతుంది. తల్లిదండ్రుల ఆస్తులు వారి సంతానమే. ఆ పిల్లలను సమాజంలో సంస్కారవంతులుగా, ఉన్నత స్థాయిలో ఎదగాలంటే..ఆస్తులు కాదు? విలువలను ఇచ్చే విద్యతో పాటు కుటుంబంలో తల్లిదండ్రుల ప్రవర్తనే మంచి వ్యక్తిత్వం గల వ్యక్తులుగా ఎదగడానికి తోడ్పడుతుందని నేటితరం భావించాల్సిన అవసరం ఎంతో ఉంది. •

# విజ్ఞాన, సంస్కృతుల నిలయం గ్రంథాలయం

డా. పూసపాటి వేదాద్రి

గ్రంథాలయం అంటే కేవలం పుస్తకాల నిల్వగూడి కాదు, అది విద్యా, సాహిత్య, సంస్కృతి, విజ్ఞానాలకు కేంద్ర బిందువుగా పనిచేస్తుంది. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, పాఠకులు తమ జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ఇంటర్నెట్, సోషల్ మీడియా వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ గ్రంథాలయాల ప్రాముఖ్యత ఏమాత్రం తగ్గలేదు. ఎందుకంటే పుస్తకాలు ఇస్తున్న లోతైన జ్ఞానం, విశ్లేషణా శక్తి, ఆలోచనా సంపత్తి అమూల్యం. ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి నవంబర్ 21 వరకు భారతదేశంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయి. పుస్తకాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం, చదవడం అలవాటు పెంపొందించడం ఈ వారోత్సవాల ప్రధాన లక్ష్యం. జ్ఞానంఅనేది మనిషిని సంపూర్ణుడిగా మార్చే శక్తి. ఆ జ్ఞానానికి నిలయమేవైతే గ్రంథాలయం. అదే ఈ వారోత్సవాల ద్వారా మరింత ప్రజల్లోకి చేరుతుంది. భారత దేశ చరిత్రలో గ్రంథాలయాలు విద్య, జ్ఞానం, ప్రజల్లో చైతన్యం పెంచడంలో కీలక పాత్ర పోషించాయి. ముఖ్యంగా స్వతంత్రపోరాట కాలంలో గ్రంథాలయాలు జాతీయ చైతన్యాన్ని ప్రజల్లో నాటడంలో ఒక శక్తివంతమైన వేదికగా నిలిచాయి. బ్రిటిష్ పాలన కాలంలో భారతీయులు విద్య, జ్ఞానం, సాహిత్యం ద్వారా స్వాతంత్ర్య భావాలను బలపరిచే ప్రయత్నం చేశారు. విదేశీ పాలకుల అన్యాయాలను ప్రజలకు తెలియజేయడానికి, దేశభక్తి, జాతీయతను వ్యాప్తిచేయడానికి పుస్తకాలు, పత్రికలు, సమావేశాలు ముఖ్య సాధనాలయ్యాయి. ఈ క్రమంలో ప్రజల్లో చదువుపై ఆసక్తిని పెంచేందుకు గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి. 1900 దశకం ప్రారంభంలోనే బెంగాల్, మహారాష్ట్ర, తమిళనాడులో గ్రంథాలయ ఉద్యమానికి ఊతమిచ్చే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఆ తరువాత దేశంలోని అనేక ప్రాంతాలకు ఈ ఉద్యమం విస్తరించింది. తెలుగునాట గ్రంథాలయ ఉద్యమాలకు ఒక విశిష్ట చరిత్ర ఉంది. ప్రజల్లో చదవాలనే తపన, అవగాహన పెంపు, సంస్కరణాత్మక భావజాలం ప్రచారం కోసం గ్రంథాలయాలు ప్రధాన వేదికలుగా నిలిచాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంతాల్లో ఈ ఉద్యమం సామాజిక, విద్యా, రాజకీయ రంగాల్లో ప్రభావవంతంగా సాగింది. 19వ శతాబ్దం చివరలో సామాజిక సంస్కరణ ఉద్యమాలు, జాతీయ స్వాతంత్ర్య ఉద్యమాలు ప్రజల్లో జ్ఞానోదయాన్ని పెంచాయి. ఈ నేపథ్యంలో ప్రజలలో చదువుపై ఆసక్తి పెరిగి, పుస్తకాల విస్తరణ కోసం గ్రంథాలయాల అవసరం ఏర్పడింది. తెలంగాణా ప్రాంతంలో గ్రంథాలయ ఉద్యమం స్వతంత్ర పోరాటం, ముఖ్యంగా నిజాం వ్యతిరేక పోరాటంతో సన్నిహిత సంబంధం కలిగి ఉంది. తెలంగాణాలో పాఠశాల విద్య అభివృద్ధి కష్టతరమైన కాలంలో, ఉస్మానియా విశ్వవిద్యాలయం (1918) స్థాపనతో ఉన్నతవిద్య విస్తరించింది. ఈ



విజ్ఞాన వాతావరణంలో గ్రంథాలయాల ఆవశ్యకత పెరిగింది. నిజాంల దోపిడీ పాలన, ఉర్దూ భాష ఆధిపత్యం ఉన్న సందర్భాలలో ప్రజల్లో జ్ఞానోదయం, స్వేచ్ఛాభావాల వ్యాప్తికి గ్రంథాలయాలు రహస్య కేంద్రాలుగా పనిచేశాయి. భారత దేశ చరిత్ర, దేశభక్తి కథలు, విప్లవ రచనలు ప్రజల్లో చైతన్యం పెంపొందించాయి. స్వరాజ్య అనే భావనను ప్రజలలో బలంగా నింపాయి. గ్రంథాలయాలు స్వాతంత్ర్య ఉద్యమానికి సమాచార కేంద్రాలుగా పనిచేశాయి. పత్రికలు, పాంప్లెట్లు, ప్రసంగాల ద్వారా ప్రజలు ఉద్యమ కార్యక్రమాలను తెలుసుకుని వాటిలో పాల్గొన్నారు. అక్షరాస్యత పెంపుద్వారా ప్రజలను జాగృతం చేయడంలో గ్రంథాలయాలు కీలకంగా మారాయి. ప్రజల్లో ప్రశ్నించే మనస్తత్వాన్ని పెంపొందించాయి. మహాత్మా గాంధీ, బాల గంగాధర తిలక్, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్ వంటి నేతల రచనలు గ్రంథాలయాల ద్వారా ప్రజలకు చేరాయి. వీటిలోని ఆలోచనలు స్వాతంత్ర భావజాలానికి బీజం వేశాయి. అనేక గ్రంథాలయాలు సమావేశ కేంద్రాలుగా ఉపయోగపడ్డాయి. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించింది. భారతదేశంలో గ్రంథాలయ ఉద్యమం కేవలం పుస్తకాలు సేకరించి భద్రపరచడం కోసం కాకుండా, ప్రజలలో అక్షరాస్యతను, చైతన్యాన్ని, జాతీయ భావాన్ని పెంపొందించడానికి ఒక ముఖ్యమైన సామాజిక సాంస్కృతిక ఉద్యమంగా రూపుదిద్దుకుంది. ఈ ఉద్యమం భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించింది. ఎందుకంటే గ్రంథాలయాల ద్వారానే మహాత్మా గాంధీవంటి జాతీయ నాయకుల సందేశాలు సామాన్య ప్రజలకుచేరాయి. తెలుగు భాష సంస్కృతి పరిరక్షణకు, తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఒక మైలురాయిగా నిలిచింది. నిజాం రాష్ట్ర ఆంధ్ర జనసంఘం ద్వారా గ్రంథాలయాలఏర్పాటుకు, తెలుగు భాషా వికాసానికి కృషి చేశారు. నిజాం రాష్ట్రంలో నిరంకుశ పాలనలో, గ్రంథాలయాలు ఒక రకంగా ప్రజాస్వామ్య సాధనకు, తెలుగు భాషా పరిరక్షణకు, స్వాతంత్ర్యోద్యమానికి వేదికలుగా నిలిచాయి. వారి నిస్వార్థ సేవ, దూరదృష్టి కారణంగానే ఈ ప్రాంతాలలో అక్షర జ్ఞానంవ్యాపించి, అనేక సామాజిక ఉద్యమాలకు పునాది పడింది. జాతీయ చైతన్యం పెరిగింది. అక్షరాస్యత, విద్య విస్తరించింది. దేశభక్తి భావాలు బలపడ్డాయి. ప్రజలు స్వేచ్ఛ ఉద్యమంలో పాల్గొన్నారు. కొత్త ఆలోచనలు, సంస్కరణలు వ్యాప్తి చెందాయి. స్వాతంత్ర్య సంగ్రామానికి బలమైన మౌలిక వేదికగా మారాయి. భారత స్వాతంత్ర్య పోరాటంలో గ్రంథాలయాలు అమూల్యమైన సేవలు అందించాయి. ప్రజలను చదవడం, ఆలోచించడం, ప్రశ్నించడం వైపు మళ్లించాయి, జాతీయత, స్వేచ్ఛ, సమానత్వం వంటి విలువలను ప్రజల్లో నింపాయి. భారత స్వాతంత్ర్య ఉద్యమ విజయానికి గ్రంథాలయాలు మౌన సైనికుల్లా పని చేశాయి అని చెప్పడం అతిశయోక్తి కాదు. ఈ గ్రంథాలయాల వారోత్సవాల్లో పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ గ్రంథాలయాలు వివిధ కార్యక్రమాలు నిర్వహించి, పుస్తక ప్రదర్శనలు, పఠన పోటీలు, వ్యాసరచన కార్యక్రమాలు, సాహితీ సదస్సులు, రచయితలతో సంభాషణ కార్యక్రమాలు వంటివి నిర్వహించి విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంచవలసిన ఆవశ్యకత ఉంది. పుస్తకాలు మనలో ఉన్న అనేక సందేహాలను తీర్చడమే కాక మనలో ఆలోచనా శక్తిని, పరిశీలనా దృక్కోణాన్ని పెంచుతాయి. గ్రంథాలయాలు మన సంస్కృతి, చరిత్రను భద్రపరిచే కేంద్రాలు, పాత పుస్తకాల ద్వారా పూర్వీకుల జ్ఞానం, వారి భావాలు, సంఘటనలు మనకు లభిస్తాయి. దాంతో మన జాతి పట్ల గౌరవం, బాధ్యత పెరుగుతుంది. •

# ప్రజావాక్కు



## నితీశ్ మెడలోనే బీ'హారం'

బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిసీట్ల ప్రభంజనం సృష్టించింది. ఆ కూటమిలోని ముఖ్యమైన పార్టీలన్నీ తమ ఓట్ల, సీట్లశాతాల్ని గణనీయంగా పెంచుకున్నాయి. రెండు దశాబ్దాలుగాముఖ్యమంత్రి పదవిని ఎలాగోలాచేతిలోనే ఉంచుకున్న నితీశ్ కుమార్, ఈసారి పద్ధతిగా పదోసారి అధిష్టించడానికి అర్హత పొందారు. ఆయన పార్టీ జేడీయూ కూడా అధికసంఖ్యలో సీట్లుసాధించి,కూటమిలో మొదటి స్థానం పొంది పదవిని దర్జాగా పొందే స్థితిలో ఉన్నారు. బీజేపీ కూడా నాయకుడిగా ఆయన పేరే చెప్తూ వచ్చింది. కాబట్టి అన్నీ అనుకున్నట్టే జరగొచ్చు వారి విషయంలో. బీజేపీ ఎటూ బలంగానే ఉంది. మహిళా ఓట్ల పెరుగుదల నితీశ్ వైపే మొగ్గింది. అత్యంత వెనుకబడిన వర్గాలు,మహిళలు ఎన్డీఏ వెంట నిలిచారు. ఇది నితీశ్,మోడీ జోడీల ఉమ్మడి విజయం. ఈ ఘన విజయం వల్ల ప్రత్యేక ఎలెక్టోరల్ రివిజన్ పై కమ్ముకున్న నీలినీడల్ని విస్మరించరాదు.

- డా.డి.వి.జి. శంకరరావు,పార్వతీపురం

## తెలంగాణలో చలి గాలులు

రాష్ట్రవ్యాప్తంగా శీతల గాలులు వీచడంతో చలితీవ్రత గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఉత్తరతెలంగాణ జిల్లాల్లో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు మంటలు వేసుకుని వేడిని పొందుతున్నారు. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, కొమురం భీంఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) ప్రాంతంలో అత్యల్పంగా 10.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఇది ఈ సీజన్‌లోఇప్పటివరకు నమోదైన అత్యంతతక్కువ ఉష్ణోగ్రతల్లో ఒకటిగా గుర్తించారు. చలిగాలుల వల్ల వివిధ జబ్బులు వచ్చే అవకాశాలు వున్నాయి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ప్రతి నెల స్ఫూర్తి ప్రోగ్రాం నిర్వహించాలి

విద్యార్థులకు ప్రతినెల నిర్ణీత సమయంలో ప్రతి విద్యాసంస్థలలో స్ఫూర్తి ప్రోగ్రామ్ నిర్వహించాలి. గురుకులాలలో, ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలలోమొదటి తరగతి నుండి డిగ్రీస్థాయివిద్యార్థులకు ఈప్రోగ్రాం నిర్వహించాలి. ప్రతి విద్యా సంస్థ నుండి మంచి మోటివేషన్ స్పీకర్ కూడా పాల్గొనే విధంగా ఈ ప్రోగ్రామ్‌లను నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్

## సిబ్బంది కొరత

రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం బోధనా సిబ్బంది తీవ్రకొరతతో అస్తవ్యస్తంగా మారాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం దాదాపు 70-75 శాతం అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉండటం ఆందోళన కలిగించే విషయం. ఐదు నెలల క్రితమే నియామక మార్గదర్శకాలు ప్రకటించినప్పటికీ, అమలు జరగకపోవడం ప్రశ్నార్థకం. ఈకొరత కేవలం సంఖ్యల సమస్య కాదు. రాష్ట్ర ఉన్నత విద్యా ప్రమాణాలు, విద్యార్థుల భవిష్యత్తు దీనిపై ఆధారపడి ఉన్నాయి. అధ్యాపకుల కొరత కారణంగా బోధన నాణ్యత తగ్గిపోగా, పరిశోధన కార్యకలాపాలు కూడా మందగిస్తున్నాయి. ప్రాజెక్టులు,కొత్త పరిశోధన పత్రాలు తగ్గిపోవడంవల్ల విశ్వవిద్యాలయాలు కేంద్రనిధులు ప్రతిష్టాత్మక గ్రాంట్లు కోల్పోతున్నాయి. ఇంకా, సిబ్బంది తక్కువ ఉండటంతో ఉన్న అధ్యాపకులపై పనిభారం పెరిగి, విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందడం లేదు.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

రహదారి ప్రమాదాలు,మరణాలు సంభవించని రోజులేదు. దీనికి అనేక కారణాలు గోచరిస్తున్నాయి. డ్రైవర్లు మద్యం సేవించి నడపడం, స్టీరింగ్ ముందు కూర్చుని సెల్‌ఫోన్లు చూస్తూ, మాట్లాడుతూ, నిద్ర మత్తులో నడపడం ఇంకా పరిమితికి మించిన వేగం పెంచడం,సడెన్‌గా బ్రేక్ వేయడం, అనుభవం, లైసెన్సు లేని చోదకులు, నియమంప్రకారం నిర్వహణ లేని వాహనాలు, పాతబడిన వాటిని ఉపయోగించడం ఇలా అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు బస్సులు అన్నిటికి ఇవే లోపాలున్నాయని అనిపిస్తోంది. మరీ ముఖ్యమైంది ఏమంటే అధికారులు సమగ్ర పరిశీలనలు చేయకుండా పర్మిట్లు, పర్మిషన్స్ ఇవ్వడం కూడా ఒక కారణమై ఉండవచ్చు. ప్రయాణీకుల ప్రాణాలు తమ చేతులలో ఉన్నాయని డ్రైవర్లు మరువకూడదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## బదలీ అయినవారికి పోస్టింగ్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్‌స్కూల్స్‌లో పనిచేస్తున్న ప్రిన్సిపల్స్, పీజీటీలు,టీజీటీల బదలీలను నిర్వహించినవారికి వెంటనే పోస్టింట్ ఇవ్వాలి. పోస్టింగ్ ఇవ్వకుండా ఎక్కడివారిన అక్కడే ఉంచినట్లయితే బదలీలు వృధాఅవుతాయి. కొంత మందికి పోస్టింగ్ ఇచ్చి మరికొంత మందికి ఇవ్వకపోవడం బాధాకరం. మోడల్ స్కూల్స్ సిబ్బందికి ఈ అవకాశాన్ని కల్పించాలి.

- టి. సురేష్, ఆంధ్రప్రదేశ్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

17-11Pg5.qxd:17-11Pg5.qxd 1/1/02 6:10 AM Page 1



# లాలూ ఇంట్లో 'రాజకీయ'చిచ్చు

**కుటుంబ సభ్యుల మధ్య కీచులాట**

**కన్నీళ్లతో బయటకొచ్చిన కుమార్తెలు**

**ఆడబిడ్డల కన్నీళ్లు ఎవరికీ మంచిది కాదు: రబ్రీదేవి సోదరుడు సాధు యాదవ్**

**చెల్లెళ్ల జోలికొస్తే ఖబడ్దార్: తేజ్‌ప్రతాప్**

**తేజస్విపై రోహిణి తీవ్ర ఆరోపణలు**



**పాట్నా, నవంబరు 16:** బీహార్ ఎన్నికల ఫలితాలు లాలూప్రసాద్ యాదవ్ కుటుంబంలో చిచ్చురేపాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీ ఆర్‌జెడి కేవలం 25స్థానాలకే పరిమితమైంది. ఎన్నికల ఫలితాలు కేవలం పార్టీపైనే కాదు, లాలూ కుటుంబంపై కూడా తీవ్ర ప్రభావం చూపాయి. లాలూ పెద్ద కుమారుడు తేజ్‌ప్రతాప్ ఇప్పటికే ఇంటి నుంచి, ఆర్‌జెడి నుంచి బయటకెళ్లిపోగా, తాజాగా అతని కుమార్తెలు నలుగురూ ఇంటి నుంచి వెళ్లిపో యారు. లాలూ ఇంట్లో ఏదో జరుగుతోంది బీహార్ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా జరు గుతోంది. ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన కుటుంబసభ్యుల మధ్య కీచులాటలేంటి?, ఇంటి నుంచి కూతుళ్లను కొడుకు తేజస్వి వెళ్లగొడు తుంటే తల్లిదండ్రులుగా లాలూ, రబ్రీదేవి ఏం చేస్తున్నారు? అంటూ ప్రశ్నలు లేవనెత్తుతు న్నారు. ఇక లాలూ ఇంట్లో కీచులాటలకు సంబంధించి కూతురు రోహిణి ఆచార్య రాజకీయాలకు గుడ్‌బై చెప్పారు. కుటుంబం నుంచి బంధాలు తెంచుకుం టున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం సోషల్ మీడియాలో ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. కాగా, గత కొన్నేళ్ల నుంచి లాలూ కొడుకు తేజస్వి యాదవ్‌కు, రోహిణి ఆచార్యకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో అవి తారాస్థాయికి చేరాయి. కాగా, ఆదివారం వరుస సంచలన పోస్టులు పెట్టింది. సోదరుడు తేజస్విపై తీవ్ర ఆరోపణలు గుప్పించింది. అలాగే, తండ్రికి కిడ్నీ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించింది. ఆ పోస్టుల్లో "నిన్న ఓ కూతుర్ని, ఓ సోదరిని, ఓ వివాహితను, ఓ తల్లిని దారుణంగా అవమానించారు. చెప్పుతో కొట్టడానికి కూడా ప్రయత్నించారు. ఆత్మ గౌరవం విషయంలో నేను వెనక్కు తగ్గను. ఏడుస్తున్న తల్లిదండ్రులు, అక్కాచెల్లెళ్లను వదిలి ఇంటి బయటకు రావాల్సి వచ్చింది. నన్ను ఓ అనాథలా మార్చేశారు.

నాపై అమానుషమైన కామెంట్లు చేశారు. డబ్బుల కోసం, టికెట్ కోసం మా నాన్నకు కిడ్నీ ఇచ్చానని అవమానించారు. ప్రతీ వివాహితకు నేను ఒకటే చెబుతున్నా మీ పుట్టింట్లో అన్నయ్య, తమ్ముడు ఉంటే ఏ పరిస్థితుల్లోనూ మీ తండ్రిని కాపాడేందుకు ముందుకు రాకండి. మీ సోదరులనే కిడ్నీ ఇవ్వమని చెప్పండి. మీరు ఎవరూ నా లాంటి తప్పు చేయకండి. ఏ ఇంట్లోనూ రోహిణి లాంటి కుమార్తె, చెల్లెలు పుట్టకూడదు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇది మంచిది కాదు: రబ్రీదేవి సోదరుడు సాధు యాదవ్:** రోహిణి నా మేనకోడలు ఆమె కన్నీళ్లతో ఇంటి నుంచి బయటకు రావడం తన మనస్సు కలిచివేసింది. ఏఇంటి ఆడబిడ్డ అయినా కన్నీళ్లలో బయటకెళ్లకూడదు. అది ఎవరికీ మంచికాదు అని రబ్రీదేవి సోదరుడు సాధు యాదవ్ పేర్కొన్నారు. 'రబ్రీదేవి నా సోదరి, నేను కూడా చాలా బాధలు పడ్డాను, కానీ నా సొంత సోదరికి వ్యతిరేకంగా నేనెప్పుడూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. రోహిణి ఆచార్య నా మేనకోడలు. ఎవరైనా ఆమెతో అలా ప్రవర్తించి ఉంటే, అది ఎప్పుడూ జరగకూడదు, అది తప్పు' అని సాధు యాదవ్ అన్నారు. ఎవరినీ ప్రత్యే కంగా వేలెత్తి చూపలేకపోయినా, పరిస్థితి పూర్తిగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

రబ్రీదేవి మరో సోదరుడు సుభాష్ యాదవ్ కూడా ఈ సంఘటనను ఖండించారు. 'ప్రస్తుతం జరుగుతున్నదంతా ఆర్‌జెడి ఓటమి వల్లే జరిగింది. నెల రోజుల క్రితం వారు సిఎం అవుతున్నారు. నేడు పార్టీని నడపడానికి సమర్థవంతమైన నేత కూడా లేదు. బీహార్ ఏమి కోరుకుంటున్నదో వారికి అర్థం కాలేదు. రోహిణి విషయానికొస్తే,ఆమెకు అలా జరగకూడదు' అని సుభాష్ యాదవ్ పేర్కొన్నారు.

**నా చెల్లెళ్ని అవమానిస్తే సహించను:** తన చెల్లెలు రోహిణి ఆచార్యకు బాసటగా ఉంటానని, ఆమెను అవమానిస్తే సహించేది లేదని పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ హెచ్చరించారు. తన సోదరికి జరిగిన అవమానం సహించరానిదని అన్నారు. తనకు అన్యాయం జరిగితే భరించానని, అయితే తన చెల్లెల్ని అవమానిస్తే మాత్రం మౌనంగా చూస్తూ ఉండేది లేదని హెచ్చరించారు. తన సోదరిని చెప్పుతో కొట్టారనే విషయం తెలిసి తన గుండె రగిలిపోయిందన్నారు. నేరుగా ఎవరి పేరునూ ఆయన ప్రస్తావించకుండా తన కుటుంబంపై దాడి చేసిన వంచకులను బీహార్ ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు. ఈ విషయంలో తన తండ్రి లాలూ ప్రసాద్ జోక్యం చేసుకోవాలని తేజ్‌ప్రతాప్ కోరారు. 'మీరు (లాలూ)ఒక్క సైగచేయండి చాలు. ఈ జయచంద్‌లను బీహార్ ప్రజలు పూడ్చిపెడతారు' అని తేజ్ ప్రతాప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇదేమీ రాజకీయ పోరాటంకాదని, ఇది ఒక కుటుంబ గౌరవం, ఒక ఆడకూతురు గౌరవం, బీహార్ ఆత్మాభిమానంపై జరుగుతున్నపోరాట మని అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్‌లో ట్వీట్ చేశారు.



# మెక్సికోలో జెన్‌జెడ్ ఉద్యమం

**వేలాది యువత రోడ్లపైకి వచ్చి నిరసనలు**

**ఘర్షణల్లో 100మంది పోలీసులకు గాయాలు**

**మెక్సికోసిటీ, నవంబరు 16:** జెన్ జెడ్ ఉద్యమం ప్రపంచ దేశాలకు ఎగబాకుతోంది. నేపాల్‌లో ప్రభుత్వాన్నే కూల్చివేసిన ఈ జెన్‌జడ్ ఉద్యమం ఇపుడు ఉత్తర అమెరికాను తాకింది.మెక్సికోలో వేలాది మంది యువత రోడ్లపైకి వచ్చిన నిసనలు చేశారు. దేశ అధ్యక్షురాలు క్లాడియా షిన్‌బామ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే అధ్యక్ష భవనమైన నేషనల్ ప్యాలెస్‌లోకి దూసుకెళ్లేందుకు ఆందోళనకారులు ప్రయత్నించారు. దీంతో పోలీసులు నిరసనకారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. మెక్సికో సిటీలో జెన్ జెడ్ యువత చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. నేషనల్ ప్యాలెస్ చుట్టూ ఉన్న ఇనుప కంచెలను ముసుగులు ధరించిన కొందరు నిరసనకారులు కూల్చేశారు. హింసను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధ్యక్ష భవనంలోకి దూసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులపైకి టియర్ గ్యాస్ ప్రయోగించారు. కాగా, ఈ ఘర్షణల్లో 100 మంది పోలీసులకు గాయాలయ్యాయని సిటీ సిటిజెన్ సేఫ్టీ సెక్రటరీ పాబ్లో వాజ్‌క్వెజ్ చెప్పారు. మరో 20 మంది యువత కూడా గాయపడ్డాని తెలిపారు. ఇప్పటికే 20 మంది నిరసనకారులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. మెక్సికోలో జెన్ జెడ్ ఎందుకు నిరసలు చేస్తున్నారు ఈనెల ఒకటవ తేదీ మెక్సికో పశ్చిమ రాష్ట్రమైన మికోకాన్‌లోని ఉరుపాన్ నగర మేయర్ కార్లోస్ మంజో దారుణ హత్యకు గురయ్యాడు. నేరాలకు వ్యతిరేకంగా ఈయన పోరాడేవాడు. 'డే ఆఫ్ ది డెడ్' అనే ఓ బహిరంగ కార్యక్రమంలో కార్లోస్‌ను దుండగులు కాల్చి చంపారు. ఈ దారుణ హత్య దేశవ్యాప్తంగా యువతలో తీవ్ర ఆగ్రహావేశాల్ని రేపింది. ప్రభుత్వాలు హింసను అరికట్టడంలో విఫలమయ్యాయి అంటూ నిరసనలకు దిగారు యువత. మెక్సికో సిటీతో పాటు పలు నగరాల్లో వేలాది మంది యువత ప్రదర్శనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో యువతలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దీంతో అధ్యక్ష భవనం ముట్టడికి ప్రయత్నించారు. షీన్‌బామ్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో ఆమెకు 70 శాతానికి పైగా అప్రూవల్ రేటింగ్ ఉంది. అయితే, దేశంలో హింసను అరికట్టడంలో విఫలమవుతున్నారని తరచుగా తీవ్ర విమర్శలకు గురవుతున్నారు.

# పేలుడు కోసం 'మదర్ ఆఫ్ సైతాన్'

**సున్నితమైన ఒత్తిడికే పేలిపోయే రసాయనం**



**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశ రాజధాని ఢిల్లీలో గతవారం సంభవించిన పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. విచారణలో సంచలన వాస్తవాలు బయటపడుతున్నాయి. తాజాగా, ఈ పేలుడుకు ట్రైఎసిటోన్ ట్రై పెరోక్సైడ్ అనే రసాయనాన్ని ఉయోగించినట్టు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. 'మదర్ ఆఫ్ సైతాన్ 'గా గుర్తింపు పొందిన ఈ రసాయనం డెటోనేటర్ లేకుండానే వేడి కారణంగా పేలిపోయే గుణం కలిగి ఉంటుందని నిపుణులు తెలిపారు. ఢిల్లీ పేలుడుకు ఇదే కారణమైందా అనేది ఫోరెన్సిక్ నిపుణులు ప్రస్తుతం పరీక్షిస్తున్నారు. ఎర్రకోట వద్ద 20 కారులో పేలుడు సంభవించి 13 మంది చనిపోగా మరో 20 మంది వరకు గాయపడ్డారు. ఆ కారును నడిపిన డాక్టర్ ఉమర్ మహ్మద్ నబీకి పాకిస్థాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తోన్న జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. దర్యాప్తు బృందాల ప్రకారం టీఏటీపీ ప్రమాద తీవ్రత గురించి అవగాహన ఉండటంతో నిందితుడు ఉమర్ జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతంలోకి కారును నడిపించాడు. పేలుడు జరిగిన ప్రదేశంలో పాత ఢిల్లీలో అత్యంత రద్దీగా ఉండే చాందినీ చౌక్‌కు కేవలం కొన్ని అడుగుల దూరంలోనే ఉంది. ట్రైఎసిటోన్ ట్రై పెరోక్సైడ్ (టీఏటీపీ) అత్యంత సున్నితమైందని నిపుణులు పేర్కొంటున్నారు. ఘర్షణ, ఒత్తిడి, ఉష్ణోగ్రత పెరగడం వంటి భౌతిక పరిసరాల్లో ఏ చిన్న మార్పైనా పేలుడుకు దారితీస్తుంది. రసాయనికంగా, ఉష్ణస్థితిగతంగా స్థిరంగా ఉండే అమోనియం నైట్రేట్‌కు మాత్రం డెటోనేటర్ అవసరం పడుతుంది, ప్రపంచవ్యాప్తంగా నిషేధిత బాంబుల తయారీకి విస్తృతంగా ఉపయోగించడం వల్ల దీనిని 'మదర్ ఆఫ్ సైతాన్'గా పేర్కొంటారు. 2017 బార్సిలోనా, 2015 పారిస్ దాడులు, 2017 మాంచెస్టర్, 2016 బ్రస్సెల్స్ పేలుళ్లలోనూ ఈ సంయోగ పదార్థం ఆనవాళ్లు లభ్యమయ్యాయి. ఇటువంటి పేలుడు పదార్థాలను తయారు చేసిన వ్యక్తులు ఏదో రూపంలో ఉగ్రవాద శిక్షణ పొందినవారే అని నమ్ముతుంటారు. ఢిల్లీలో సంఘటనా స్థలిలో ధ్వంసమైన తీరును పరిశీలిస్తే టీఏటీపీకు సాధారణంగా కనిపించే లక్షణాలకు అనుగుణంగా ఉన్నాయి. శక్తివంతమైన ప్రకంపనలకు ప్రసిద్ధి చెందిన ఈ రసాయనం ఇలాంటి విధ్వంసాన్ని సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఘటనా స్థలిలో నమూనాలను సేకరించిన ఫోరెన్సిక్ బృందాలు టీఏటీపీ ఉపయోగించారా అనేది నిర్ధారించే పనిలో ఉన్నాయి. పేలుడు తీవ్రతను బట్టి చూస్తే కారు లోపల ఉష్ణోగ్రత లేదా అస్థిర వాతావరణం కారణమై ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారీ ఉగ్రదాడుల కోసం తరలిస్తున్న సమయంలో అది అనుకోకుండా పేలిపోయిందా అనే కోణంలో కూడా దర్యాప్తు జరుగుతోంది. టీఏటీపీ తయారీకి అవసరమైన రసాయనాలను నిందితుడు ఉమర్ ఎలా సంపాదించాడు అనే విషయంపై దర్యాప్తు అధికారులు ఆరా తీస్తున్నారు. ఎందుకంటే దీని తయారికి పలురకాల రసాయనాలు అవసరం అవుతాయి. ఏదైనా విస్తృత నెట్‌వర్క్ నుంచి అతడికి సహాయం లభించిందా లేదా ఈ పేలుడు పదార్థాన్ని సిద్ధం చేయడంలో మరెవరైనా పాల్గొన్నారా అనేది కూడా విచారిస్తున్నారు. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థలు పేలుడుకు ముందు నిందితుడు ఉమర్ డిజిటల్ కార్యకలాపాలు, ప్రయాణ వివరాలు, కమ్యూనికేషన్ రికార్డులను పరిశీలించి అతని కార్యకలాపాల పూర్తి మ్యాప్ రూపొందిస్తున్నారు.

# పెళ్లికావట్లేదని చిన్నారిని చిదిమేసిన అక్కాచెల్లెళ్లు!



**జైపూర్, నవంబరు 16:** వయసు మీరిపోతున్నా ఇంకా పెళ్లి కావట్లేదని రాజస్థాన్‌లో నలుగురు యువతులు ఆటవిక చర్యకు పాల్పడ్డారు. 17 రోజుల వయసున్న పసికందును క్షుద్ర పూజలకు బలిచ్చారు. ఇలా చేస్తే తమకు పెళ్లి అవుతుందని ఈ దారుణానికి ఒడగట్టారు. చిన్నారి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నలుగురిని అరెస్ట్ చేశారు. జోధ్‌పూర్‌లోని నెహ్రూ నగర్ కాలనీలో నలుగురు యువతులు నివసిస్తు న్నారు. వీరి సోదరికి పెళ్లై ఇద్దరు పిల్లలు ఉన్నారు. మళ్లీ డెలివరీ అయింది. అయితే ఈ నలుగురికి మాత్రం వయసు మీరిపోతున్నా ఇంకా పెళ్లి కాలేదు. గత కొన్నేళ్ల నుంచి పెళ్లి సంబంధాలు చూస్తున్నా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఈ నలుగురు అక్కాచెల్లెళ్లలో అసహనం పెరిగిపోయింది. ఈ క్రమలో తమ సోదరి బాత్రూమ్‌కు వెళ్లిన సమయంలో ఈ నలుగురు బాలుడ్ని తమ రూమ్‌లోకి తీసుకెళ్లారు. అనంతరం పిల్లాడు నోరు నొక్కి, కాళ్ల చేతులు విరిచేసి చంపేశారు.

## సంక్షిప్తంగా..

### పేలుడు స్థలంలో 3 బుల్లెట్లు స్వాధీనం

**న్యూఢిల్లీ,నవంబరు 16:** ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై దర్యాప్తు బృందాలు విచారణను వేగవంతం చేశాయి. ఈ కేసులో కీలక ఆధారాలు లభించాయి. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందాలు మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఇవి సైనికులు వాడే 9 ఎంఎం కాట్రిడ్జ్‌లు అని వెల్లడించారు. అయితే, ఆ ప్రదేశంలో ఎలాంటి తుపాకీ లభ్యం కాలేదని స్పష్టం చేశారు. ఘటనా స్థలంలో భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు, భద్రతా సిబ్బందికి అందించిన బుల్లెట్లను పరిశీలించామని, స్వాధీనం చేసుకున్న బుల్లెట్లు వారికి సంబంధించినవి



కావని పోలీసులు ధ్రువీకరించారు. దీంతో భద్రతా బలగాలు వాడే బుల్లెట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై స్పష్టత కోసం స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# ఉగ్రవాదుల కార్యకలాపాలకు అడ్డాగా 'అల్‌ఫలా'

**పోలీసుల వరుస సోదాలు, అరెస్టులతో వర్సిటీని ఖాళీ చేస్తున్న విద్యార్థులు**






**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ కారు బాంబు పేలుడు తరువాత హారియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్‌ఫలా యూనివర్శిటీ పేరు మీడియాలోఒక్కసారిగా పతాక శీర్షికలకు ఎక్కింది. కారు బాంబు పేలుడులో నింది తులుగా వున్న ముగ్గురు వైద్యులు (ఇందులో ఒకరు మహిళ వుంది) ఈ వర్శిటీలో పనిచేస్తున్న వారు కాగా మరో ఇద్దరు వైద్యులు ఈ వర్శిటీతో సంబంధాలుండడంతో పోలీసులు వారం రోజులుగా వరుసగా సోదాలు చేస్తుండడంతో పాటు అనుమానితులను అరెస్టు చేస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల నుంచి విద్యార్థులు హాస్టళ్లను ఖాళీ చేసి ఇళ్లకు వెళ్లిపోతున్నారు.


ఈ నెల 10వ తేదీన ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు ఐఎస్ఐ ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిగా నిర్ధారణ అయిన తరువాత ఇందుకు కారకులైన వైద్యులు హారియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్‌ఫలా యూనివర్శిటీ ఉద్యోగులని తేలడంతో పోలీసులు షాక్‌కు గురయ్యారు. వీరిలో డాక్టర్ ముజమిల్ షకీల్, డాక్టర్ ఉమర్ మహమ్మద్‌లు కాశ్మీర్‌కు చెందిన వారు కాగా మహిళా వైద్యురాలు షహీన్ షహీద్ యుపిలోని లక్నోకు చెందినదిగా పోలీసులు గుర్తించారు. ఆత్మాహుతి దాడికి కారకుడైన డాక్టర్ ఉమర్ నబీ కాశ్మీర్‌లోని పుల్వామకు చెందిన వైద్యుడు అయినా ఇతను తన సహచర ఉగ్ర వైద్యులతో సంబంధం కలిగి వున్నట్లు తేలింది. కాగా ఈ యూనివర్శిటీలో పనిచేస్తున్న డాక్టర్ ముజమిల్ షకీల్ సమీపంలోని దౌజా గ్రామంలో రెండు గదులను అద్దెకు తీసుకుని అందులో ఐఈడీ బాంబుల తయారీకి వాడే అమ్మోనియం నైట్రేట్ పేలుడు పదార్థం 2950 కిలోలను కొన్ని టైమర్లను, ఇంకొన్ని వస్తువులను ఢిల్లీ, హారియాణా పోలీసులు పట్టుకోవడం తెలిసిందే. వీరంతా పాక్ కేంద్రంగా పనిచేస్తున్న నిషిద్ధ ఉగ్రవాద సంస్థ జైష్ ఏ మహమ్మద్‌కు చెందిన వారుగా తేలింది. ఆపరేషన్ సింధూర్ తరువాత జైష్ ఏ మహమ్మద్ భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణ కోసం వీరు వ్యూహాలు రచించినట్లు ఇందులో మహిళలను రంగంలో దించినట్లు పోలీసులు తేల్చారు. ఇందులో జైష్ ఏ మహమ్మద్ సంస్థకు మహి ళా కమాండర్‌గా డాక్టర్ షహీన్ షహీద్ నియమితులైంది. వైట్ కలర్ టెర్రర్ మాడ్యూల్‌లో వైద్యులతో పాటు వైద్య విద్యార్థులను, పారా మిలటరీ సి బ్బందిని ఉగ్రవాదులుగా తయారు చేయడం కోసం జైష్ ఏ మహమ్మద్ నిర్ణీత కాల వ్యవధిని నిర్ణయించుకుని పనిచేస్తున్నట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఇందుకు జైష్ ఏ మహమ్మద్ ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా వర్శిటీని అడ్డాగా మార్చుకుందని పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ క్ర మంలోనే జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ సహా దేశ వ్యాప్తంగా పేలుళ్లకు జైష్ ఏ మహమ్మద్ కుట్రలు పన్నగా వాటిని భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి. ఢిల్లీ పేలుడు తరువాత అల్‌ఫలా యూనివర్శిటీలో వారం రోజులుగా పోలీసులు వరుసగా సోదాలు చేస్తున్నారు. దీంతో పాటు పదుల సంఖ్యలో అనుమానితులను అదుపులోకి తీసుకుంటున్నారు. వీరిలో కొందరిని అరెస్టు చేశారు. వీరిచ్చిన సమాచారంతో కాశ్మీర్ సహా పలు ఉత్తరాది రాష్ట్రాలలో మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో అల్‌ఫలా వర్శిటీని విద్యార్థులు ఖాళీ చేస్తున్నారు. వర్శిటీ అధికారులు కూ డా కొన్ని విభాగాలకు కొన్ని రోజుల పాటు సెలవులు ప్రకటించడంతో ఈ యూనివర్శిటీలో నిశబ్ద వాతావరణం నెలకొంది.

# పాక్ ప్రధానిపై మాజీ క్రికెటర్ సెటైర్లు..



**ముంబయి, నవంబరు 16:** భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై తన దైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. శ్రీలంకపై వన్డే సిరీస్ గెలిచినందుకు పాక్ జట్టును అభినందిస్తూ షరీఫ్ చేసిన ట్వీట్‌పై చోప్రా ఘాటుగా స్పందించారు. ఒక ద్వైపాక్షిక సిరీస్ విజయాన్నే గొప్పగా చెప్పుకుంటున్నారంటూ ఆయన ఎద్దేవా చేశారు. రావల్పిండి వేదికగా శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను పాకిస్థాన్ 2-0 తేడాతో కైవసం చేసుకుంది. ఈ విజయంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఎక్స్ వేదికగా స్పం దిస్తూ జట్టును, పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీని అభినందించారు.

ఇస్లామాబాద్‌లో పేలుడు ఘటన జరిగినప్పటికీ సిరీస్‌లో పాల్గొన్నందుకు శ్రీలంక ఆటగాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అయితే, షరీఫ్ చేసిన ఈ ట్వీట్‌పై ఆకాశ్ చోప్రా స్పందిస్తూ, ఒక ద్వైపాక్షిక సిరీస్ గెలవడం మాత్రమే మీకు గొప్పగా చెప్పుకోవడానికి మిగిలి నప్పుడు ఇలాగే ఉంటుందంటూ సెటైర్ వేశారు.




**ఉగ్రవాదంలోకి వైద్యులు రావడంపై లోతుగా దర్యాప్తుచేయాలి**

**జమ్ముకాశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా**

**శ్రీనగర్, నవంబరు 16:** జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ఒకే రోజు రెండు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి రాజకీయంగా కలకలం రేపారు. హర్యానాలో ఇటీవల పట్టుబడిన వైట్ కాలర్ టెర్రరిస్ట్ మాడ్యూల్‌లో డాక్టర్లు ఉండటంపై ఆయన స్పందిస్తూ, వారు ఆ మార్గాన్ని ఎందుకు ఎంచుకున్నారో లోతుగా దర్యాప్తు చేయాలని సూచించారు. చదువుకున్న డాక్టర్లు ఈ దారి పట్టడానికి కారణాలేంటి దీని వెనుక ఎవరున్నారు అనే విషయాలపై సమగ్రమైన విచారణ జరిపి, అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అబ్దుల్లా అన్నారు.

# వీధికుక్కలను ఇంట్లోకి తెస్తోంది.. విడాకులిప్పించండి

**గుజరాత్ హైకోర్టులో ఓ భర్త పిటిషన్**



**అహ్మదాబాద్, నవంబరు 16:** తన భార్య రోజూ వీధికుక్కలను ఇంటికి తీసుకువస్తోందని, ఆమెకు వీటిపట్ల ఉన్న మమకారంతో నా వైవాహిక జీవితం నరకప్రాయం అయిందని విడాకులు కావాలంటూ గుజరాత్ హైకోర్టులో 41 ఏళ్ల వ్యక్తి గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. అహ్మదాబాద్‌కు చెందిన ఈ 41 ఏళ్ల వ్యక్తి ఒక ప్రైవేటు సంస్థలో సీనియర్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. అయితే 2006లో అదే ప్రాంతానికి చెందిన ఓ మహిళను పెళ్లి చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె వయసు 40 ఏళ్లు కాగా ఈమె కూడా ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. అయితే ఈమెకు ముందు నుంచీ శునకాలు అంటే ఇష్టం. దీంతో తరచుగా వీధి కుక్కలను ఇంట్లోకి తీసుకు వస్తుండేది. కానీ భర్తకు ఇది ఏమాత్రం నచ్చట్లేదు. ముఖ్యంగా ఆమె తరచూ వీధి శునకాలను ఇంటికి తీసుకురావడం, వాటిని ఇంట్లోనే ఉంచడం, తనకంటే వాటి సంరక్షణకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వంటి పనులతో ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభం అయ్యాయి. వీధి శునకాలను ఇంట్లోకి తీసుకురావద్దని భర్త ఎన్నిసార్లు వారించినా భార్య ఆ మాటలను పట్టించుకోలేదు. దీంతో ఎంత చెప్పినా వినడం లేదని విడాకులు తీసుకోవడానికి సిద్ధమయ్యాడా భర్త. ఈక్రమంలోనే గుజరాత్ హైకోర్టును ఆశ్రయించాడు. తన భార్య ఇంటికి తీసుకు వస్తున్న వీధి శునకాల్లో ఒకటి తనను కరిచినప్పటికీ భార్య ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని పిటిషన్‌లో వివరించారు. వీధి శునకాల కారణంగా తనకు తీవ్ర మానసిక వేదన కలిగిందని ఇకపై ఆమెతో కలిసి జీవించలేనని ఆయన కోర్టుకు విన్నవించుకున్నారు. శునకాల వివాదంతో పాటు భార్య తనపై వివాహేతర సంబంధం ఆరోపిస్తూ ఓ రేడియో ఛానెల్‌తో కలిసి ప్రాంక్ కాల్ చేయించిందని ఇది తనకు సమాజంలో, ఉద్యోగంలో ఎంతో మానసిక ఒత్తిడి కల్గించిందని పేర్కొన్నారు. ఈ వివాదాల కారణంగా విడాకులు కోరుతూ భర్త 2017లోనే కుటుంబ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే కుటుంబ కోర్టు ఈ ఆరోపణల ఆధా రంగా క్రూరత్వం నిరూపితం కాలేదని పేర్కొం టూ పిటిషన్‌ను తిరస్కరించింది. దాంతో భర్త తీర్పును సవాల్ చేస్తూ తాజాగా గుజరాత్ హైకోర్టు తలుపు తట్టారు. మరోవైపు భర్త ఆరోపణలను భార్య పూర్తిగా తోసిపుచ్చింది. విడాకులకు అంగీకరిస్తే తనకు భరణం కింద ఏకంగా రూ.2 కోట్లు చెల్లించాలని ఆమె డిమాండ్ చేసింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఇరువురు పార్టీలకు నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను డిసెంబరు 1కి వాయిదా వేసింది. వీధి శునకాలు, పెంపుడు జంతువుల ప్రేమ ఇప్పుడు విడాకులకు కారణం అవుతున్న నేటి సామాజిక పోకడలకు ఈ కేసు నిదర్శనంగా నిలిచింది.

# భారత్ సంతతి ఎడ్యుటెక్ సిఇఒకు అమెరికాలో అవమానం



**వాషింగ్టన్, నవంబరు 16:** ప్రముఖ ఎడ్యుకేషన్ టెక్నాలజీ సంస్థ మైండ్‌వ్యాలీ వ్యవస్థాపకుడు, సీఈఓ విషెన్ లఖియానీకి అమెరికాలో చేదు అనుభవం ఎదురైంది. భారత సంతతికి చెందిన ఈ మలేషియన్ వ్యాపారవేత్త, అమెరికాలో పెరుగుతున్న జాత్యహంకారం, విదేశీయుల పట్ల వ్యతిరేకతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అసాధారణ ప్రతిభావంతులకు ఇచ్చే ఓ1 వీసా తన వద్ద ఉన్నప్పటికీ, యూఎస్ విమానాశ్రయంలో ఎఫ్‌బిఐ అధికారులు తనను అడ్డుకున్నారని ఆయన తెలిపారు. ఒకప్పుడు ఎంతో ఇష్టపడిన అమెరికాకు రావాలంటేనే ఇప్పుడు భయ మేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గత 22ఏళ్లుగా అమెరికాలో పన్నులు చెల్లి స్తున్నానని, తన కంపెనీలో ప్రపంచవ్యాప్తంగా 230 మంది ఉద్యోగులు ఉన్నారని గుర్తుచేశారు.

# కొన్ని రకాల ఉత్పత్తులపై సుంకాలు తొలగించిన ట్రంప్



**వాషింగ్టన్, నవంబరు 16:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలు దేశాలపై సుంకాలు విధించి దారికి తెచ్చుకునే ప్రయత్నం చేశారు. కానీ ఆ ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ట్రంప్ సుంకాల కారణంగా అమెరికాలో పలు వస్తువుల ధరలు పెరిగిపోయాయి. వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో ఒత్తిడికి తలొగ్గిన ట్రంప్ ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు.ఇటీవల ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగలడం కూడా ట్రంప్ దిగి రావడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. ఎట్టకేలకు దిగొచ్చిన ట్రంప్. గొడ్డు మాంసం, కాఫీ, అరటి పండ్లు, నారింజ, పండ్ల రసం లాంటి పలు ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. పలు దేశాలపై భారీగా సుంకాలు విధించినప్పటికీ ఆ ప్రభావం వినియోగదారులపై పడదని ఇంతకాలం ట్రంప్ చెబుతూ వచ్చారు.

17-11Pg6exHMNWJQE.qxd:17-11Pg6exHMNWJQE.qxd 1/1/02 6:14 AM Page 1



# అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లండి



పాలకొల్లు, నవంబరు 16 ప్రభాతవార్త: కూటమీ ప్రభుత్వ 16 నెలల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంతోపాటు మనం చేసే మంచి పనులను గడప గడపకు తీసుకువెళ్లాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇదే సమయంలో గత ఐదేళ్ల నియంతృత్వ, నిరంకుశ, కక్షలు, వేధింపులు, కేసులతో రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసంతో పాలన చేసిన వైసీపీ మళ్లీ అసత్యాలు, అబద్ధాలతో ప్రజల్లోకి వస్తుందని, దీన్ని ప్రతి ఒక్కరు నిలదీసేలా వాస్తవాలను తెలపాలన్నారు. ఆదివారం పాలకొల్లులోని కార్యాలయ వద్ద జరిగిన పోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, బూత్ కన్వీనర్లు, సేవా మిత్ర, సాధికార, యువత, సోషల్ మీడియా సమావేశంలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. జగన్ ఐదేళ్ల పాలన విధ్వంసం వైపు సాగగా కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ వైపు పరుగులు పెడుతుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఎమ్మెల్యేగా మూడుసార్లు వరుసగా గెలిపించిన అన్ని వర్గాల ప్రజల మనం తీర్చుకునేలా విశ్రాంతి లేకుండా పనిచేస్తూ అహర్నిశలు శ్రమిస్తున్నానని, మీరు కూడా పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని మంత్రి రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు దాసరి రత్నం రాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మేడిశెట్టి బుజ్జి, శీలం శ్రీనివాస్, పెనుమత్స రాంబద్ర రాజు, ఎల్లమిల్లి వెంకటరావు, కుక్కల సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఉచిత విద్య నిరుపేద విద్యార్థులకు ఆస్తి

## ● మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు(వైద్యం), నవంబరు 16 ప్రభాతవార్త: నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను ఆస్తిగా ఇవ్వడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో వ్యూహాత్మక ప్రణాళికలు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు మూలపేట బాలికోన్నత పాఠశాల ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. నిర్మాణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు వేగంగా చేస్తున్న డీఎస్ఆర్ కంపెనీ సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సహకారంతో అధునాతన వసతులు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. అయితే గత ప్రభుత్వం వీఆర్ హైస్కూల్‌ని మూసేసిందని, ఆ ప్రభుత్వానికి మూసేయటం తప్ప ఇంకేమీ తెలియదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కానీ తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎన్‌సీసీతో పాటు, తన పిల్లల సహకారంతో వీఆర్స్ స్కూల్‌ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్ది ప్రారంభించామని తెలియజేశారు. వీఆర్ఎంసీ హైస్కూల్‌కు సీఎస్ఆర్ ఫండ్స్ కింద కోటి ఇరవై లక్షల విలువ చేసే 4 బస్సులను యూనియన్ బ్యాంకు అందజేసిందన్నారు. వీఆర్ఎంసీ స్కూల్ స్ఫూర్తితో మూలపేట స్కూల్‌ని డీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత సుధాకర్‌రెడ్డి దత్తత తీసుకొన్నారని తెలిపారు. 40 వేల చదరపు అడుగుల్లో అద్భుతమైన నిర్మాణం చేస్తున్నారన్నారు. రెండు ఫ్లోర్‌ల నిర్మాణం పూర్తయిందని, నర్సరీ నుంచి పదో తరగతి వరకు పేద పిల్లలకు కార్పొరేట్ విద్య అందిస్తామని స్పష్టం చేశారు. అత్యాధునిక పరికరాలతో ప్లే గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరానికి వీఆర్స్‌ని మించిన వసతులతో ప్రారంభిస్తామన్నారు. సిటీలోని 15 హైస్కూల్స్‌ని దాతల సహకారంతో వీఆర్స్ తరహాలో సిద్ధం చేస్తామని తెలియజేశారు. సిటీలోని 15 వేల మంది పేద పిల్లలకి ఉచితంగా కార్పొరేట్ విద్య అందించాలన్నదే లక్ష్యం అని స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, జిగ్మా కంపెనీ, టీవీఎస్ కంపెనీ, రెడ్డి ల్యాబ్స్, ఏఎంఆర్ కంపెనీలు స్కూల్స్ దత్తతకు ముందుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకొస్తున్న దాతలకు మంత్రి అభినందనలు తెలిపారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు కష్టాలు తెలుసు కాబట్టే పేద పిల్లలకు ఉచితంగా మెరుగైన విద్యను ఆస్తిగా ఇవ్వాలని సంకల్పించామన్నారు. ఒక్క స్కూల్‌కి హామీ ఇచ్చి 15 స్కూల్స్‌ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నారాయణ స్కూల్స్ కంటే మెరుగ్గా 15 హైస్కూల్స్‌ని తీర్చి దిద్దుతామన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తోపాటు 39, 40వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి అన్నంగి ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు మనోహర్, జనరల్ సెక్రటరీ గౌతమ్ మధు సూదన్‌రెడ్డి, 40 డివిజన్ అధ్యక్షుడు గండవరం నాని, యూనిట్ ఇన్‌చార్జి అమ్మని, టీడీపీ ముఖ్య నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లెమడుగు రిజర్వాయర్‌లో మునిగిపోయి ఇద్దరు మృతి

రేణిగుంట, నవంబరు 16 ప్రభాతవార్త: రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ మల్లెమడుగు రిజర్వాయర్ నీటిలో మునిగిపోయి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా... తిరుపతికి చెందిన శేఖర్ (32), శివ (35) నరేష్ (36) ఈత కోసం మల్లెమడుగు రిజర్వాయర్‌కు వచ్చారు. వీరిలో శివ అనే వ్యక్తికి ఈత రాదు. అతను ముందుగా రిజర్వాయర్‌లోకి దిగాడు. ఈతరాక శివ మునిగిపోతూ ఉండడాన్ని ఈత తెలిసిన నరేష్ గుర్తించాడు. వెంటనే నీటిలోకి దిగి అతనిని కాపాడే ప్రయత్నం చేశాడు. కాపాడ్డానికి వెళ్లిన ఇతను కూడా మునిగిపోయాడు. ఇది గమనించిన శేఖర్ వెంటనే గ్రామస్తులతోపాటు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. గ్రామస్తులు నీట మునిగిన ఇద్దరిని బయటకు తీశారు. అప్పటికే వారు మృతి చెంది ఉన్నారు. అర్బన్ సిఐ జయచంద్ర ఆదేశాల మేరకు ఎస్ఐ నాగరాజు సిబ్బందితో అక్కడకు చేరుకొని పరిస్థితులను సమీక్షించి మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

# ఆటోను ఢీకొన్న సిమెంట్ లారీ

## - 12 మందికి గాయాలు - నలుగురి పరిస్థితి విషమం



మర్రిపాడు (నెల్లూరు), నవంబరు 16 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నందవరం క్రాస్‌రోడ్డు జాతీయ రహదారిపై ఆదివారం కూలీలతో వెళుతున్న ఆటోను సిమెంట్ ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. 12 మంది కూలీలతో వెళుతున్న ఆటో ఆత్మకూరు మండలం బంట్లపలి నుంచి వింజమూరు మండలం నల్లగొండ్లకు జామాయిల్ నాట్లు కసం వెళుతోందని, నందవరం కూడలి వద్దకు రాగా సిమెంట్ లారీ ఢీకొటిందని దాంతో ఆటో తిరగబడిందని పోలీసులు తెలిపారు. 12 మంది కూలీలకు గాయాలు కాగా వారిని చికిత్సకై 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. వారిని మెరుగైన చికిత్సకై నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను ఆత్మకూరు సిఐ గంగాధర్, మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాస రావులు పరామర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ శ్రీనివాసరావ్ తెలిపారు.

# డబుల్ ఇంజన్ సర్కారుపై పెట్టుబడిదారుల్లో పెరిగిన విశ్వాసం

## సిఐఐ సదస్సు విజయంతంపై మంత్రి సత్యకుమార్



సచివాలయం, నవంబరు 16 ప్రభాతవార్త: విశాఖలో సిఐఐ 30వ పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు విజయవంతం కావడం పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశంసల జల్లు కురిపించారు. ప్రధాని మోడీ దిశా, నిర్దేశం, సహకారం, అండదండలు, సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షత, కార్యాచరణవల్ల ఎపిలో పెట్టుబడులు వెలువెత్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఓ పత్రికా ప్రకటన జారీచేశారు "గత వైకాపా పాలనలో గతి తప్పిన రాష్ట్ర అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేస్తున్న కృషివల్ల ఎపికి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి లభిస్తోంది. విశాఖలో మూడురోజులపాటు పెట్టుబడులపై జరిగిన వరుస సమావేశాల ద్వారా అంచనాలకు మించి, 12 రంగాల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం పిఎం, సిఎంల దార్శనికత, ఐక్యత, సమర్థతకు నిదర్శనం. సిఎం చంద్రబాబు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం పెట్టుబడులు పెట్టే వారికి ప్రోత్సాహకరంగా ఉంది. ఒప్పందాలు జరిగిన వెంటనే పారిశ్రామిక సంస్థలకు అనుకూల ఉత్తర్వులు ఇవ్వడం ఓ చరిత్ర. ఇలాంటి ఉత్తమ విధానాలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఏడాది వ్యవధిలోనే పిఎం మోడీ రాష్ట్రంలో 3సార్లు పర్యటించి, రూ.2.80 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు, పరిశ్రమలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. వరుస పర్యటనల ద్వారా రాష్ట్రంపై తనకు ఉన్న ప్రత్యేక శ్రద్ధ గురించి పిఎం మోడీచాటిచెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టి కృషితో వ్యవహరిస్తున్నందున ఫలితాలు బ్రహ్మాండంగా కనిపిస్తున్నాయి. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల దేశంలోనే తొలిసారిగా విశాఖ సాగరతీరంలో కృత్రిమ మేధ హబ్ నిర్మించబోతుంది.

అదే సాగరతీరంలో పారిశ్రామిక సంస్థలు తాజాగా ప్రకటించిన పెట్టుబడులతో విశాఖ మహానగర ఖ్యాతి మరింత విస్తరించబోతుంది. 2040 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనకు జరిగే కృషిలో ఆంధ్రప్రదేశ్ కీలకంగా వ్యవహరించబోతుంది. మరోపక్క సంక్షేమ పథకాల అమల్లోనూ కూటమి ప్రభుత్వం దూసుకుపోతోంది. సూపర్ సిక్స్ హామీలు ఖిసూపర్ హిటు అయ్యాయి" అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.



ముఖ్యఅతిథి రాఘవన్ వరదరాజన్‌కి మెమొంటో అందిస్తున్న ఐసర్ రిజిస్ట్రార్ ఇంద్రపీత్ సింగ్ కోహ్లి

# శాస్త్రీయ పరిశోధనలు సాగాలి

శ్రీకాళహస్తి, నవంబరు 15 ప్రభాతవార్త: సామాజికాభివృద్ధికి శాస్త్రీయ పరిశోధనలు విస్తృతంగా సాగాలి, భారత ప్రభుత్వ లక్ష్యం వికసిత భారత్ 2047 కల సాకారం కలగాలని మూడు రోజులు ఇక్కడి ఐసర్‌లో జరిగిన ఇండియన్ అకాడమి ఆఫ్ సైన్సెస్ 91వ వార్షికోత్సవ సభల్లో మేధావులు, శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు అభిప్రాయపడ్డారు. ఆదివారం ముగింపు సమావేశంలో తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ, ఎన్ఏఆర్ఎల డైరెక్టర్ ప్రొఫెసర్ అమిత్ మిత్రా, ఎస్‌వి విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టాటా నరసింహారావు సందేశాల నిచ్చారు. దేశ వ్యాప్తంగా ఉన్న సంస్థల్లో 91వ వార్షికోత్సవ నిర్వహణ అవకాశం తిరుపతి ఐసర్‌కు ఇవ్వటం మూడు రోజులపాటు విజయవంతంగా నిర్వహించటం గర్వించదగ్గ విషయ మని రిజిస్టార్ కింగ్‌కోహ్లి వివరించారు. రాష్ట్రాన్ని శాస్త్రీయ, విద్యానైపుణ్యాల దిశగా నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. రాబోవురోజుల్లో వాతావరణానికి అనుగుణంగా వాయుకాలుష్యంతో తల్లడిల్లుతున్న సమాజంలో ఆరోగ్యరక్షణకు 'వాక్సిన్' అభివృద్ధికి సంబంధించి నొక్కి వక్కాణించారు. శాస్త్రీయ ఆవిష్కరణలను నడిపించటంలో, సహకార, జ్ఞానఆధారిత భారతదేశం దార్శనికతకు దోహదపడుతుందని ఇందుకు ఐసర్‌కు అవకాశం రావాలనిఎదురుచూస్తుందని రిజిస్ట్రార్ వివరించారు.

# హిందూపురం శివారులో వైసీపీ నేతలను అడ్డుకున్న పోలీసులు

## నిరసనగా రోడ్డుపైనే బైఠాయింపు, అరెస్ట్... అనంతపురం తరలింపు

అనంతపురం, నవంబరు 16 ప్రభాతవార్త బ్యూరో: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి హిందూపురంలో ఆ పార్టీని గెలిపిస్తున్నా ప్రజలకు ఒరిగిందేమీ లేదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. బాలకృష్ణ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని.. ఎన్నికలకు ముందు కుటుంబ సభ్యులతో రావడం, ఆ తర్వాత సినిమాలకు పరిమితం కావడం పరిపాటిగా మారిందన్నారు. హిందూపురం నియోజకవర్గానికి బాలకృష్ణ గెస్ట్ ఆర్టిస్ట్ అని వ్యాఖ్యానించారు. శనివారం హిందూపురంలో వైసీపీ కార్యాలయంపై టీడీపీ గూండాలు దాడి చేసిన విషయం తెలిసిందే. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి హిందూపురానికి బయలుదేరిన అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహం వద్దే పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై మండిపడ్డ అనంత.. చివరకు హిందూపురం వెళ్లారు. అక్కడ పట్టణ శివారులోని ఇందిరమ్మకాలనీ వద్దకు చేరుకోగానే అనంతతో పాటు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, వైసీపీ అనంతపురం నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులను పోలీసులు అడ్డుకున్నారు. పట్టణంలోకి అనుమతించేది లేదని తేల్చిచెప్పారు. ఆ క్రమంలో పోలీసులకు, అనంతకు మధ్య వాగ్వాదం జరిగింది. పార్టీ కార్యాలయంపై టీడీపీ మూకలు దాడి చేస్తే పరిశీలించేందుకు రాకూడదంటే ఎలా? అని సూటిగా ప్రశ్నించారు. తాము అల్లర్లు చేయడానికి వెళ్లడం లేదని, పార్టీ శ్రేణులకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. తమను అడ్డుకోవడం తగదంటూ రోడ్డుపైనే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చివరకు పోలీసులు వారిని వాహనాల్లో అనంతపురం తరలించారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున కోర్టు రోడ్డుకు చేరుకున్నారు. పోలీస్ వాహనం రాగానే రోడ్డు మీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు అనంతను స్వగృహానికి చేర్చి బందోబస్తు చేపట్టారు.

### కూటమి పాలనలో రావణకాష్టం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హిందూపురంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ గూండాలు, అల్లరి మూకలు దాడి చేసి సిబ్బంది, కార్యకర్తలను గాయపర్చారన్నారు. దాడిలో గాయపడ్డ వారితో పాటు పార్టీ శ్రేణులతో మాట్లాడేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. ఎక్కడికక్కడ కీలక నాయకులను గృహ నిర్బంధం చేయడం ఏంటని ప్రశ్నించారు. తాము అల్లర్లు చేయడానికో, రెచ్చగొట్టడానికో వెళ్లలేదని స్పష్టం చేశారు. పోలీస్, రెవెన్యూ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏలు అరాచకం చేస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ నియోజకవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని, ఎవరికీ భయపడేది లేదని తెలిపారు.

### దాడిని ఖండించిన వెన్నపూస



దేవుడి విగ్రహాలని, మా పార్టీకి దేవుడు లాంటి వైఎస్ఆర్ విగ్రహాన్ని పగలకొట్టడానికా.. బాలకృష్ణ మిమల్ని ప్రజలు ఎన్నుకుంది..? అని వైఎస్ఆర్‌సిపి పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి ప్రశ్నించారు. శనివారం హిందూపురంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపైన ఎమ్మెల్యే బాలకృష్ణ సైకో అనుచరులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. రెడ్ బుక్ రాజ్యాంగం అంటే ఇదేనా.. పార్టీల కార్యాలయాలపై దాడులు, ప్రశ్నించినందుకు వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం అని ఆయన ప్రశ్నించారు. కనీసం పరామర్శ కూడా నేరమేనా..? పరామర్శకి వెళ్తున్న వైస్సార్సీపి ముఖ్య నాయకులైన సతీష్ రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఉషశ్రీ చరణ్, పెద్దారెడ్డి, మగ్బుల్, పూల శ్రీనివాస్ రెడ్డి తదితర ముఖ్య నాయకులని పోలీసులు అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నేరుగా పార్టీలపై దాడులు చేస్తున్నా పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రెడ్‌బుక్ రాజ్యాంగం నడిపే ఆలోచనలో కూటమి ప్రభుత్వం నిమగ్నమైందని మండిపడ్డారు.



# సత్యసాయి శతజయంతి ఉత్సవాలను సమన్వయంతో విజయవంతం చేద్దాం

## ● సాయి యాప్ సద్వినియోగం చేసుకోండి ● ప్రముఖుల కోసం నాలుగు హెలీపాడ్లు ● జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను ఆ ట్రస్ట్ వర్గాలు, అధికార యంత్రాంగం సమన్వయంతో ప్రణాళికబద్ధంగా విజయవంతం చేద్దామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ నెల 18 నుండి 23 వరకు పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి వేడుకల సందర్భంగా జరిగే కార్యక్రమాలను ప్రజలు భక్తాదులు తమ వంతు సహకారాలు అందించి వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ కోరారు. ఆదివారం ఉదయం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 19న దేశ ప్రధాని నరేంద్ర మోడీ రానున్నారని, అలాగే భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తదితర ప్రముఖులు కూడా వచ్చే అవకాశాలు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ సూత్రప్రాయంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బాబా జన్మదిన వేడుకల నిర్వహణకు సంబంధించి మంత్రుల బృందం, జిల్లా మంత్రులు, ఎమ్మెల్సీ, ఎంపీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధుల సూచనలు సలహాలను పాటిస్తూ పనులను వేగవంతం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తాను కూడా క్షేత్రస్థాయిలో లోటుపాట్లను గుర్తించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చర్యలు తీసుకొని పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా ఆ రోజున సుమారు లక్ష మంది ప్రజలు భక్తాదులు హాజరు అవుతున్నట్లు అంచనా ఉందని, దీనికై ప్రయాణికుల సౌకర్యం కోసం 200 పైగా బస్సులు ఏర్పాటు చేశామని, అలాగే రైల్వే స్టేషన్ నుంచి బాబా మందిరం వరకు వచ్చే భక్తాదులకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్ల నేతృత్వంలో 300 దాకా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి సకాలంలో పారిశుద్ధ్య పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. సాయి ఆరామంలో వేడుకల సందర్భంగా ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, అలాగే టోల్ ఫ్రీ నంబర్ 18002335598 ద్వారా ఏవైనా ఇబ్బందులు తగిన సమాచారం తెలుసుకొనే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో ప్రస్తుతం 2 హెలిప్యాడ్లను ఏర్పాటు చేశామని మరో రెండు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని వివరించారు. బాబా శత జయంతోత్సవాల సందర్భంగా సమాచారం అందించేందు కోసం క్యూ ఆర్ కోడ్‌తో కూడిన "సాయి 100 యాప్" ఏర్పాటు చేశామని ప్రజలు, భక్తులు ఈ "యాప్"ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ యాప్ ద్వారా రోజు వారీగా ప్రశాంతి నిలయం లో జరిగే కార్యక్రమాలు, ఇతర ఈవెంట్లు, పుట్టపర్తి ఆకర్షణలు, భక్తులకు భోజన కౌంటర్ల ఏర్పాటు, వసతి వివరాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, ప్రథమ చికిత్స కేంద్రాలు, అత్యవసర సేవల సమాచార కేంద్రాలు, ఫిర్యాదులు, కమాండ్ కంట్రోల్ సెంటర్, తాగునీటి పాయింట్లు, పుట్టపర్తి చుట్టూ ఉన్న ప్రదేశాలు, తదితర అంశాల గురించి పూర్తి స్థాయి సమాచారాన్ని తెలుసుకునేందుకోసం ఈ యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుంద న్నారు. సోమవారం నుండి నవంబర్23 వరకు స్థానిక శిల్పకళారామంలో ఐదు రోజులపాటు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వివిధ కళా సంస్థల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రస్తుతం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత సరస్ బజార్ ఏర్పాటు చేశామని, ఇందులో స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామీణ కళాకారుల ద్వారా తయారుచేసిన హస్తకళలు, ఆహార ఉత్పత్తుల ప్రదర్శనలు, హస్తకళలు, గృహ అలంకరణలో చేనేత ఉత్పత్తులు అమ్మకాల నిమిత్తం స్టాల్స్‌ను ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.




# సత్యసాయి శత జయంతి వేడుకలకు వస్తున్న ప్రముఖులు వీరే

పుట్టపర్తి రూరల్ నవంబరు 16 ప్రభాతవార్త: సత్యసాయిబాబా శతజయంతి వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండి పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. ఇందులో భాగంగా నవంబర్ 19న దేశ ప్రధాని నరేంద్ర మోడీ, 20న కేంద్ర మంత్రి నితిన్ గట్కరి, 21న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, 22న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పాల్గొంటున్నారు. వీరితోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, యనమల రేవంత్ రెడ్డి, సిద్ధి రామయ్యలు హాజరుకానున్నారు. గ్లోబల్ కౌన్సిల్ పరిధిలోని 130 దేశాల నుండి పలువురు విదేశీ ప్రముఖులు రానున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు సత్యసాయి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పుట్టపర్తికి రానున్న ప్రముఖులను దృష్టిలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు చర్యలను చేపట్టారు.




ప్రశాంతి నిలయంలో సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మరియు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవంబర్ 18న సత్యనారాయణ వ్రతం, సత్యసాయి బాబా నూతన వెండి రథోత్సవం నిర్వహించనున్నారు. 19న హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించనున్న మహిళా దినోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని ప్రసంగించనున్నారు. 20 21న సత్యసాయి సేవా సంస్థల జాతీయ సదస్సు నిర్వహించబడుతుంది. 22న శ్రీ సత్యసాయి హయ్యర్ సెకండరీ యూనివర్సిటీ 45వ స్నాతకోత్సవం జరగనుంది. 23న సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో స్వర్ణ రథోత్సవంతో వేడుకలు ప్రారంభించనున్నారు. ప్రశాంతి నిలయంలో జోలోత్సవం నిర్వహిస్తారు. సత్యసాయి జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 18 నుండి 23 వరకు దాదాపు 15 లక్షల మంది సత్యసాయి భక్తులు సత్యసాయిని దర్శించుకొనున్నారు. రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా ప్రభుత్వం మరియు సెంట్రల్ ట్రస్ట్ అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు.



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తికమాసం రద్దీ

## కాలసర్పదోష పూజలకు గిరాకి

శ్రీకాళహస్తి, నవంబరు 15 ప్రభాతవార్త: కార్తీక మాసం, వారాంతపు రద్దీ, ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్త జనులతో కిటకిటలాడింది. విఐపిల సేవలో చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఇఒ డి.బాపిరెడ్డి, డిప్యూటి ఇఒ ఎన్ కృష్ణారెడ్డి, ఎఇఒలో మోహన్, విద్యాసాగర్‌రెడ్డి వారి సిబ్బంది జవాబుదారితనంతో ప్రోటోకాల్‌ను నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి భక్తులు సునామిలా కదలి వచ్చారు. దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం శనీశ్వరాలయంలోనూ, రాహుకాల సమయంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటుచేసుకుంది.

17-11pg7exHMNWJQE.qxd:17-11pg7exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1



# స్పీకర్ వ్యవహారంపై నేడు సుప్రీం విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్16:** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జాప్యం చేస్తున్నారంటూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు రాబోతోంది. గతంలో అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించిన మూడు నెలల గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని, ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని పిటిషన్లో పేర్కొన్నారు. ఎమ్మెల్యేలపై విచారణకు సంబంధించి తమకు మరింత గడువు కావాలని కోరుతూ స్పీకర్ కార్యాలయం సైతం ఇప్పటికే సుప్రీంకోర్టులో అదనపు పిటిషన్ దాఖలు చేసింది. బీఆర్ఎస్ పిటిషన్తో పాటు స్పీకర్ కార్యాలయం వేసిన అదనపు పిటిషన్పై కూడా సోమవారం విచారణ జరగనుంది.

### వామన్రావు దంపతుల హత్య కేసు:

# పుట్ట మధుకు సిబిఐ నోటీసులు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన హైకోర్టు న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు, నాగమణిల హత్య కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మంథని మాజీ ఎంఎల్ఎ పుట్ట మధుకు సిబిఐ నోటీసు లు జారీ చేసింది. సోమవారం నాడు రామగుండంలో జరిగే విచారణకు హాజరు కావాలని అందులో వుంది. పెద్దపల్లి జిల్లా కామగిరి మండలం కల వ్చర్ల వద్ద 2021 ఫిబ్రవరి 17వ తేదీన వీరిని హత్య చేయడం తెలిసిందే. దీనిపై మొదట రామగుండం కమిషనరేట్ పోలీసులు విచారణ చేబట్టగా వామన్ రావు తండ్రి కిషన్ రావు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సిబిఐ విచారణకు డిమాండ్ చేయడం విదితమే. దీనిపై కిషన్ రావు సుప్రీం కోర్టు నుంచి ఉత్తర్వులు పొందిన తరువాత వామన్ రావు దం పతుల హత్య కేసు విచారణ సిబిఐకి బదిలీ అయ్యింది. ఈ కేసులో పుట్ట మధుపైనా అభియోగాలు వుండడంతో ఆయనను విచారించాలని నిర్ణయించిన సిబిఐ అధికారులు ఈ మేరకు నోటీసులు జారీ చేశారు.

# అమరావతిలో 'బేసిల్ ఉడ్స్' పాఠశాలకు భూకేటాయింపు

విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతిలో 'బేసిల్ ఉడ్స్' పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం నాలుగెకరాల భూమిని కేటాయించింది. ఈ మేరకు విశాఖలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో 'హరేకృష్ణ మూవ్మెంట్' ప్రతినిధులు వంశీధరదాస, విలాస విగ్రహదాస, రఘునందన్దాస సంయుక్తంగా అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. భారతీయ సంప్రదాయ విలువలతో పాటు ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను సమన్వయం చేస్తూ విద్య అందించడమే లక్ష్యంగా ఈ పాఠశాల ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది.



# ఆ ఆరోపణలు అవాస్తవం

### ఎలమంచిలి ఎమ్మెల్యే విజయ్ కుమార్

విశాఖపట్నం, నవంబరు 16 ప్రభాతవార్త: ఈ మధ్యకాలంలో తనపై అనేక ఆరోపణలు వస్తున్నాయని వాస్తవం కాదని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం పౌర గ్రంథాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ఎదుగుదలను చూసి ఒక వర్గం తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నదని, తన వల్ల పార్టీ అధినేతకు కానీ పార్టీ కానీ ఎటువంటి మరక అంటకూడదని నిజం ప్రజలకు తెలిసేందుకే తాను మీడియా ముందుకు వచ్చాను అని తెలిపారు. తాను రాజకీయాలకు రాకముందు నుండి ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నానని అందువల్లే తనకు 50 వేల మెజార్టీతో ప్రజలు గెలిపించుకున్నారని తెలిపారు. తాను ఎప్పుడు ప్రజలకు రుణపడి ఉంటానని ఎటువంటి పరిస్థితుల్లో తనపై నమ్మకం పెట్టుకున్న వారికి అన్యాయం చేయనని తెలిపారు. కొంతమంది కావాలని కొన్ని పత్రికలను అడ్డం పెట్టుకొని తనపై అవాస్తవాలు ప్రచురిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపైనే తాను న్యాయం గానే పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తాను ఎటువంటి భూవివాదాల్లో తల దూర్చలేదు. దూర్చనని చెప్పారు.

# గొల్లపల్లి లక్ష్మి స్మారక పురస్కారాల ప్రదానం

విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: సామాజిక సాహిత్యవేత గొల్లపల్లి లక్ష్మి స్మారక పురస్కార సభ విజయవాడలోని బుక్ సొసైటీ హాల్లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో తంగిరాల సోనీ, పేరూరు మురళి కుమార్, డాక్టర్ నూకతోటి రవికుమార్, గొల్లపల్లి అంబేద్కర్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గుప్తా, అంబేద్కర్ జాషువా, ఫూలే అధ్యక్షులు బత్తుల విల్సన్, రాష్ట్ర నలుమూలల నుంచి అనేకమంది సాహిత్యకారులు హాజయ్యారు. ఈ కార్యక్రమం సామాజిక న్యాయ పోరాట సమితి, బహుజన రచయితల వేదిక ఆధ్వర్యంలో జరిగింది.

# బిర్సా ముండా ఆశయాలతో యువత ముందుకు నడవాలి

- ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ
- పాడేరులో బిర్సా ముండా విగ్రహావిష్కరణ



పాడేరు, నవంబరు 16 ప్రభాతవార్త: జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమంలో భాగంగా 150వ బిర్సా ముండా జయంతి సందర్భంగా వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన ఒడిశా సిఎం మోహన్చరణ్ మాఝీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ముందుగా సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన జిసిసి, వందన్ వికాస్ స్టాల్స్ను సందర్శించారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా జయంతి సందర్భంగా పాడేరు మండలం లగిశపల్లి సమీపంలోని చింతలవీధి కూడలిలో ఏర్పాటు చేసిన బిర్సా ముండా విగ్రహాన్ని ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ ఆవిష్కరించారు. తొలుత ఒడిశా సీఎంకు రాష్ట్ర మంత్రులు సత్య కుమార్, సంధ్యారాణి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎస్ మాధవ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి ఒడిశా సిఎం సంప్రదాయ నృత్యం చేశారు. బిర్సా ముండా విగ్రహావిష్కరణ అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మోహన్ చరణ్ మాఝీ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంఝీ తెలుగులో మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భగవాన్ బిర్సా ముండా.. మన భూమి మన ప్రదేశం అనే నినాదంతో పోరాటం చేశారని కొనియాడారు. బిర్సా ముండా స్వాతంత్రయ సమరయోధులు మాత్రమేకాదు ఆధ్యాత్మిక వేత్త. ఆయన 25 ఏళ్ళు మాత్రమే జీవించారు.. కానీ పోరాట పటిమ గొప్పది. బిర్సా ముండాకి ప్రధాని మోడీ జాతీయ గౌరవం ఇచ్చారు. ఈ రోజు ఆదివాసీ గౌరవ దినోత్సవం జరుపుకుంటున్నాము. ఆదివాసీ బిడ్డ దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతిగా ఉన్నారు. ఒడిశా, ఛత్తీస్గఢ్లో గిరిజనులను సిఎం చేసినందుకు ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్లో ఎన్నో గిరిజన తెగలు ఉన్నాయి. కొండదొర తెగవారు అటవీ జీవితం సమాజాన్నికి ఎన్నో ఉత్పతులు ఇస్తున్నారు. సవర తెగ వారు గిరిజన భాషను పరిరక్షిస్తున్నారు. కొండ సవరాలు సమాజానికి మేలు చేస్తున్నారు. ఒడిశాలో 28 లక్షల పిజిటిలకు విద్య, వైద్య సేవలు ఇస్తున్నాము. 90 వేల ఇళ్లకు మంచి నీరు అందిస్తున్నాము. ఎపి కూడా సవర, కొండ సవర గభ, తెగలకు ప్రభుత్వాలు మేలు చేస్తున్నాయి. ఏకలవ్య స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నారు. ఏడు కోట్ల ఆదివాసీలకు ఆరోగ్య మేలు అందుతోంది. 1650 యుగిరిజనులకు రుణాలు ఇచ్చారు. 415 బంధన్ వికాస స్కూల్ ఎపిలో తర్ఫీదు ఇస్తున్నారు. లంబ సింగి ప్రాంతంలో మ్యూజియం ఏర్పాటు అవుతోంది. లోకల్ నుంచి గ్లోబల్ 195 స్టోర్లో గిరిజన ఉత్పతిలు ప్రమోట్ చేసాం. ఆదివాసీ తెగలు స్వయం సమృద్ధి శక్తులు. గిరిజనులు మన దేశ గుండెకాయ లాంటి వారు.. బిర్సా ముండా హీరో మాత్రమే కాదు.. భవిష్యత్కు దిక్సూచి, అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ ఆత్మ గౌరవ సూచిక. మన్యం వీరుడుగా ప్రజల్లో నిలిచాడు. యువతకి ప్రేరణగా నిలిచారు. యువతను వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పాంగి రాజారావు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, వనవాసి కళ్యాణ్ ఆశ్రమం అధ్యక్షుడు మటన్ సన్యాసినాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్ మఠం శాంతకుమారి, ఎస్టీ కమిషన్ చైర్మన్ సోలాబుజ్జి రెడ్డి, పాలకొండ ఎమ్మెల్యే,బిజెపి అధ్యక్షులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.



## శాంతిభద్రతలకు విఘాతం

# కల్గిస్తే తాటతీస్తాం

**తిరుపతి జిల్లాలో ఆరుగురిపై పిడియాక్టు: జిల్లా ఎస్పీ**

తిరుపతి, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: పలు రకాల నేరస్వభావం కలిగిన నేరచరిత్రులు శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే తాటతీస్తామని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు హెచ్చరించారు. ప్రజలశాంతికి విఘాతం కలిగిస్తున్న ఆరుగురిపై పిడియాక్టు క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆదివారం ఉదయం తిరుపతి పోలీసు అతిథిగృహంలో అదనపు ఎస్పీ రవిమనోహరచారితో కలసి పిడి యాక్టు కేసు వివరాలు మీడియాకు వెల్లడించారు. జిల్లాలో ప్రజా శాంతిభద్రతలకు, ఆస్తులకు ముప్పుగా వ్యవహరిస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. డ్రగ్స్ వాడకం, అక్రమరవాణా, హత్యాయత్నం, మహిళలపై నేరాలు, అక్రమ రవాణాదారులు దోపిడీదారులు వంటివాటిల్లో భాగస్వామమైన వారిని గుర్తించి వారిని చట్టం ముందుకు తీసుకు వస్తామన్నారు. పదేపదే నేరాలలో పాల్గొన్న ఆరుమంది తిరుపతి జిల్లా గూడూరుమండలం చవటపాలెంకు చెందిన షేక్కాలేషా (33), గూడూరు టౌన్ అరుంధతియపాలెంకు చెందిన కనుపూరు శ్రీహరి(38), తిరుపతి నగరం కొర్లగుంటకు చెందిన సయ్యద్ అజీమ్ (30), చిత్తూరు జిల్లా పులిచర్లమండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన వట్టికుంట అరుణ్ కుమార్ (32), నెల్లూరు జిల్లా పెన్నానది వంతెన దగ్గరుండే మీధూరి సునీల్(29), సూళ్ళూరుపేట టౌన్కు చెందిన ప్రసన్నకుమార్ (32)లపై పిడి కేసులు నమోదు చేశామన్నారు. వీరందరిపై పలు పోలీస్స్టేషన్లలో పలురకాల కేసులు ఉన్నాయన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించే ఏదైనా కార్యకలాపాలు గమనించినపుడు 112కు ఫోన్చేసి తెలియజేయాలని ఎస్పీ సుబ్బరాయుడు కోరారు.

# ఎన్నికల సంస్కరణలు అవశ్యం

### మీట్ ది ప్రెస్లో సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా



విజయవాడ, నవంబరు 16 ప్రభాత వార్త: రాజ్యాంగబద్ధ ఎన్నికల సంఘం పాత్ర ప్రశ్నార్థకమైన నేపథ్యంలో సమగ్ర ఎన్నికల సంస్కరణలు ఆవశ్యమని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ఉద్ఘాటించారు. బీహార్లో ఎన్నికల సంఘం ఎన్నో ఇబ్బందులను కల్పించిందన్నారు. తల్లిదండ్రుల పుట్టిన తేదీ సర్టిఫికెట్లను సమర్పించాలంటూ తీవ్రమైన ఆంక్షలు విధించిందని, తద్వారా అత్యధిక సంఖ్యాకులు ఓటర్లుగా నమోదు చేసుకోలేకపోయారని ఆయన పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమి పార్టీలను నిరాశపరిచాయన్నారు. దీనిపై వారు నిశితంగా ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో డి.రాజా మాట్లాడారు. దేశం నేడు సంక్లిష్ట పరిస్థితుల్లో ముందుకు సాగుతున్నదని, భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ రాజ్యాన్ని స్థాపించడానికి ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని రాజా మండిపడ్డారు. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసిన ఈ దేశానికి ఇటువంటి రాజ్య స్థాపన ఎంతో వైపరీత్యంగా పరిగణిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యాంగంలో పేర్కొన్న సౌభ్రాతృత్వం, సమానత్వం, ఐక్యత ప్రాథమిక సూత్రాలను ఆర్ఎస్ఎస్ ఎన్నడూ అంగీకరించలేదని ఆయన గుర్తు చేశారు. దేశ అత్యున్నత చట్టసభైన పార్లమెంటు సక్రమంగా పనిచేయకపోతే ప్రజాస్వామ్యం మనుగడ సాధించలేదని రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొనబడిందన్నారు. దేశంలో మతోన్మాద పార్టీలు, కార్పొరేట్ శక్తుల మధ్య సంబంధాలు బలంగా ఏర్పడ్డాయని, విశాఖ ఉక్కు కర్మాగారంతో సహా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్లకు అప్పచెప్పడమే ఇందుకు నిదర్శనమన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు అనంతరం, ఇక పశ్చిమ బెంగాల్ వంతు అంటూ ప్రధాని మోడీ ప్రకటించడాన్ని ఆయన తప్పుపట్టారు. బెంగాల్ ఒక సునిసితమైన రాష్ట్రం అన్నారు. 2026లో తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్లో ఎన్నికలు జరగనుండగా, ఆ రాష్ట్రాల్లో కూడా పాగా వేసేందుకు ఇప్పటి నుండే కుటిల ప్రయత్నాలు ప్రారంభమయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగ, ప్రజాస్వామ్య రక్షణకు లౌకిక, వామపక్ష, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ ప్రెస్క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ నగర యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు, ఐజేయూ సభ్యులు షేక్ బాబు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు పాల్గొన్నారు.



# కార్మికులను సిఎం బెదిరించడం తగదు

విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: కార్మికులపై పిడి యాక్టు ఉపయోగిస్తామంటూ విశాఖ ఉక్కు కార్మికులను బెదిరించే ధోరణితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వాఖ్యలను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. కార్మికులను ముఖ్యమంత్రి బెదిరించడం తగదు అని పేర్కొంది. అవాస్తవాలు, అర్థ సత్యాలతో ప్రజలను తప్పు దారి పట్టించడం ముఖ్యమంత్రికి తగదు అని చెప్పారు. కార్మికుల వేతనాలను ఉత్పత్తితో ముడి పెడుతూ ఉక్కు యాజమాన్యం తాజాగా సర్క్యులర్ జారీ చేయడం మరింత అనిశ్చితికి గురి చేస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలు, గనులు లేకపోవడం, ఇతర పాలనాపరమైన కారణాల వల్ల నష్టాలు వస్తుంటే అందుకు నెపం కార్మికులపై నెట్టడం దారుణమన్నారు. దేశ దేశాలు తిరిగి పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయల రాయితీలిస్తామని ఎర్రతివాచీ పరిచిన ముఖ్యమంత్రి రేయింబవళ్ళు శ్రమ చేసే కార్మికులను పి.డి.యాక్టు పెట్టి జైళ్లలో వేస్తామనడం ఈ ప్రభుత్వం ఎవరి పక్షమో స్పష్టం చేస్తోందన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ రక్షణ కోసం కార్మికులు పోరాడుతుంటే వారికి మద్దతు ఇవ్వకపోగా నిందించడం అన్యాయమని ధ్వజమెత్తారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమన్వయంతో పనిచేయాలి



విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచించారు. తాడిగడపలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డ. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ కె.సత్యవతి, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్, జెడి అమృత్, కెబిఎన్ఎస్ లత, డిసిపి చంద్రబోస్, హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, హౌసింగ్ అధికారులు, కూటమి కార్పొరేటర్లు మరుపిళ్ళ రాజేష్, మహాదేవు అప్పాజీరావు, బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ, అర్షద్, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) మైలవరపు మాధురి లావణ్యలతో కలిసి సమీక్ష నిర్వహించారు. పశ్చిమలో ప్రధాన సమస్యలైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, తదితర అభివృద్ధి పనులు, చేపట్టనున్న, ప్రారంభించవలసిన పనులను గురించి కార్పొరేటర్లను, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. టిడ్కో ఇళ్లకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తి అయిన, అసంపూర్తిగా ఉన్న, చేపట్టవలసిన ఇళ్లను గురించి వివరాలను అందజేయాలని కోరారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి సమన్వయంతో పని చేయాలన్నారు. ఇద్దరూ కలిసి పనిచేయడం వలన సమస్యలు పరిష్కారం అవుతాయని, అభివృద్ధి పనులు సకాలంలో పూర్తవుతాయన్నారు. పశ్చిమ నియోజకవర్గాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దడం తన లక్ష్యమన్నారు. కార్పొరేటర్లు, అధికారులు తక్షణమే చేపట్టవలసిన అవసరాలు, సమస్యలను ఎమ్మెల్యేకు వివరించగా సమస్యలపై చర్యలను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో టీడీపీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు, అత్తలూరి పెద బాబు, రిటైర్డ్ ఎస్ఈ అర్నిపల్లి ఉదయ్కుమార్, రిటైర్డ్ ఈఈ నారాయణమూర్తి, సిఎల్టిసి సమత, డిఇ పురుషోత్తం, సిడిఓ శ్రీకాంత్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



# మల్లంపేటలో నల్లచెరువుపొర్లు కట్టు విధ్వంసం

### ఎర్రమట్టితో బూడిద పాల్జేస్తారని రైతులు ఆగ్రహం

రౌతులపూడి, నవంబరు 16 ప్రభాతవార్త: రౌతులపూడి మండలంలోని మల్లంపేటలో నల్లచెరువు నీరుపారుదలకి నిర్మించిన పొర్లు కట్టును లాటరైట్ రవాణాకు చెందిన ప్రతినిధులు రెండు భారీ యంత్రాలతో గ్రామస్తులకు తెలియపరచకుండా ఆదివారం విధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు, ఆయకట్టు రైతులు తరలి వెళ్లి ఆయా ప్రతినిధులను నిలదీశారు. ఎందుకిలా చేస్తున్నారని ప్రశ్నించారు. తూరలు వేసి రోడ్లు లెవెల్ చేస్తామని వారనడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్రాంత క్వారీ యజమాని చేస్తానంటే మా పంటలు ముంపుకు గురై, నష్టం కలుగుతుందని చెప్పడంతో అప్పట్లో ఆపేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో లేటరైట్ క్వారీలు లేనప్పటికి ఎక్కడో ఉన్న భమిడికలొద్దు నుండి తరలించే లేటరైట్ కోసం తూరలువేసి మీరు రోడ్డు నిర్మించుకుంటారా? మీ వ్యాపారాల కోసం మా పొలాలని ముంచేస్తారా అని రైతులు ప్రశ్నించారు. ఎర్రమట్టితో మా గ్రామాన్ని బూడిద పాలు చేస్తారా? గ్రామ అభివృద్ధికి అధికారులు సహకరించకపోయినా, మీ వ్యాపారాలకు అధికారులు వత్తాసు పలకడంతో ఇష్టారాజ్యం అయిపోతుందని వారు వాపోయారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులు స్పందించాలని వారు కోరారు.

### ప్రతిభావంతులైన విద్యార్థులకు

# రూ.25 లక్షల ఉపకార వేతనాలు

### కమ్మ కల్యాణ మండపం

విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత ఇచ్చేందుకు వచ్చే సంవత్సరం నుంచి కమ్మ కళ్యాణ మండపం ద్వార దాతల సహకారంతో రూ.25 లక్షలు వరకు స్కాలర్ షిప్ల రూపంలో అందజేయడం జరుగుతుందని కమ్మ కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షుడు మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు తెలిపారు. ఆదివారం నందిగామలోని కమ్మ కళ్యాణ మండపంలో కార్తీక వనసమరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు రూ.12 లక్షల స్కాలర్ షిప్లను అందజేశారు. అదే విధంగా తల్లిదండ్రులను కోల్పోయి సరైన అదరణ లేని ఆరుగురు విద్యార్థులను గుర్తించగా వారిలో ముగ్గురిని తాను దత్తత తీసుకుంటున్నట్లు వేదిక పై నుంచి వసంత కృష్ణ ప్రసాదు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు నెట్టెం రఘురాం, అప్కాబ్ మాజీ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, తన్నీరు నాగేశ్వరరావు, బోద్దులూరి రామారావు, కమ్మ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో బాలికపై అత్యాచారం

### బాధితురాలి తల్లి ఫిర్యాదు

### పోక్సో కేసు నమోదు

విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: మైనర్ బాలికను ప్రేమ పేరుతో నమ్మించి గర్భవతిని చేసి, అనంతరం ముఖం చాటేసాడో యువకుడు, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండల కేంద్రం లోని ఓ కాలనీలో నివాసము ఉంటున్న ఒక యువకుడు అదే కాలనీకి చెందిన 15 ఏళ్ళ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. క్రమంగా ఆమెను ప్రేమిస్తున్నానంటూ దగ్గరయ్యాడు, బాలిక గర్భం దాల్చడంతో కన్పించకుండా పోయాడు. బాలిక శరీరంలో మార్పులు గమనించిన ఆమె తల్లి విషయం తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై పోక్సో చట్ట పరిధిలో కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు కంచికచర్ల ఎస్ఐ విశ్వనాధం తెలిపారు.

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా పూజలు



ఇంద్రకీలాద్రి, నవంబర్ 16 ప్రభాతవార్త: దుర్గమ్మ వారి ఆలయంలో ఆదివారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. చతుర్వేద స్వస్తి, పంచహారతులు, మహా నివేదనలు గావించారు. సహస్ర దీప కాంతులతో శ్రీ స్వామి అమ్మ వార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు. దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన వనమ రవికుమార్ వారి కుటుంబసభ్యులు ఆదివారం నిత్యాన్నదానానికి రు.1,00,116ల విరాళమందించారు. అలాగే శ్రీకాకుళంకు చెందిన ఎం ప్రభాకర్ దంపతులు, రు.1,00,116ల విరాళాన్ని వారి పిల్లలు చిరంజీవి, జోషిమా జయశ్రీ, శ్రీక జయశ్రీల పేరిట అందించారు. హైదరాబాద్కు చెందిన పట్టపు భగవత్ ప్రసాద్, చంద్రావతి, వారి కుటుంబసభ్యులతో కలిసి రు.1,00,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండి తులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మ వారిని ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ దంపతులు దర్శించుకున్నారు.

**దుర్గమ్మవారి ఆలయంలో సూర్యఉపాసన**

ఆదివారం సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో సూర్య ఉపాసన సేవను నిర్వహించారు. దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం ఇఓ వికె శీనా నాయక్ టోల్గేట్, మరియు టికెట్ కౌంటరును పరిశీలించారు. ఇఓతో పాటు ఎఇఓ గంగాధర్ పాల్గొన్నారు.

17-11pg10exM.qxd:17-11pg10exM.qxd 1/1/02 6:24 AM Page 1





## వరల్డ్ బాక్సింగ్ కప్.. సెమీస్‌కు మినాక్షి, ప్రీతి, అంకుష్, నరేందర్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్-2025లో క్వార్టర్ ఫైనల్ పోటీలలో నలుగురు భారత్ బాక్సర్లు విజయం సాధించారు. గ్రేటర్ నోయిడాలో ఆదివారం జరిగిన ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో నలుగురు అథ్లెట్లు మీనాక్షి హుడా, ప్రీతి, అంకుష్ ఫంగల్, నరేందర్ బర్వాల్‌లు ఘనంగా ఆరంభించి సెమీఫైనల్‌కు చేరుకున్నారు. మహిళల 48 కిలోల క్వార్టర్ ఫైనల్స్‌లో కజకిస్తాన్‌కు చెందిన అక్బోటా బోలాట్‌పై ఏకగ్రీవ విజయంతో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ మినాక్షి రోజును ప్రారంభించింది. ఆమె తర్వాత, ప్రీతి పవార్ (54 కిలోలు) కూడా పారిస్ ఒలింపిక్స్ తర్వాత తన మొదటి ప్రధాన పోటీలో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నిగినా ఉక్తమోవాను ఓడించడం ద్వారా అద్భుతమైన అరంగేట్రం చేసింది. ఈ రెండు విజయాలు మహిళల బాక్సింగ్‌లోని పది వెయిట్ విభాగాలలోనూ భారత్‌కు పతకాలు ఖాయం అయ్యాయి. ఇక భారత పురుష బాక్సర్లు అంకుష్ (80 కిలోలు), నరేందర్ (90+కిలోలు) ఇద్దరూ తమ మ్యాచ్‌లను ఏకగ్రీవంగా గెలిచి సెమీ ఫైనల్‌కు చేరుకున్నారు.

# టార్గెట్ 2026

## స్టార్ ప్లేయర్లకు చెక్

## సన్‌రైజర్స్ హైదరాబాద్ మాస్టర్ స్కెచ్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2026 సీజన్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ సిద్ధమైంది. 2016 ఛాంపియన్‌గా నిలిచిన సన్‌రైజర్స్ 2024 రన్నరప్‌గా నిలిచింది. డేంజరస్ బ్యాటింగ్‌తో దడదడలాడించిన హైదరాబాద్ జట్టు ప్రతీ మ్యాచ్‌నూ కొత్త శిఖరాలకు చేర్చింది. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని జట్టు గత సీజన్‌లో దారుణమైన ప్రదర్శనతో ఫ్యాన్స్‌ను తీవ్రంగా నిరాశపరిచింది. సన్‌రైజర్స్ ఆడిన 14 ఆటల్లో కేవలం ఆరు మాత్రమే గెలిచి పట్టికలో ఆరవ స్థానంలో నిలిచింది. మొదటి 10 ఆటల్లో కేవలం మూడు విజయాలతో పూర్తిగా తేలిపోయింది. అయితే, ఆ తర్వాత నాలుగు మ్యాచ్‌లలో మూడు విజయాలతో తిరిగి వచ్చినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దీంతో ఆ సీజన్‌లో కోల్పోయిన వైభవాన్ని 2026లో తిరిగి పొందాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కొంతమంది ప్లేయర్లను ఆ ఫ్రాంచైజీ రిలీజ్ చేసి ఐపీఎల్ 2026 సీజన్‌కు సన్‌రైజర్స్ టీమ్‌ను ప్రకటించింది. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని హైదరాబాద్ స్టార్ ప్లేయర్లను మరోసారి రిటైన్ చేసుకుంది. సన్‌రైజర్స్ బ్యాటింగ్‌కు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ మరోసారి కీలకం కానున్నారు. ఈ సీజన్‌లో ట్రావిస్ హెడ్ 13 మ్యాచ్‌ల్లో 162.61 స్ట్రైక్ రేట్‌తో 374 పరుగులు చేయగా, అభిషేక్ శర్మ 14 మ్యాచ్‌ల్లో 33.77 సగటు, 193.39 స్ట్రైక్ రేట్‌తో 439 రన్స్ చేశాడు. మహ్మద్ షమీని రిలీజ్ చేసి సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో రూ.10 కోట్లు మిగిలించుకుంది. షమి ఆడిన 9 మ్యాచ్‌ల్లో కేవలం 6 వికెట్లు మాత్రమే తీశాడు. ఎకానమీ కూడా 11.23 బాగా ఎక్కువగానే ఉంది. అయితే అంతే ధర చెల్లించి షమీని గుజరాత్ టైటాన్ ట్రేడ్ చేసుకుంది. స్టార్ స్పిన్నర్లు ఆడమ్ జంపా, రాహుల్ చాహర్‌లను హైదరాబాద్ విడుదల చేసింది. వీరితోపాటు వియాన్ ముల్డర్, అభినవ్ మనోహార్, అథర్వ టైడే, సచిన్ బేబీ, సిమర్‌జీత్ సింగ్‌లను కూడా రిలీజ్ చేసింది. దీంతో సన్‌రైజర్స్ పర్స్‌లో మొత్తం రూ.25.5 కోట్లు మిగిలాయి. డిసెంబర్‌లో జరగనున్న మినీ వేలంలో ఎవరిని దక్కించుకుంటుందో చూడాలి. మొత్తానికి మినీ వేలానికి ముందు కావ్య మారన్ మాస్టర్ స్కెచ్‌తో రిటెన్షన్ జాబితాను రూపొందించినట్లు తెలుస్తోంది. రిటైన్, వేలానికి వదిలేసిన తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌లో పాట్ కమిన్స్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షల్ పటేల్, అనికేత్ వర్మ, ఆర్.స్మరన్, హర్ష్ దూబే, కమిందు మెండిస్, బ్రైడన్ కార్సే, జయదేవ్ ఉనద్కత్, జిషాన్ అన్సద్కత్, జిషాన్ మలింగస్ ఉన్నారు.



## ధనుష్‌కు రైఫిల్ టైటిల్

### మహిత్, కోమల్‌కు రజత, కాంస్యం

**న్యూఢిల్లీ:** టోక్యో డెఫ్లింపిక్స్-2025 పురుషుల, మహిళల ఎయిర్ రైఫిల్ ఫైనల్స్‌లో భారత్ రెండు పతకాలు సాధించింది. ప్రపంచ రికార్డుతో ధనుష్ శ్రీకాంత్ ఎయిర్ రైఫిల్ టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు. మహిళల విభాగంలో ఒక రజతం, ఒక కాస్యం లభించాయి. జపాన్‌లోని టోక్యోలో ఆదివారం జరిగిన డెఫ్లింపిక్స్‌లో షూటర్ ధనుష్ శ్రీకాంత్ ప్రపంచ రికార్డుతో ఎయిర్ రైఫిల్ బంగారు పతకాన్ని గెలుచుకోవడం ద్వారా భారతదేశానికి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. ఫైనల్‌లో 252.2 స్కోరుతో మొహమ్మద్ వానియా (250.1)ను ఓడించాడు. ధనుష్, వానియా కూడా అర్హత రౌండ్‌లో మొదటి, రెండవ స్థానాల్లో నిలిచారు. చివరకు ఫైనల్లో ధనుష్ విజయం సాధించి టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఇక మహిళల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో భారత్ షూటర్లు మహిత్ సంధు, కోమల్ వాగ్మారే రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. దీంతో మహిత్, కోమల్ భారత్ మొట్టమొదటి మహిళా ఎయిర్ రైఫిల్ పతక విజేతలుగా నిలిచారు. కాగా కాంస్య పతక పోరులో సాక్షిబన్సోడే ఓడిపోయింది. ఇక ఇతర క్రీడలైన బ్యాడ్మింటన్, జూడోలో కొన్ని పతక ఈవెంట్‌లతో ప్రారంభమైంది. జూడోలో సాక్షి బన్సోడే కిర్గిజ్స్తాన్‌కు చెందిన ఐగెరిమ్ డానియారోవాపై గెలుపొంది సెమీఫైనల్‌కు చేరుకుంది. అయితే తదుపరి టర్కియేకు చెందిన బుసే టిరాస్ చేతిలో ఓటమిచవిచూసింది. మహిళల 57 కిలోల విభాగంలో దక్షిణ కొరియాకు చెందిన యుంజి సియోతో జరిగిన కాంస్య పోటీలో ఆమె మరో కఠినమైన ఓటమిని చవిచూసింది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో నిరాశపరచిన భారత షూటర్లు



**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ షూటర్లు నిరాశపరిచారు. ఈజిప్టు లోని కైరోలోని ఒలింపిక్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ ఈవెంట్‌లో భారత షూటర్లు పతకాలు సాధించలేకపోయారు. ఒలింపియన్ గుర్‌ప్రీత్ సింగ్ తొమ్మిదవ స్థానంలో నిలిచాడు. చైనాకు చెందిన యావో క్వియాన్‌క్సన్ తన అద్భుతమైన పరుగును కొనసాగించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ స్వర్ణం, 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లో రజతంతో పాటు తన మూడవ వ్యక్తిగత స్వర్ణ పతకాన్ని సాధించింది. పురుషుల విభాగంలో స్విట్జర్లాండ్‌కు చెందిన అడ్రియన్ షాబ్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు. పతకాల పట్టికలో చైనా, దక్షి ణ కొరియా తర్వాత భారత్ 3 స్వర్ణాలు, 5 రజతాలు, 4 కాంస్య పతకా లతో మూడవ స్థానంలో కొనసాగింది. చైనా 12 స్వర్ణాలు, 7 రజతాలు, 2 కాంస్యలు, కొరియా 7 స్వర్ణాలు, 3 రజతాలు, 1 కాంస్యం సాధించింది. ఇక పురుషుల ఈవెంట్‌లో గుర్ప్రీత్ సింగ్ మొత్తం 571-14 స్కోరుతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. పోటీలో పాల్గొన్న ఇతర షూటర్లు ఉదయవీర్ సిద్ధు, రాజ్‌కన్వర్ సింగ్ సంధు వరుసగా 561-9, 559-6 స్కోరుతో 23, 24వ స్థానంలో నిలిచారు. మహిళల విభాగంలో, పరిషా గుప్తా 556-11 స్కోరుతో భారత షూటర్లలో అత్యధికంగా 10వ స్థానంలో నిలిచింది. శిఖా చౌదరి 555-11 స్కోరుతో 12వ స్థానంలో నిలవగా, అగం గ్రేవాల్ 547-9 స్కోరుతో 19వ స్థానంలో నిలిచింది.



## గెలిచే మ్యాచ్‌లో ఓడిన భారత్

### సౌతాఫ్రికా 30 రన్స్ తేడాతో విక్టరీ

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌ను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో సౌతాఫ్రికా 30 రన్స్ తేడాతో టీమిండియాను చిత్తు చేసింది. 124 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 93 పరుగులకు ఆలౌటైంది. వాషింగ్టన్ సుందర్(31) టాప్ స్కోరర్‌గా నిలవగా, మిగిలిన వారు దారుణంగా విఫలమయ్యారు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(0), కేఎల్ రాహుల్(1), ధ్రువ్ జురెల్(13), రిషభ్ పంత్(2), రవీంద్ర జడేజా(18), కుల్దీప్ యాదవ్ (1నాటౌట్), మహమ్మద్ సిరాజ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. చివర్లో అక్షర్ పటేల్ 26తో సరిపెట్టాడు. సౌతాఫ్రికా సిమన్ హర్మర్, మార్కో జాన్సన్, కేశవ్ మహరాజ్ రెండేసి, ఎయిడెన్ మార్క్‌రమ్ ఒక వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సఫరీల తొలి ఇన్నింగ్స్‌లో 159 రన్స్‌కు ఆలౌటైంది. ఎయిడెన్ మార్క్‌రమ్ 31, వియాన్‌మల్డర్ 24 తో టాప్ స్కోరర్లుగానిలిచారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 5 వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించగా, సిరాజ్, కుల్దీప్ రెండేసి, అక్షర్ ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 189 పరుగులకుఆలౌటైంది. రాహుల్(39), సుందర్(29) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రిషభ్(27), జడేజా(27) కీలక ఇన్నింగ్స్ ఆడారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్(3/35), సిమన్ హర్మర్(4/30) భారత్ పతనాన్ని శాసించగా, కేశవ్ మహరాజ్, కోర్బిన్ బోష్ చెరో వికెట్ పడగొట్టారు. 30రన్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌతాఫ్రికా 153 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ టెంబా బవుమా(55 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేయగా, కార్బిన్ బోష్(25) అండగా నిలిచాడు. భారత బౌలర్లు జడేజా, కుల్దీప్, సిరాజ్ రెండేసి, బుమ్రా, అక్షర్ చెరో వికెట్ దక్కింది. దాంతో భారత్ ముందు 124 పరుగుల లక్ష్యం నమోదైంది. బవుమా, కార్బిన్ బోష్ 8వ వికెట్‌కు 44 పరుగులు జోడించారు. ఈ భాగస్వామ్యం మ్యాచ్‌ను సౌతాఫ్రికావైపు మలుపు తిప్పింది.

## ఎంక్యాష్ సేవలు నిలిపివేస్తున్న ఎస్‌బిఐ




**న్యూఢిల్లీ, నవంబరు 16:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్‌బ్యాంకు ఎంక్యాష్ సర్వీసులు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 30వ తేదీ తర్వాత అమలులోకి వస్తుంది. ఆన్‌లైన్ ఎస్‌బిఐ, యోనోలైట్ ద్వారా ఎంక్యాష్ సేవలువాడుకోలేరు. లబ్దిదారుని రిజిస్టరుచేయకుండా సొమ్ములు పంపిం చడం లేదా ఎంక్యాష్ లింక్‌ద్వారా ఆడబ్బును క్లెయిమ్‌చేసుకోడం వంటివి ఇకపై వీలుకాదు. ఇప్పటివరకూ నెట్‌బ్యాంకింగ్ కస్టమర్లు ఎవరికైనా సొమ్ము పంపించాలనుకుంటే ముందు బెనిఫిషియరీగా రిజిస్టరుచేసుకోవాల్సిన అవసరం ఉండేదికాదు. డబ్బు అందుకునే వ్యక్తి మొబైల్ నంబరు, మెయిల్ ఐడిని ఉపయోగించి సొమ్ములు పంపించేవారు. రిసీవర్ ఒక ఎస్ఎంఎస్‌లేదా మెయిల్‌రూపంలో ఎనిమిది అంకెల పాస్‌కోడ్ ఉండే సురక్షితమైన లింక్‌వచ్చేది. ఆ లింక్‌ద్వారా ఎస్‌బిఐ ఎంక్యాష్‌మొబైల్ యాప్‌ద్వారా ఏబ్యాంకు అకౌంట్‌లోఅయినా సొమ్మును క్లెయిమ్‌చేసుకునే అవకాశంఉండేది. ఇపుడు ఈ సేవలను నిలిపివేస్తోంది. ఎస్‌బిఐ ఇందుకోసం యుపిఐ,ఐఎంపిఎస్, నెఫ్ట్,ఆర్టీజీఎస్ వంటి మార్గాల్లో సొమ్ములు పంపించుకోవాలని డిమాండ్‌చేసింది. భీమ్‌ఎస్‌బిఐ పే యుపిఐ యాప్‌ను కూడా ఉపయోగించుకోవచ్చనిసూచించింది. బీమ్ ఎస్‌బిఐపే యాప్‌లోక లాగిన్ అయి పే అనే ఆప్షన్ ఎంచుకుని విపియె లేదా అకౌంట్‌నంబర్, ఐఎఫ్ఎస్‌సికోడ్ లేదా క్యూఆర్‌కోడ్‌వంటి ఒకపద్దతి ఎంపికచేసుకోవాలి. డబ్బుపంపించే ఖాతాను ఎంచుకుని యుపిఐ పిన్ నమోదుచేస్తే లావాదేవీ పూర్తవుతుంది. ఎంక్యాష్ ఆగిపోయినా కస్టమర్లు ఎలాంటిఇబ్బందుల్లేకుండా డిజిటల్ చెల్లింపులుచేయొచ్చు.



## జమ్ముకాశ్మీర్‌లో 2.95 లక్షల బినామీ ఖాతాలు

### అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.465.79 కోట్లు

**శ్రీనగర్, నవంబరు 16:** ఉగ్రపీడిత జమ్ము కాశ్మీర్‌లో బ్యాంకు ఖాతాలుకూడాఅనేకం బినామీ ఖాతాలున్నాయి. ఈ ఖాతాలు సుదీర్ఘకాలంగా అన్‌క్లెయిమ్డ్ ఖాతాలుగా పేరుకున్నాయి. వీటిలో ఉన్న మొత్తం సొమ్ము 465.79 కోట్లు ఎవ్వరూ తమవిగా క్లెయిమ్‌చేసుకోలేదని ఆర్‌బిఐ వెల్లడించింది. నిజమైన యజమానులను గుర్తించి వీలైనంత సత్వరమే ఈ మొత్తం తిరిగి ఇచ్చే ప్రక్రియను పూర్తిచేయాలని ఆర్‌బిఐ బ్యాంకులకు విజ్ఞప్తిచేసింది. జమ్ముజిల్లాలోమాత్రమే 2,94,676 బినామీ ఖాతాలు ఉంటే వీటిలో మొత్తం 197.27 కోట్లవరకూసొమ్ము జమ అయి ఉందని ఆర్‌బిఐ ప్రాంతీయ డైరెక్టర్ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు.

ఈ పథకం కింద బినామీ ఖాతాలను యాక్టివ్‌చేసినందుకు లేదా మొత్తం తిరిగి ఇచ్చినందుకు బ్యాంకులకు నిల్వల్లో 7.5 శాతంలేదా గరిష్టంగా రూ.25వేల వరకూ ప్రోత్సాహకాలు ఇస్తామని ఆజాద్ తెలిపారు. ఈస్కీం వచ్చే ఏడాది సెప్టెంబరు 30వరకూ అమలులో ఉంటుందని జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాలస్థాయి బ్యాంకర్ల కమిటీ అవగా హన, పరిష్కార శిబిరాలను నిర్వహించారు. ఇక్కడి ప్రజలకు వారి క్లెయిమ్‌చేయని బ్యాంకు ఖాతాలు గురించి సమాచారం కూడా అందిస్తు న్నట్లు ఆజాద్ తెలిపారు.

## రుణాలకు క్రెడిట్‌స్కోరు ఒక్కటే ప్రామాణికం కాదు!




**ముంబయి, నవంబరు 16:** రిటైల్ రుణాలు, ఆన్‌లైన్ రుణాలు తీసుకునే కస్టమర్లు సహజంగా క్రెడిట్ స్కోరు 750 లేదా అంతకంటే ఎక్కువ ఉన్నప్పటికీ రుణం లేదా క్రెడిట్ కార్డ్ దరఖాస్తులు తిరస్కరిస్తారు. ఎందుకంటే బ్యాంకులు స్కోరును మాత్రమే చూడవు, మొత్తం ఆర్థిక పరిస్థితి, ఉద్యోగ స్థిరత్వం, బాధ్యతల స్థాయిని కూడా పరిశీలిస్తాయి. క్రెడిట్ స్కోర్ అనేది గత చరిత్ర, గత రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని సూచిస్తుంది. అయితే క్రెడిట్ స్కోర్ ఆధారంగా మాత్రమే మొదటిసారి రుణగ్రహీతలను తిరస్కరించడం సముచితం కాదని ప్రభుత్వం,ఆర్‌బిఐ ఇప్పుడు స్పష్టం చేశాయి. కస్టమర్ మొత్తం ఆర్థిక సామర్థ్యాలు, సాధారణ ఆదాయం, ప్రస్తుత ఆర్థిక బాధ్యతలను అంచనా వేసిన తర్వాత మాత్రమే నిర్ణయం తీసుకోవాలని బ్యాంకులకు సూచించింది. రుణ మంజూరులో ఆదాయం, ఉద్యోగ స్థిరత్వం. తరచుగా ఉద్యోగాలు మారుస్తుంటే లేదా ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉంటే, బ్యాంకులు ప్రమాదకర కస్టమర్‌గా పరిగణించవచ్చు. ఒకే రంగంలో స్థిరంగా పనిచేయడం, నమ్మకమైన కంపెనీతో సంబంధం కలిగి ఉండటం అనుకూలంగా పనిచేస్తుంది. మీ ప్రస్తుత అప్పు బ్యాంకులకు కూడా ముఖ్యమైనది. మీ ఆదాయంలో 40నుంచి 50 శాతం కంటే ఎక్కువ ఇఎంఐ చెల్లింపుల కోసం ఖర్చు చేస్తే, బ్యాంకులు కొత్త రుణం ఇవ్వడానికి వెనుకాడతాయి. మరో ప్రధాన కారణం ఏమిటంటే ప్రజలు ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ లోన్లు లేదా క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటారు. దీని ఫలితంగా మీ క్రెడిట్ నివేదికలో బహుళ కఠినమైన విచారణలు కనిపిస్తాయి. బ్యాంకులు దీనిని ఆర్థిక ఒత్తిడికి సంకేతంగా భావిస్తాయి, ఇది దరఖాస్తు తిరస్కరించబడే అవకాశాలను పెంచుతుంది. అదనంగా మీరు దరఖాస్తు చేసుకుంటున్న బ్యాంకుతో మీ గత రికార్డు కూడా ముఖ్యమైనది. కొత్త నిబంధనల ప్రకారం మొదటిసారి రుణం తీసుకునేవారికి కనీస క్రెడిట్ స్కోర్ నిబంధన తొలగించబడింది. దీని అర్థం బ్యాంకులు ఇకపై కేవలం స్కోరు ఆధారంగా మాత్రమే రుణాలను తిరస్కరించలేవు. వారు కస్టమర్ ఆర్థిక బలం, రుణం తిరిగి చెల్లించే సామర్థం, ఉద్యోగ భద్రత వంటి ఇతర అంశాలను అంచనా వేస్తారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# గీతా సారాంశాన్ని తెలుసుకోవాలి

విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

వన్ టౌన్ రాజప్ప నాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా శ్రీ గీతా మౌఖిక పోటీలు నిర్వహించారు. నాలుగు విభాగాలుగా నిర్వహించిన శ్రీ గీతామౌఖిక పోటీలకు సుమారు 200 మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ గీత మౌఖిక పోటీలను సంస్థ అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు అనంతరం ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణ పరమాత్ముడు ప్రసాదించిన భగవద్గీతలో గల శ్లోకాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగి తప్పనిసరిగా గీత సారాంశాన్ని 10వ పేజీలో

# కార్తీక మాసం ఈశ్వరుడికి అత్యంత ఇష్టం

## కార్తీక వన సమారాధనలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు





(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఈశ్వరుడికి అత్యంత ఇష్టమైన మాసం కార్తీక మాసమని, ఈ నెలలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు, వ్రతాలు నిర్వహిస్తారని రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. గౌరీ శంకర దేవాంగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చెట్టుపల్లి రోడ్డు తోటలో జరిగిన కార్తీక వన సమారాధన మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నర్సీపట్నంలో ఈ-టీవీ, శివన్ ఫౌండేషన్ సహకారంతో మహిళలతో కలిసి కార్తీక దీపోత్సవాన్ని అత్యద్భుతంగా నిర్వహించామని గుర్తు చేశారు. శ్రీనివాసుడి 10వ పేజీలో

# అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలి

## వీఎంఆర్‌డిఏ, జీవీఎంసీ అధికారులను ఆదేశించిన రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

వీఎంఆర్‌డిఏ, జీవీఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలని రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ ఆదేశించారు. ఆదివారం వీఎంఆర్‌డిఏ సమావేశ మందిరంలో వీఎంఆర్‌డిఏ, జీవీఎంసీ చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి'పై జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సాంకేతిక విభాగపు పనితీరు సమీక్షించి.. పనులలో జాప్యం లేకుండా నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలన్నారు. గుత్తేదారులు సమయపాలన ఖచ్చితంగా పాటించాలన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరేందుకు అవసరమైన ముఖ్యమైన 7 బృహత్తర ప్రణాళిక 10వ పేజీలో



# వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు నాయుడు

## చంద్రబాబు తీరుపై ధ్వజమెత్తిన వైయస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు


10లో

# తెలుగులో అందరికి నమస్కారాలు చెప్పిన ఒడిసా సీఎం


## పాడేరు మొదకొండమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి -బిస్వా ముండా ఆశయాలతో యువత ముందుకు నడవాలి -ఒడిస్సా సీఎం మోహన్ చరణ్ మాఝి


10లో

# బీజేపీలో చేరిన దామా సుబ్బారావు

## కండువా కప్పి దామాతో పాటు ఉదయ్‌నాయుడు, సుమంత్ చౌదరిలను పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సత్యకుమార్ యాదవ్






10లో

# తనపై వచ్చిన వార్తలు అవాస్తవం

## ప్రజలకు సేవ చేయడం ఒకటే తనకు తెలుసు, తన వల్ల తన అధినేతకు పార్టీకి మచ్చ రానివ్వను : ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్


10లో

# మానవ తప్పిదంతోనే రోడ్డు ప్రమాదాలు

## ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు




(ప్రభాతవార్త-విశాఖపట్నం)

అత్యధిక రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదంతోనే జరుగుతున్నాయని ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు వివరించారు. బ్రహ్మకుమారిస్ ఈశ్వరి విశ్వవిద్యాలయం, రైల్వే న్యూ కాలనీ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రైల్వే న్యూకాలనీ శాఖ కార్యాలయంలో జరిగిన 'యునైటెడ్ 10వ పేజీలో

# పోలీసుల అదుపులో బంగ్లాదేశ్ మైనర్ బాలిక

## వివాహం కోసం ప్రియుడితో కలిసి భారత్‌కు వచ్చిన వైనం -తిరిగి వెళుతుండగా అనకాపల్లి పోలీసులకు సమాచారం -అన్నీ కోణాల్లో విచారిస్తున్న అనకాపల్లి పోలీసులు



10లో

# రామోజీరావుకి మంత్రి లోకేష్ ఘన నివాళి 10లో

# 'బ్రాండిక్స్' గ్రామీణ మహిళా సాధికారతకు ఒక 'ఆదర్శం' : కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

## ఉద్యోగినుల చిరునవ్వులే యాజమాన్యం శ్రద్ధకు నిదర్శనం: మంత్రి- ప్రపంచస్థాయి సాంకేతికత, ఆదర్శనీయ నిర్వహణపై కేంద్ర మంత్రి ప్రశంసలు -టారిఫ్‌ల సమస్యలపై వివరించిన దొరస్వామి ..పరిష్కారానికి కేంద్ర మంత్రి హామీ






10లో



## ఘనంగా లక్ష దీపోత్సవం

ఆనందపురం, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని గంభీరంలో హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో హరే కృష్ణ వైకుంఠం మందిరంలో నిర్వహిస్తున్న లక్ష దీపోత్సవం రెండవ రోజు అయిన ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ నిష్కించిన భక్త దాస ఆకాశ దీపం వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు. తులసి పూజను నిర్వహించి శ్రీ రాధా మధన మోహన్ విగ్రహాలకు నూతన అలంకరణతో దీప, దూప హారతిలనిచ్చారు. చిన్నారులు చేసిన కృష్ణ లీలలు నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. హరే కృష్ణ వైకుంఠం ప్రాంగణంలో భక్తులు దీపాలు వెలిగించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్తీక మాసంలో శ్రీకృష్ణభగవానుని ఆరాధన గురించి హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ నిష్కించిన భక్తదాస భక్తులకు వివరించారు.

## ఘనంగా శ్రీ సాయి బిల్వార్చన

అనందపురం, నవంబర్ 16, ప్రభాతవార్త:



ఆనందపురం మండలం బంటుపల్లి వారి కల్లాలు రోడ్డులో గల ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన శ్రీ సాయి బిల్వార్చన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హిమాలయ యోగి సంతు వేదానంద స్వామి పురోహితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులంతా భక్తిపూర్వకంగా నైవేద్యాలు సమర్పించారు.పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులకు స్వామి చేతుల మీదగా ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి తిరుమలేష్, షినగం అప్పలరాజు,శివ యోగి, శివప్రసాద్ మాస్టర్, దొంతల సత్యం, కర్రోతు సత్యం , వైజాగ్ శిష్య బృందం పాల్గొన్నారు.

## అఖిల భారత పద్మశాలి జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామికి సన్మానం



మధురవాడ, నవంబర్ 16, ప్రభాతవార్త

పద్మశాలీలు అన్ని రంగాలతో పాటు రాజకీయంగా ఎదగాలని, స్థానిక సంస్థల ఎన్నికల నుంచి చట్ట సభల వరకు అన్నింట్లో మన సత్తా చాటాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, జాతీయ ప్రధాన కార్యదర్శి వానపల్లి వెంకటరావు పిలుపునిచ్చారు. అదివారం మధురవాడ జిల్లా అధ్యక్షులు వానపల్లి ఈశ్వరరావు నివాసంలో పద్మశాలి ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలిలు అందరూ ఏకతాటి మీద రావాలని ఐక్యమత్యంతో ఉంటేనే రాజ్యాధికారం దక్కుతదని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీలకి అతీతంగా పద్మశాలిలను గెలిపించుకోవాలన్నారు. అనంతరం ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోయపాలెం టీడీపీ నేత వానపల్లి ముత్యాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వానపల్లి సత్య, కోశాధికారి నామాల అనేష్ కుమార్, గుదే వేణు, గిడుతూరి నాగరాజు, పసగడుగుల రమణ, కోసూరు మాధవ్, ఈమంది రాజు, అప్పారావు, గిడుతూరు బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో మెలిగి.. ఉన్నత చదువులు చదువుకొని ప్రయోజకులు కావాలి

### - ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విద్యార్థినిలు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత చదువులు చదువుకొని ప్రయోజకులు కావాలనీ ప్రిన్సిపల్ సెక్రెటరీ వి సత్యనారాయణ అన్నారు.. ఆదివారం ఆయన నగరంలోని సాగర్ నగర్‌లో గల ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహము సందర్శించారు. వసతి గృహ పరిసరాలను పరిశీలించారు. వసతి గృహము నందు స్టోర్ రూమ్, కిచెన్ రూమ్, లివింగ్ రూమ్స్ సందర్శించారు. మెనూ ఇంప్లిమెంటేషన్ చూసి సంతృప్తి చెందారు. వసతి గృహ విద్యార్థినులతో లీటర్సీ అయి వారికి గైడెన్స్ గురించి తెలియ చేసారు. యోగా వలన ప్రయోజనాలను వివరించి, ప్రతి రోజు యోగా చేస్తున్నందుకు విద్యార్థినులను మెచ్చుకున్నారు. డిడి బిసి వెల్ఫేర్ కె.రాజేశ్వరి, ఏబిసిడబ్ల్యు అర్జున్, ఆర్ కృష్ణారావు, గాజువాక ఏ బీడీ విహెచ్ వీ.రమణ, సాగర్ నగర్ వసతి గృహ సంక్షేమాధికారిణి ఎల్.శ్రీలత, పెందుర్తి వసతి గృహ సంక్షేమాధికారి టి.శివ పాల్గొన్నారు.

## తనపై వచ్చిన వార్తలు అవాస్తవం

విశాఖపట్నం, నవంబర్ 16 ప్రభాతవార్త

ఈ మధ్యకాలంలో తనపై అనేక ఆరోపణలు వస్తున్నాయని వాస్తవం కాదని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం పౌర గ్రంథాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ఎదుగుదలను చూసి ఒక వర్గం తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని తన వల్ల తన అధినేతకు కానీ పార్టీ కానీ ఎటువంటి మరక అంటకూడదని నిజం ప్రజలకు తెలిసేందుకే తాను మీడియా ముందుకు వచ్చాను అని తెలిపారు. తాను రాజకీయాలకు రాకముందు నుండి ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నానని అందువల్లే తనకు 50 వేల మెజార్టీతో ప్రజలు గెలిపించుకున్నారని తెలిపారు. తాను ఎప్పుడు ప్రజలకు రుణపడి ఉంటానని ఎటువంటి పరిస్థితుల్లో తనపై నమ్మకం పెట్టుకున్న వారికి అన్యాయం చేయనని తెలిపారు. కొంతమంది కావాలని కొన్ని పత్రికలను అడ్డం పెట్టుకొని తనపై అవాస్తవాలు ప్రచురిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపైనే తాను న్యాయం గానే పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గత 16 నెలలగా తాను ప్రజల్లోనే ఉంటూ ఎవరికైనా ఏ ఇబ్బంది ఉన్న వారి దగ్గర నుండి పిటిషన్ తీసుకొని సంబంధిత అధికారులకు పంపిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నానని ఆయన తెలిపారు. ఏమైనా భూమి వివరాలు ఉంటే కొన్ని కోర్టులో కూడా ఉంటాయి అటువంటివి ఏమైనా ఉంటే మీరు మీరు మాట్లాడుకొని ఒక మాట పైకి వచ్చి పెట్టుబాటు చేసుకోకోండని చెప్పాం తప్ప తాను ఎటువంటి భూవివాదాల్లో తల దూర్చనని చెప్పారు. తనతోపాటు తన అన్నను కూడా ఈ బురదలో దింపుతున్నారని ఆయన ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే సూచిస్తారని ఆయన చెప్పారు. ఈ విషయంపై తనకు చాలా బాధ కలిగిందని నాయకులపై ఆరోపణలు చేయడం సహజమేనని అని ఆ నాయకులకు అది ఎంతో బాధ కలిగిస్తుందని ఆయన చెప్పారు.

## మానవ తప్పిదంతోనే రోడ్డు ప్రమాదాలు

విశాఖపట్నం, నవంబర్ 16 ప్రభాతవార్త

నేషన్స్ వరల్డ్ డే ఆఫ్ రిమెంబర్స్ ఫర్ రోడ్డు (ట్రాఫిక్ విక్టిమ్స్) కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 80 నుంచి 85శాతం రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు మానవ తప్పిదాలే కారణమన్నారు. ప్రపంచంలో 1.3 మిలియన్ వరకు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. డాక్టర్ యశ్వంత్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం, అవేర్డరంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని, అవయవాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది యుఎన్ వరల్డ్ డే ఆఫ్ రి మెంబర్స్ నవంబర్ మూడవ ఆదివారం జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు, రవాణా శాఖ దుర్ఘటన జరిగే సమయంలో సహాయం చేసే వారిపై ఎలాంటి పోలీస్ కేసు లేకుండా వారికి ప్రభుత్వం తరఫున ప్రోత్సాహక పారితోషకం కూడా ఇస్తున్నట్లు వివరించారు. విశాఖపట్నం ప్రాంతాలలో జరిగే ఇటు వంటి దుర్ఘటనల్లో ఎంతోమంది మృతి చెందుతున్నారన్నారు. బ్రహ్మకుమారీలు, రవాణా శాఖకు సంబంధించినటువంటి అధికారులు ముందు ముందు సంయుక్తంగా నాగరికులను చైతన్యవంతం చేసే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బ్రహ్మకుమారీస్ రైల్వే న్యూ కాలనీ శాఖ ఇన్చార్జ్ బికే శశికళ అక్కయ్య మాట్లాడుతూ, బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో 21 శాఖలు వివిధ కార్యక్రమాలు చేస్తూ ఉంటాయని, అందులో ట్రావెల్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ వింగ్ టి టి డబ్ల్యు ముఖ్యంగా ఈ రోడ్డు దుర్ఘటన నియంత్రించడంలో నాగరికులను చైతన్యవంతులుగా చేసే కార్యక్రమాలు ఏదైనా అంతా చేస్తూ ఉంటారన్నారు. ఈ కార్యక్రమం లో బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ సభ్యులు సుమారు 60 మంది పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సముండా విగ్రహ ఆవిష్కరణ

పాడేరు నవంబర్16, ప్రభాతవార్త



ఒడిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాజీ చే పాడేరు మండలం చింతల వీధి గ్రామంలో బిర్సా ముండా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి, వైద్య మంత్రి సత్య కుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ దున్నుదొర, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన దామా సుబ్బారావు

ప్రభాతవార్త-విశాఖపట్నం

ఇటీవల వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకులు దామా సుబ్బారావు ఆదివారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరారు. బీజేపీ కార్యాలయంలో జరిగిన దామా సుబ్బారావుతో పాటు స్టీల్ ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఉదయ్‌నాయుడు, యువసేన దామా సుమంత్ చౌదరిలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ బీజేపీ కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించారు. సత్య కుమార్ యాదవ్ పార్టీలో చేరిన నేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పలువురు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. 11 సంవత్సరాలు బీజేపీ విజయ పరంపర మోగిస్తోందన్నారు. బీజేపీ విభిన్న సంస్కృతి కలిగిన పార్టీ అని పేర్కొన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకొనే పార్టీ కాదని వివరించారు. దేశం ప్రథమం పార్టీ తర్వాత .. జాతీయ భావం కలిగిన పార్టీ.. భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు. బీజేపీలో చేరిన దామా సుబ్బారావు మాట్లాడుతూ, బీజేపీలో చేరడం ఆనందంగా వుందన్నారు. దేశ, భద్రత, అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దేశానికి.. ప్రాంతానికి సేవ చేసే భాగ్యం కలుగుతుందని... బీజేపీలో చేరడం జరిగిందన్నారు. సామాన్య కార్యకర్తగా.. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని ఆయన వివరించారు. బీజేపీ నగర అధ్యక్షులు పరశురామ్, బీజేపీ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 'బ్రాండిక్స్' గ్రామీణ మహిళా సాధికారతకు ఒక 'ఆదర్శం'

విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి ముఖంపై కనిపించిన చిరునవ్వులో ..వారి కుటుంబాలు, పిల్లల సంక్షేమం పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ, కరుణ, సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల పురోగతికి బ్రాండిక్స్ వంటి పరిశ్రమలు అధిక సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ శనివారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర గనులు అండ్ భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఉన్నతాధికారులతో కలిసి బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీని సందర్శించారు. ఇక్కడ వివిధ వస్త్ర పరిశ్రమలలో దుస్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. తయారైన దుస్తులు ఏఏ దేశాలకు ఎగుమతి అవుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కర్మాగారంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. బ్రాండిక్స్ సంస్థ కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, అలాగే చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు.

### తక్కువ విద్యార్హతతో 20 వేల మందికి పైగా ఉపాధి

ఈ సందర్భంగా, బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి సంస్థ కార్యకలాపాలను మంత్రికి వివరించారు. గ్రామీణ మహిళలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, వస్త్రాల తయారీ మరియు ఎగుమతి విధానాలు, ఉద్యోగులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవా కార్యక్రమాలను గురించి వివరించారు. కేవలం ఏడో తరగతి వరకు చదువుకున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన సుమారు 20,000 మందికి పైగా మహిళలకు శిక్షణ ఇచ్చి, ఒకే చోట అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వాతావరణంలో ఉపాధి కల్పించినట్లు తెలిపారు.

### బ్రాండిక్స్ పనితీరును ప్రసంశలతో ముంచెత్తిన కేంద్ర మంత్రి

బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి మోహంలో కనిపించిన చిరునవ్వులో ..వారి కుటుంబాలు, పిల్లల పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ, కరుణ, సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. ఈ పరిశ్రమల్లో ఉత్పత్తులు ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో ఉన్నాయని అభినందించారు. బ్రాండిక్స్ సంస్థలో ఒకే చోట 20 వేల మందికి పైగా గ్రామీణ మహిళా ఉద్యోగులు ఉపాధి పొందుతూ, తమ కుటుంబాల అభివృద్ధిలో, సమాజ ప్రగతిలో భాగస్వాములు కావడం అభినందనీయం అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. తక్కువ విద్యార్హత కలిగిన నిరుపేద మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం, వారిని ప్రపంచ స్థాయి బ్రాండ్‌లకు వస్త్రాలను ఎగుమతి చేయడంలో భాగస్వాములను చేయడం ఆదర్శనీయం అని ఆయన పేర్కొన్నారు. వేలాది మంది ఉద్యోగులకు భోజన వసతి, వందలాది కెమెరాలు, సెక్యూరిటీతో కూడిన అత్యున్నత భద్రతా వ్యవస్థను పర్యవేక్షించడం కూడా ఆదర్శనీయమని ఆయన అభినందించారు. బ్రాండిక్స్ సంస్థలో నిరంతర పర్యవేక్షణ, పరిరక్షణతో పచ్చదనాన్ని కాపాడడం, పర్యావరణ హితమైన సాంకేతికతతో పరిశ్రమలను నిర్వహించడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. సంస్థలో సాంకేతికత వినియోగం, సమర్థవంతమైన నిర్వహణ వల్ల ఎటువంటి వివాదాలు లేకుండా, సంస్థ మరియు ఉద్యోగులూ సమానంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు, మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం కూడా ప్రశంసనీయం అని అన్నారు. గ్రామీణ మహిళలకు ఆసరాగా, అండగా నిలిచి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న బ్రాండిక్స్ యాజమాన్యం పనితీరు, దూరదృష్టి, సేవలు స్ఫూర్తిదాయకం అని ఆయన అభిప్రాయపడ్డారు.

### బ్రాండిక్స్ సంస్థకు ఆదుకునేందుకు కేంద్ర మంత్రి హామీ

ట్రంప్ అదనపు టారిఫ్‌ల కారణంగా బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి తమ సంస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు విన్నవించారు. రాష్ట్రంలోనే అతి పెద్ద వస్త్ర తయారీ పరిశ్రమ అయిన బ్రాండిక్స్ ఇండియా, తమ ఎగుమతుల్లో 80 శాతం అమెరికాపైనే ఆధారపడివుండటంతో, ఈ టారిఫ్‌ల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నట్లు దొరస్వామి తెలిపారు. వర్క్ ఆర్డర్‌లు లేకపోవడం వల్ల నష్టాలు తలెత్తుతున్నప్పటికీ, ఉద్యోగులను తొలగించకుండానే సంస్థను నిర్వహిస్తున్నామని, అయితే కొన్ని సందర్భాలలో ఉద్యోగులకు సెలవులు ఇవ్వాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం తరఫున వివిధ అంశాల్లో బ్రాండిక్స్ ఇండియా సంస్థకు సహకారం కావాలని దొరస్వామి కేంద్ర మంత్రిని కోరారు. సంస్థ దిగుమతి చేసుకున్న ముడి పదార్థాలపై మాత్రమే సుంకం విధిస్తూ, ఎస్‌ఈజెడ్‌ల నుండి దేశీయ విక్రయాలను గరిష్ఠంగా 49% వరకు అనుమతించాలని ఆయన కోరారు. అలాగే, ఎస్‌ఈజెడ్ యూనిట్లకు వర్తించే ఆర్వోఎస్సీటిఎల్ ప్రయోజనాలను తిరిగి 5% రేటుతో అమలు చేయాలని సూచించారు. ఇంకా, ఎస్‌ఈజెడ్ యూనిట్లు దేశీయ మార్కెట్ తయారీదారులకు సబ్‌కాంట్రాక్టింగ్ (ఉప-ఒప్పంద పనులు) చేయడానికి అనుమతించాలని, తద్వారా భారత మార్కెట్‌లో ఎస్‌ఈజెడ్‌ల సమగ్ర అనుసంధానం సులభతరం అవుతుందని దొరస్వామి వివరించారు. ఈ విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య, పరిశ్రమల శాఖ ఉన్నతాధికార్లు , బ్రాండిక్స్ ఇండియా జనరల్ మేనేజర్లు, అన్ని యూనిట్ల హెచ్.ఆర్ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం ఈశ్వరుడికి అత్యంత ఇష్టం

9వ పేజీతరువాయి ..

కల్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా నర్సీపట్నంలో దిగ్విజయంగా నిర్వహించినట్లు వివరించారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని ఉద్బోధించారు. పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. దేవాంగ సంఘం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. నర్సీపట్నం, ఛీడుగుమ్మల, చెట్టుపల్లి, రోలుగుంట ప్రాంతాలకు చెందిన దేవాంగ కుల సభ్యులు , కుటుంబ సమేతంగా ఈ వన సమారాధన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటపాటలతో కార్యక్రమం ఎంతో ఉల్లాసంగా, ఆహ్లాదకరంగా సాగింది. ఈ కార్యక్రమం విజయవంతంలో సంఘం అధ్యక్షులు వెన్న నెహ్రూ, ఉపాధ్యక్షులు బూడిది గంగబాబు, కార్యదర్శి జెట్టి శంకర్ రావు, సాంబ శివరావు, చందన ఉమమహేశ్వరరావు, కారుపర్తి సురేష్, టీడీపీ నాయకులు గజాల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలి

9వ పేజీతరువాయి ..

నిర్మాణ పనులు.. ఆ విమానాశ్రయము ప్రారంభించే సమయానికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బృహత్తర ప్రణాళిక రహదారుల నిర్మాణంలో అవరోధాలను అధిగమించి ముందుకు వెళ్లాలని సూచించారు. ఎంఐజీ లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పన పనులను కొన్ని డిసెంబర్ నెలాఖరుకి కొన్ని, మరికొన్ని 2026 ఫిబ్రవరి నెలాఖరుకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బృహత్తర ప్రణాళిక రివిజన్ నవంబర్ నెలాఖరుకు పూర్తిచేయాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని తద్వారా సంస్థకు ఆర్థిక పరిపుష్టి కలిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తవలసలో 120 ఎకరాలలో , శొంఠ్యాంలో 80 ఎకరాలలో థీమ్ బేస్డ్ సిటీస్ నిర్మాణం, ల్యాండ్ పూలింగ్, పీపీపీ ప్రాజెక్టుల స్థితిగతుల గురించి క్షుణ్ణంగా అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా వీఎంఆర్‌డిఏ ఆధ్వర్యంలో 50 అంతస్తుల ఐకానిక్ భవన నిర్మాణం త్వరలోనే చేపడతామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్‌డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ప్రణాళిక అధికారిని శిల్పా, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, జీవీఎంసీ ఉన్నతాధికారులు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## గీతా సారాంశాన్ని తెలుసుకోవాలి ..

9వ పేజీతరువాయి ..

తెలుసుకోవాలని అన్నారు. గత 50 సంవత్సరాలుగా శ్రీ గీతా ప్రచార సమితి చేపడుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను విచ్చేసిన వారందరికీ తెలిపారు. ఆధ్యాత్మిక భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, ఉపాధ్యక్షులు పి.జగన్ మోహన్‌రావు, కోశాధికారి జివిఆర్ ప్రసాద్ శ్రీ గీతా ప్రచార సమితి ప్రతినిధులు జి.లక్ష్మి నరసింహ, ఏ.రేవతి తదితరులు పాల్గొన్నారు. శ్రీ గీతా మౌఖిక పోటీలకు పరీక్షా అధికారిగా ఏ.మురళీధర్ వ్యవహరించగా న్యాయనిర్ణేతలుగా సంస్కృత పండితులు వ్యవహరించారు.

## ప్రయాణికులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించకుండా పనులు చేస్తున్న దువ్వాడ రైల్వే స్టేషన్ అధికారులు

అగనంపూడి, నవంబర్ 16, ప్రభాతవార్త



దువ్వాడ రైల్వే స్టేషన్ నాలుగో నెంబర్ ప్లాట్ ఫామ్ ప్రదీప్ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గం వద్ద దువ్వాడ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి కోసం అమృత్ భారత్ పథకం పనులు చేపట్టారు. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించకుండా చేపట్టిన ఈ పనులతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దువ్వాడ వద్ద సింహాద్రి ఎక్స్ప్రెస్ గుంటూరు నుండి విశాఖపట్నం సాయంత్రం నాలుగు గంటల 25 నిమిషాలకు చేరుకున్న ప్రయాణికులు పిల్లలు, సామాగ్రితో ఉన్న మహిళలు సహా ప్రయాణికులు కాంపౌండ్ వాల్‌పై నుండి దూకి బస్సుల కోసం, ఆటోల కోసం రోడ్డుకి చేరుకుంటున్నారు. ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ ముందు వరకు ఈ కూల్చివేత పనులు జరగడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పనుల వద్ద ఆర్పీఎఫ్ సిబ్బంది ఎవరూ కనిపించకపోవడంతో ఆటో డ్రైవర్లు సైతం లోపలికి ప్రవేశించడం తో ఆ ప్రాంతం రాద్దీగా మారింది. ప్రయాణికుల ఎంట్రీ ఎగ్జిట్‌కు ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపించాలని జెడ్ ఆర్ యు సి సి సభ్యులు కె ఈశ్వర్ విజ్ఞప్తి చేస్తున్నారు.

## పోలీసుల అదుపులో బంగ్లాదేశ్ మైనర్ బాలిక

(విశాఖ క్రైమ్/అనకాపల్లి - ప్రభాతవార్త)

ప్రేమించిన యువకుడితో భారత్‌కు వచ్చిన బంగ్లాదేశ్ మైనర్ బాలికను అనకాపల్లి పట్టణ పోలీసులు విచారిస్తున్నారు. కాకినాడ ప్రాంతానికి చెందిన యువకుడు, బంగ్లాదేశ్ కు చెందిన మైనర్ బాలిక ప్రేమించు కున్నారు. వివాహం చేసుకోవడానికి బాలిక భారత్‌కు వచ్చింది. ఇక్కడికి వచ్చాక వివాహం ఇష్టం లేకపోవడం తో తిరిగి స్వస్థలానికి వెళ్లాలని నిర్ణయించుకుంది. దీంతో బాలికను బంగ్లాదేశ్ లో దింపడానికి యువకుడు కాకినాడ నుంచి భువనేశ్వర్‌కి రైలులో వెళ్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు.. అనకాపల్లి వద్ద మైనర్ బాలిక, యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.. బంగ్లాదేశ్ మైనర్ బాలిక ప్రేమ పెళ్లి కోసమే బంగ్లాదేశ్ నుంచి ఇండియాకు వచ్చిందా..? లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణాల్లో అనకాపల్లి పోలీసులు విచారిస్తున్నారు... దీనిపై అనకాపల్లి పోలీసులను వివరణ అడుగగా బంగ్లాదేశ్ మైనర్ బాలిక విషయమై అన్ని కోణాల్లో విచారిస్తున్నామని తెలిపారు.. సమగ్ర విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని తెలిపారు.

## వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు నాయుడు

విశాఖపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త

ఎన్నికల ముందు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు అండగా ఉంటామని, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటైన తర్వాత ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటామని హామి ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు ఉత్తరాంధ్రా ప్రజలకు, ఉక్కు ఉద్యోగులకు వెన్నుపోటు పొడిచారని వైయస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు నాయుడు కేరాఫ్ అడ్రస్ అని.. కేవలం తన కుమారుడు రాజకీయ భవిష్యత్ కోసం ప్లాంట్ ప్రైవేటీకరణకు చంద్రబాబు సహకరిస్తున్నారని స్పష్టం చేశారు. ఇది ముమ్మాటికీ ఉత్తరాంధ్రాకు తీరని ద్రోహమని.. చంద్రబాబుపై ధ్వజమెత్తారు. విశాఖలో జరుగుతున్న పెట్టుబడుల సదస్సు అట్టర్ ప్లాప్ కావడంతో... చంద్రబాబు ఆ కోపాన్ని స్టీల్ ప్లాంట్ కార్మికులపై చూపిస్తున్నారని ఆక్షేపించారు. ఉత్తరాంధ్రాలో ఖరీదైన భూములను ఇప్పటికే తమ వారికి పప్పుబెల్లాల్లా కట్టబెట్టిన చంద్రబాబు కన్ను.. ఇప్పుడు లక్షల కోట్ల ఖరీదైన స్టీల్ ప్లాంట్ భూములపై పడిందని... అందుకే ప్రైవేటీకరణకు మద్దతిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా... వైయస్.జగన్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ పోరాటం చేస్తుందని కే కే రాజు స్పష్టం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

### కూటమి పెట్టుబడుల సదస్సు అట్టర్ ఫెయిల్...

కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విశాఖలో సీఐఐ సమ్మిట్ పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తున్నారు. మూడు నెలలుగా ఈ సమ్మిట్ లో వచ్చే పెట్టుబడులు గురించి, చంద్రబాబు సంపద సృష్టి గురించి, దేశ, విదేశాల్లో సైతం పర్యటించి ఆయన తనయుడు లోకేష్‌ని రాజకీయంగా పైకి లేపే ప్రయత్నం చేశారు. దీని కోసం మొంథా తుపాన్‌లో ప్రజల కష్టాలను సైతం పట్టించుకోలేదు. తుపాన్‌లు వస్తుంటాయి, పోతుంటాయి అదేమంత పెద్ద విషయం కాదన్న రీతిలో వ్యవహరించిన ప్రభుత్వ తీరును ప్రజలందరూ గమనించారు.

### లక్షల కోట్ల ఖరీదైన స్టీల్‌ప్లాంట్ భూములపై చంద్రబాబు కన్ను...

అదే విధంగా 2024 ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు విశాఖ ఉక్కుకు సంబంధించి మాట్లాడిన మాటలు అందరూ చూశారు. వాటన్నింటినీ మర్చిపోయి నిన్న స్టీల్ ప్లాంట్‌ను తెల్లఏనుగుతో పోల్చుతూ... ప్లాంట్ కార్మికులే నష్టాలకు కారణం అని మాట్లాడారు. ఒకవైపు ఆంధ్రుల ఆత్మాభిమానం, ఆంధ్రుల హక్కు, విశాఖ ఉక్కు అన్న నినాదంతో వేలాదిమంది రైతులు, వేలాది ఎకరాల భూములను ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం త్యాగం చేయడంతో పాటు, 32 మంది ప్రాణత్యాగాల ఫలితంగా విశాఖ ఉక్కును సాధించుకుంటే... ఇవాళ చంద్రబాబునాయుడు ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తన కొడుకు రాజకీయ భవిష్యత్తు కోసం ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు.

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలేమయ్యాయి..

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో పాటు కూటమి నేతలను సూటిగా ఒక్కటే ప్రశ్నిస్తున్నాం. ఎన్నికల్లో మీరు చెప్పిన మాటలేంటి? పచ్చి అబద్దాలు, తియ్యని మాటలు చెప్పి.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కనీస చిత్తశుద్ధి లేకుండా, ఏకపక్షంగా స్వార్ధపూరిత రాజకీయాలకు మీ వైఖరే నిదర్శనం. విశాఖ ఉక్కుపై చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ తో పాటు కేంద్ర మంత్రి వర్గంలో ఉన్న రామ్మోహన్ నాయుడు విపరీతంగా ప్రగల్భాలు పలికారు. డబుల్ ఇంజన్ సర్కారు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ కు కేప్టివ్ మైన్స్ కేటాయిస్తామన్నారు. కేంద్రంలో ప్రధాని మోదీని ఒప్పించి... పూర్తిగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తాం.. ఆ మేరకు కేంద్రంలో ఒప్పందం చేసుకున్నామని మాట్లాడారు. కానీ ఇవాళ ఉత్తరాంధ్ర ప్రజలను పచ్చి మోసం చేస్తున్నారు. ఈప్రాంత ప్రజలను కూటమి నేతలు ఎంత చులకనగా చూస్తున్నారంటే.. జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశాఖపట్నంలో పార్టీ ప్లీనరీ సమావేశం పెట్టి.. పదే, పదే స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడకూడదు..

### మీ లొసుగులు కోసం రాజీ..

స్టీల్ ప్లాంట్ గురించి ఎన్నికల ముందు మీరు చెప్పినదేమిటి.. ఇవాళ మీరేం చెబుతున్నారని పాత్రికేయుల ప్రశ్నిస్తే మీకు బుద్ధుందా అని వారిపైనా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. పనిచేయకుండా పడుకుంటే ఎలా లాభాల్లోకి వస్తుందంటూ కార్మికుల మీద నోరు పారేసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ పాలన మరిచి మొద్దు నిద్రపోతుంది. అభివృద్ధి, సంక్షేమం, శాంతి భద్రతలను గాలికొదిలి... వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. పెట్టుబడుల పేరుతో మీరు ప్రజలను మోసం చేస్తున్నారు. సమన్వయ కర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

## తెలుగులో అందరికి నమస్కారాలు చెప్పిన ఒడిసా సీఎం

పాడేరు,నవంబర్16, ప్రభాతవార్త:



జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమంలో భాగంగా 150 వ బిర్సా ముండా జయంతి సందర్భంగా వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆధ్వర్యంలో ఒడిస్సా సీఎం మోహన్ చరణ్ మాజీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ముందుగా సభా ప్రాంగణం వద్ద ప్రదర్శించే జిసిసి, వందన్ వికాస్ స్టాల్స్ ను సందర్శించారు. అల్లూరి జిల్లా గిరిజనులతో కలసి గిరిజన నృత్యం చేసిన ఒడిసా సీఎం మోహన్ చరణ్ మూఝి. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒడిస్సా సీఎం మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ తెలుగులో ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. భగవాన్ బిర్సా ముండా..మన భూమి మన ప్రదేశం అనే నినాదంతో పోరాటం చేశారని కొని ఆడారు. అల్లూరి పార్వతీపురం నుంచి వచ్చిన పిటిజిలకు ధన్యావాదాలు. బిర్సా ముండా స్వాతంత్రయ సమరయోధులు మాత్రమేకాదు ఆధ్యాత్మిక వేత్త. ఆయన 25 ఏళ్ళు మాత్రమే జీవించారు.. కానీ పోరాట పటిమ గొప్పది. ప్రదాని మోదీ బిర్సా ముండాకి జాతీయ గౌరవం ఇచ్చారు. ఈ రోజు ఆదివాసీ గౌరవ దినోత్సవం జరుపుకుంటున్నాము. ఆదివాసీ బిడ్డ దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతిగా ఉన్నారు. ఒడిసా, ఛత్తీస్ ఘడ్లో గిరిజనులను సీఎం చేసినందుకు ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో గిరిజన తెగలు ఉన్నాయి. కొండదొర తెగవారు అటవీ జీవితం సమాజాన్నికి ఎన్నో ఉత్పతులు ఇస్తున్నారు. సవర తెగ వారు గిరిజన బాషను పరిరక్షసిస్తున్నారు. కొండ సవరాలు సమాజానికి మేలు చేస్తున్నారు. 28 లక్షల పిజిటిలకు విద్య వైద్య సేవలు ఇస్తున్నాము. 90 వేల ఇళ్లకు మంచి నీరు అందిస్తున్నాము. ఏపీ కూడా సవర, కొండ సవర గథ, తెగలకు ప్రభుత్వాలు మేలు చేస్తున్నాయి. ఏకలవ్య స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నారు. ఏడు కోట్ల ఆదివాసీ లకు ఆరోగ్య మేలు అందుతోంది. 1650 యువ గిరిజనులకు రుణాలు ఇచ్చారు. 415 బంధన్ వికాస స్కూల్ ఏపీ లో తర్ఫీదు ఇస్తున్నారు. 126 జిల్లాలో ఉండే నక్సల్ ప్రభావాన్ని 38 జిల్లాలకు తగ్గించాము. ఫలితంగా గిరిజనులకు ప్రశాంత జీవితం ఇవ్వగలిగాం. లంబసింగి ప్రాంతంలో మ్యూజియం ఏర్పాటు అవుతోంది. లోకల్ నుంచి గ్లోబల్ 195 స్టోర్‌లో గిరిజన ఉత్పతిలు ప్రమోట్ చేసాం. మోదీ ఆదివాసీ తెగలు స్వయం సమృద్ధి శక్తులు. గిరిజనులు మన దేశ గుండెకాయ లాంటి వారు.. బిర్సా ముండా హీరో మాత్రమే కాదు..భవిష్యత్‌కు దిక్సుచి.. అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ ఆత్మ గౌరవ సూచిక. వారి రంప ఉద్యమం మన్యం వీరుడుగా ప్రజల్లో నిలిచాడు. యువతకి ప్రేరణగా నిలిచారు. అరకు కాఫీ రుచి చూసాను. కోరాపుట్ కాఫీ కూడా అదే రుచి ఉంటాయి. పార్లమెంట్‌లో ఈ అరకు కోరాపుట్ కాఫీ స్టాల్ పెట్టారు. సత్య కుమార్ యాదవ్ రాష్ట్ర వైద్య శాఖామంత్రి కాలుష్యానికి దూరంగా ఉంటూ..ప్రకృతి ప్రేమికులు గిరిపుత్రులు. బిర్సా ముండా ఆశయాలను పుణికి పుచ్చుకున్నారు. స్వాతంత్ర పోరాటంలో ఎందరో అసువులుబాసారు కానీ కేవలం ఒక్క కుటుంబం మాత్రమే బయటకు తెచ్చుకున్నారు. దేశం కోసం పోరాటం చేసిన వారికి గౌరవం తెచ్చే ప్రయత్నం కేంద్రం చేస్తోంది గిరిజన సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. సంధ్యారాణి, రాష్ట్ర మంత్రి గిరిజనుడికి రాష్ట్ర ముఖ్య మంత్రిగా చేసిన ఘనత కూటమిది. ఎన్‌ఆర్‌జిఈఎస్‌లో నిధులు వస్తున్నాయి అంటే కేంద్రం సహకరిస్తోంది. పార్వతీపురం సాలూరు నియోజక వర్గాల్లో 21 గ్రామాల్లో సమస్యలున్నాయి. ఒడిసా రాష్ట్రం పరిష్కరించాలని కోరుతున్నాను. పివి ఎన్ మాధవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఒడిసా ముఖ్యమంత్రి పాడేరు రావడం ఆనందం. స్వాతంత్రయ సాధనలో ఎందరినో స్మరించుకున్నాము. గాం, గంటం దొర, లాంటి వారిని స్మరించుకున్నాం. గిరిజనుల అస్తిత్వం కోసం బిర్సా ముండా ప్రయత్నం చేసారు. 1/70 చట్టం, పిసా చట్టాలు రావడానికి బిర్సా ముండా పోరాటం వల్ల వచ్చాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు మన మీద పోరాటం చేస్తున్నారు. ఆంధ్ర వనవాసి కళ్యాణ్ సహకారంతో ప్రతి గ్రామంలో జనజాతీయ గౌరవ దివస్ నిర్వహిద్దాం. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జిసిసి చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్, వనవాసి కళ్యాణ్ ఆశ్రమం అధ్యక్షులు మటన్ సన్యాసినాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు, సర్పంచ్ మఠం శాంతకుమారి, ఎస్టీ కమిషన్ చైర్మన్ సోలాబుజ్జి రెడ్డి, పాలకొండ ఎమ్మెల్యే బిజెపి అధ్యక్షులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకి మంత్రి లోకేష్ ఘన నివాళి

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

తెలుగు వెలుగు రామోజీరావు జయంతి సందర్భంగా ఆయన సేవలు స్మరిస్తూ రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళులర్పించారు. క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో ఈనాడు గ్రూపు సంస్థలను అగ్రస్థానంలో నిలిపిన విలువల శిఖరం రామోజీరావు అని కొనియాడారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా తెలుగు సమాజానికి ఎనలేని సేవలు అందించిన మార్గదర్శి రామోజీరావు నిత్యస్ఫూర్తి అని పేర్కొన్నారు.

## 21న గ్రేటర్ కౌన్సిల్

### 90 అంశాలతో తొలి అజెండా -టేబుల్ అజెండాలో మరిన్ని అంశాలు

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ఈనెల 21న నిర్వహించనున్నారు. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆ రోజు ఉదయం 11 గంటలకు కౌన్సిల్ ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి గ్రేటర్ "మిషనర్ కేతన్గార్గ్ ఆధ్వర్యంలో ఇప్పటికే 90 అంశాలకు సంబంధించిన అజెండాను కార్యదర్శి విభాగం ప్రాథమికంగా తయారు చేసింది. అలాగే టేబుల్ అజెండాలో మరిన్ని అంశాలు పొందుపరిచే అవకాశం ఉంది. మార్చి 18 నాటికి ప్రస్తుత కౌన్సిల్ పదవీ కాలం ముగియనుంది. దీంతో ఈలోగా అవసరమైన అన్ని అనుమతులు, వార్డుల్లో అవసరమైన మౌళిక సదుపాయాలకు సంబంధించిన పనులకు ఈ అజెండాలో ప్రాధాన్యత ఇచ్చారు. అలాగే అత్యధికంగా ప్రభుత్వానికి, పర్యాటకానికి అవసరమైన భూ బదలాయింపులకు చోటు కల్పించారు. యాదవ భవన్కు 50సెంట్లు భూమి ప్రభుత్వం కేటాయించగా తదుపరి కౌన్సిల్ అనుమతి కోసం అజెండాలో ప్రవేశపెట్టారు. రూ.6 కోట్లతో సెంట్రల్ పార్కుకు తూర్పు, పశ్చిమ, దక్షిణ వైపు స్లోపులు నిర్మాణం, అలాగే వెండింగ్ మార్గెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేశారు. బాల్యం విద్య పునరుద్దరణకు, పాత బకాయిలు చెల్లింపుకు కౌన్సిల్ అనుమతి కోరారు. వార్డు నెంబర్ 86లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్, వార్డు 58లో హెచ్పీసీఎల్ సిఎస్ఆర్ నిధులతో గుల్లలపాలెం, రాంనగర్ వద్ద మెయిన్ కానాల్స్ పనులు చేపట్టేందుకు తీర్మానించారు. 8వ వార్డులో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ పనులు, అలాగే వార్డు నెంబర్ జోనీలో వేపగుంట . బిఆర్ఎస్ రోడ్డు టు జుత్తాడ, కెవి సబ్ స్టేషన్లుతో పాటు పలు - ప్రాంతాల్లో సెంట్రల్ మీడియన్ పనులు ఇంకా బిటి రోడ్డుల నిర్మాణంకు అంచనాలు తయారు చేశారు.

## విజయవంతంగా అపోలోలో ఐదు వేల కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలు

ఆరిలోవ, నవంబర్ 16, ప్రభాతవార్త

అపోలో హాస్పిటల్స్ గ్రూప్ భారత, దక్షిణ ఆసియా ఆరోగ్య సంరక్షణ చరిత్రలో మునుపెన్నడూ లేని ఒక గొప్ప విజయాన్ని ఘనంగా జరుపుకుంటోంది. అపోలో కాలేయ మార్పిడి కార్యక్రమం కింద ఐదు వేలు కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా, భారతదేశంలో ప్రత్యేకమైన మైలురాయిని చేరుకున్న మొదటి ఆసుపత్రి గ్రూప్‌గా అపోలో నిలిచిందని అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అసాధారణమైన ఘనత 25 సంవత్సరాలకు పైగా నిరంతరం సాగించిన క్లినికల్ ఆవిష్కరణలు, దయతో కూడిన సంరక్షణ, 50కి పైగా దేశాల నుండి వచ్చిన, తీవ్రమైన కాలేయ వ్యాధితో బాధపడుతున్న రోగులలో ఆశను నింపాలనే లక్ష్యం దిశగా తొలి అడుగు అని చెప్పుకోవచ్చు అన్నారు. అపోలో హాస్పిటల్స్ 1998 నవంబర్ 15న భారతదేశంలో మొదటి విజయవంతమైన పిల్లల కాలేయ మార్పిడిని నిర్వహించి చరిత్ర సృష్టించిందని, ఆసియా అంతటా కాలేయ సంరక్షణను పునర్నిర్వచించే ఒక గొప్ప వారసత్వానికి ఇది నాంది పలికిందన్నారు. ఇప్పుడు 5వేల కాలేయ మార్పిడి మైలురాయిని అధిగమించడం అనేది, ఆ దార్శనికతకు ఒక బలమైన నిదర్శనం అన్నారు. అంతేకాక, ఉద్వేగభరితమైన క్లినిషియన్లు, సిబ్బంది అలుపెరుగని కృషికి, స్ఫూర్తికి ఇది నిదర్శనం" అని పేర్కొన్నారు. రెండు దశాబ్దాలకు పైగా అపోలో కాలేయ మార్పిడి కార్యక్రమం ఏబీఓ-అనుకూలత లేని, సంయుక్త కాలేయ-మూత్రపిండాల మార్పిడి వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను నిర్వహించడంలో ముందుందన్నారు. ఈ కార్యక్రమం వయోజనులకే కాకుండా, కేవలం 4 నెలల వయస్సు, 3.5 కిలోల బరువున్న చిన్న పిల్లలైన శిశువులకు కూడా చికిత్స అందిస్తుంది అని చెప్పారు.

## 1970-72 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ కలయిక

### సుమారు 52 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో అంతులేని ఆనందంతో గడిపిన కుటుంబ సభ్యులు



మాధవధార, నవంబర్ 16, ప్రభాతవార్త

1970-72వ సంవత్సరం 10వ తరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు ఆదివారం పినగాడిలో కలుసుకున్నారు. సుమారు 52 సంవత్సరాల క్రితం ఒకే చోట చదువుకొని వేరు వేరు దేశాల్లో స్థిరపడి ఉండి అంతా ఒకచోట కలుసుకోవడంతో ఆనందంగా కుటుంబ సభ్యులతో గడిపారు.పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజులను గుర్తు చేసుకుంటూ, స్నేహితులతో కలిసి సంతోషంగా గడిపారు.చాలా సంవత్సరాల తర్వాత కలుసుకుని, పాత జ్ఞాపకాలను నెమరువేసుకొని,ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకోని,తమ చిన్ననాటి అల్లరిని గుర్తు చేసుకుని నవ్వుకొని,ఒకరి యోగక్షేమాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు.వీరందరూ కలిసి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు,పేద విద్యార్థులకు విద్య,పలు సేవా కార్యక్రమాలు చేసేందుకు నిర్ణయించుకున్నారు. వీరిలో ముఖ్యంగా మాధవధార ప్రాంతానికి చెందిన సనపల సత్యనారాయణ ఇప్పటికే చాలా సేవా కార్యక్రమాలు నిర్వహించారని, మాధవధార ప్రాంతంలో మాధవ స్వామి దేవాలయానికి 16లక్షల రూపాయలు వ్యయంతో స్వామివారి రథాన్ని ఏర్పాటు చేసారని, మాధవధార రామాలయంలో ఆలయంలో పలు సేవా కార్యక్రమాలు మాధవ యువజన సమాజం ఆడిటోరియం నిర్మాణ పనులలో ఆర్థిక సహాయం అందించడం,ఇలా విశాఖ జిల్లాలో కొన్ని సేవా కార్యక్రమాలు,ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తమ తోటి స్నేహితుడు సనపల సత్యనారాయణ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురు మన్ననలు పొందడం తమ మొత్తం స్నేహ బృందానికి చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. తోటి స్నేహితుడు సనపల సత్యనారాయణ ప్రోత్సాహంతో కలుసుకోవడం ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు అంతా కలిసి ఆట పాటలతో గడిపారు.ఎప్పుడో 52 ఏళ్ల క్రితం చదువుకున్న వారు సుదూర, విదేశాలలో స్థిరపడి ఉన్న ఉన్నా ఈ కార్యక్రమానికి హాజరై స్నేహానికి ఉన్న విలువను చాటుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఒకరినొకరు ఆత్మీయ అలింగనం చేసుకున్నారు.

## వేడుకగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

విశాఖపట్నం నవంబర్ 16 ప్రభాతవార్త



మాధవధార పరిధిలోగల కేవిఎస్ ర్ గ్రీన్ వ్యాలీ కమిటీ వారి ఆధ్వర్యంలో గ్రీన్ వ్యాలీ ప్రాంగణంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం సన్నిధి వద్దగల కళావేదికపై వేడుకగా 12వ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా మంగళ ధ్వని కోలాటంతో తిరువీధి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణోత్సవాన్ని శ్రీ వైఖానస ఆగమ సంప్రదాయంలో పి రంగనాథ ఆచార్యులు వారి బృందం మంగళధ్వనులు, అన్నమాచార్య సంకీర్తనలు, వేద మంత్రముల నడుమ అత్యంత వైభవంగా జరిపించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ కళ్యాణోత్సవానికి సంబంధించిన మధుర గట్టాలను చక్కగా వివరించారు. గ్రీన్ వ్యాలీలో నివసిస్తున్న వారందరూ కళ్యాణోత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక అనుభూతికి లోనైనారు. కెవిఎస్ఆర్ గ్రీన్ వ్యాలీ కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## అనంతపద్మనాభస్వామి ముంగిట దివ్వెల కొలువుకి ఏర్పాట్లు పూర్తి



పద్మనాభం, నవంబరు 16, ప్రభాతవార్త

సృష్టికే మూలపురుషుడైన అనంతపద్మనాభస్వామి కొండమెట్ల కోటి దీపోత్సవానికి ఆలయ ఈఓ.పి.ఎల్. ఎన్.రాజు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం కార్తీకమాసం చివర రోజు రానున్న కార్తీక బహుళ అమావాస్య నాడు ఈ దీపోత్సవం నిర్వహించడం పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ ప్రకారం ఈ నెల 19న ఈ దీపోత్సవం జరపడానికి పాలకులు, అధికారులు సన్నద్ధమయ్యారు. రాష్ట్రంలో ఏకైక పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న ఈ పద్మనాభంలో ఎక్కడలేని విధంగా ఒకర్గంలో విష్ణు, శివాలయాలు ఉన్నాయి. దీంతో ఈ దీపోత్సవానికి లక్షల సంఖ్యలో రానున్న భక్తులకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయడంలో అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే గోడ పత్రికలు, కరపత్రాలు ద్వారా ప్రచారం చేసారు. అలాగే ఉత్సవం నిర్వాహణ పై ఇటీవల ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పలు శాఖల అధికారులకు సూచనలు ఇచ్చారు. కొండ దిగువ నుండి పై వరకు ఉన్న 1285 మెట్లకు భక్తులు వెలిగించనున్న దీపాలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తుప్పలను తొలగించారు. అలాగే మెట్లకు, అనంతుని ఆలయానికి, కొండ దిగువన ఉన్న నారాయణేశ్వర, కుంతీమాధవస్వామి ఆలయాలకు రంగులు వేసి ముస్తాబు చేసారు. అలాగే ఎంపీపీ రాంబాబు ఆధ్వర్యంలో ఘాట్ రోడ్డు సుందరీకరణ పనులు పూర్తయ్యాయి. గత వారం రోజులు నుండి ఉత్సవం ఏర్పాట్లపై ఆయన అధికారులతో చర్చిస్తున్నారు. ఉత్సవానికి రానున్న భక్తుల వాహనాలకు పార్కింగ్ స్థలాను పోలీసులు ఎంపిక చేస్తున్నారు. ఉచిత బస్సులు వల్ల ఈ సంవత్సరం అనూహ్యంగా భక్తులు పెరిగే అవకాశం ఉండని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటీవల కాశీబుగ్గలో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

## గ్రంథాలయ ఉద్యమ చరిత్ర ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి

గాజువాక,నవంబర్ 16,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ లో జరిగిన సామాజిక ఉద్యమాల్లో గ్రంథాలయ ఉద్యమం అత్యంత ప్రముఖమైనదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోరుబిల్లి రాము అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆయన గ్రంథాలయ ఉద్యమంపై మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, కందుకూరి వీరేశలింగం, కొమర్రాజు లక్ష్మణరావు, గిడుగు రామ్మూర్తి పంతులు, ఎం.అనంత పద్మనాభం, గోరంట్ల వెంకటచలం మొదలైన వారు ఆంధ్రప్రదేశ్ లో గ్రంథాలయ ఉద్యమానికి ఎంతగానో శ్రమించారని అన్నారు. గ్రంథాలయాలను స్థాపించడం, పుస్తకాలను సేకరించడం, పుస్తక పఠనాన్ని ఆసక్తిని పెంచడం మొదలైన విషయాల్లో వారి కృషి గణనీయమైనదని, వారిని స్మరించుకోవడం మన కర్తవ్యం అని అన్నారు. గ్రంథాలయాధికారి వి. అరుణ్‌కుమార్ అధ్యక్షత వహించి గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న వారి జీవిత చరిత్రలను తెలియజేశారు. అనంతరం బాలలకు దేశభక్తి గేయాలలో పోటీలు నిర్వహించారు. తొలుత అంతా గ్రంథాలయ ఉద్యమానికి కృషి చేసిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, అంజలి ఘటించారు.

## ఘనంగా ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే

ఆరిలోవ, నవంబర్ 16, ప్రభాతవార్త



నెలలు నిండకుండానే జన్మించిన శిశువుల గురించి అవగాహన కల్పించేందుకు ఏటా నవంబర్ 17న ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం బీచ్ రోడ్ లో టూ. కే వాకథాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథి నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చీ, జండా ఊపి ప్రారంభించారు. సాయంత్రం ఈ కార్యక్రమం డాక్టర్ సాయి సునీల్ కిషోర్ నియోనాటాలజిస్ట్ ఆధ్వర్యంలో వి.ఎం.ఆర్.డి.ఏ చిల్డ్రన్ థియేటర్లో ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్. సాయి సునీల్ కిషోర్ నియోనాటాలజిస్ట్ సుమారు 8వేల కి పైగా మెచ్యూర్ శిశువులకు సేవలందించిన అనుభవం కలిగినవారు. సరైన సమయంలో సరైన హాస్పిటల్ కి మరియు సరైన వైద్యం అందిస్తే ఇటువంటి శిశువులని కాపాడవచ్చు దానికోసం మనం ముందే జాగ్రత్త పడాలి అని అన్నారు. సుమారు రెండు వందల కుటుంబాలు పాలుపంచుకున్నారు. డా.గరుడ రామ, డా.విద్యరమ, డా. గీతావదన, డా.రాధిక, డాక్టర్ లక్ష్మణ్ , డాక్టర్ విజయ్, డాక్టర్ మౌనిక, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలను ఎంతోగానో ఆకట్టుకున్నాయి.

## ఆదివాసీయుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా



గాజువాక,నవంబర్ 16,ప్రభాతవార్త:

ఆదివాసీయుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా అని గాజువాక బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర బీజేపీ మీడియా పెనలిస్ట్ కర్ణంరెడ్డి నరసింగరావు అన్నారు. పాడేరు గవర్నమెంట్ మెడికల్ కళాశాల కూడలిలో ఆదివారం గిరిజనుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా విగ్రహం ఆవిష్కరణ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరన్ మార్ఝి, అతిథులుగా రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ లు పాల్గొని వారి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు. పాల్గొన్న కర్ణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా జరిగిన ఈకార్యక్రమంలో పాల్గొనడంఅదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బ్రిటీష్ వారిని ఎదిరించి, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు అని అన్నారు. మండల అధ్యక్షులు రంగనాయకులు, నాగేశ్వరరావు, అశోక్, మనోహర్, కృష్ణారెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో ముమ్మరంగా సాగుతున్న వరిపంట కోతలు

పద్మనాభం, నవంబరు16, ప్రభాతవార్త



మండలంలో పలుగ్రామాలలో ఈ సంవత్సరం ఖరీఫ్ సీజనులో వేసిన వరిపంట కోతలు ప్రస్తుతం ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కరవడంతో మండలంలో ఇరవై రెండు గ్రామ పంచాయతీలలో ఉన్న రైతులు సుమారు 5600 ఎకరాలలో వరిపంట వేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.పంటపండినంత వరకు వర్షాలు అనుకూలించడంతో అనుకున్న దిగుబడులు వస్తాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇటీవల మొంతా తుఫాను వల్ల కొన్ని గ్రామాలలో అక్కడకక్కడ పంట దెబ్బతింది.తుఫాను వల్ల నేలకొరిగిన వరిపంటను కోతకోయడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. అలాగే ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా త్వరలో ఏర్పాటు చేయడానికి అధికారులు సన్నహాలు చేస్తున్నారు.



## అనంతపద్మనాభస్వామి ఘాట్ రోడ్డుకి సోలార్ లైట్లు ఏర్పాటు

పద్మనాభం, నవంబరు 16, ప్రభాతవార్త

పద్మనాభంలో ఎత్తైన గిరిపై వేంచేసియున్న అనంతపద్మనాభ స్వామి కొండ ఘాట్ రోడ్డుకి భక్తులు సౌకర్యార్థం దాతలు సహకారంతో ఆదివారం సోలార్ లేట్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ కె.రాంబాబు చెప్పారు.కొండపై నుండి దిగువ వరకు సుమారు లక్షా ఏబై వేల రూపాయలతో పదిహేను సోలార్ లైట్లును ఘాట్ రోడ్డు మలుపుల వద్ద ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. అలాగే మరికొన్ని సోలార్ లైట్లు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.

## 68వ వార్డ్ అభివృద్ధి...సంక్షేమమే ప్రధాన లక్ష్యం

గాజువాక,నవంబర్ 16,ప్రభాతవార్త



68వ వార్డ్ అభివృద్ధి...సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పక్కా ప్రణాళిక తో ముందుకు పోతున్నామని వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, వార్డ్ అధ్యక్షులు గుడివాడ లతీష్ తెలిపారు. ఆదివారం జీవీఎంసీ 68వ వార్డు పరిధిలో అకిరెడ్డిపాలెం ప్రాంతాన్ని సందర్శించి, ఆసియన్ పెయింట్స్ లోకల్ గోదాం వెనుక భాగంలో ఉన్న డ్రెయినేజ్ సమస్యను పరిశీలించారు. సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. తదుపరి, నాతయ్య పాలెం, అకిరెడ్డి పాలెం ప్రాంతాల్లో భూస్వాములు, రైతులు, జివిఎంసి సిబ్బందితో సమావేశమై స్థానిక సమస్యలపై వివరాలు సేకరించారు. సమస్యలు ఏ కారణాల వల్ల వస్తున్నాయి, ఏ చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై సమగ్రంగా పరిశీలన చేపట్టారు. ఇంతకుముందు చిన్న అకిరెడ్డిపాలెంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ప్రజలకు అవసరమైన చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాలపై పరిశీలన చేసారు. వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఇలాంటి పర్యటనలు కొనసాగుతాయని గుడివాడ లతీష్ తెలిపారు. ఈ సందర్శనలో నూకరాజు, చిట్టిబాబు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరేసుకుని గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త):



గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. స్థానిక గవర కంచరపాలెం, వెలమవీధి సమీపంలోని రైల్వే ట్రాక్ దరి గెడ్డ దగ్గరలోని చెట్ల మధ్య సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని వేలాడుతూ ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతిని ఒంటిపై బ్లాక్ పాంట్, ఆరెంజ్ షర్ట్ ధరించి నల్లని చెప్పులు కలిగి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. సుమారు పది రోజుల క్రితం మృతుడు ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతిని బంధువులు ఎవరైనా ఉంటే కంచరపాలెం పోలీస్ స్టేషన్ సందర్శించాల్సిందిగా కోరుతున్నారు. సీఐ కే రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామికి అన్నాభిషేకం

ఆనందపురం, నవంబర్ 16, ప్రభాతవార్త:



పెద్దిపాలెం సమీపంలోని చిట్టీల అగ్రహారం వద్ద గల అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర ఆలయం వద్ద ఆదివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆలయం అర్చకులు బ్రహ్మశ్రీ ఆయాల సోమయాజుల నరేష్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు స్వామివారికి అన్నాభిషేకం, విశేషా అర్చనలు నిర్వహించారు. అనంతరం సుమారు రెండు వేలమందికి మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మరుపిళ్ల చిన్నయ్య పాత్రుడు, ఉప్పాడ అప్పారావు, కురాకుల వెంకటేష్, మరుపిళ్ల శ్రీనివాసరావు, ముదిలి చి న్నయ్య పాత్రుడు, మరుపిళ్ల సాయి జ్ఞానేశ్వర్ రావు, మరుపిళ్ల ప్రసాద్ రావు, మరుపిళ్ల సురేష్, లావేటి జగన్, చెన్నా రామారావు, చెన్న సత్యనారాయణ, చెన్న వెంకటేష్, గుండు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం 12వ వార్షికోత్సవం

గాజువాక,నవంబర్ 16,ప్రభాతవార్త



జీవీఎంసీ 76వవార్డ్ గాంధీనగర్‌లో ఉన్న శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ పార్వతిపరమేశ్వరుల కళ్యాణం అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్రఅధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు,పల్లా శ్రీనివాసరావు,ఏపీఐఐసి డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు, కూటమి నాయకులు, వైకాపా నాయకులు, ఆలయ కమిటీ అధ్యక్షులు చెల్లి రిషికేష్, ప్రధాన కార్యదర్శి గొర్లె రామనాయుడు, గౌరవ అధ్యక్షులు తెంటు సత్యనారాయణ, కమిటీ ప్రతినిధులు రోనంకి నారాయణమూర్తి, బాసంగి తిరుపతిరావు, భీమ్ రెడ్డి శ్రీనివాసరావు, ఎడ్ల అప్పలనారాయణ, రాజాం మన్మధరావు, వారణాసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టాస్కోర్స్ పోలీసుల దాడి..డిఫెన్స్ మద్యం పట్టివేత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



అనధికార డిఫెన్స్ మద్యం విక్రయాలపై సిటీ టాస్కోర్స్ పోలీసులు కొరడా ఝుళిపించారు.. ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధి మద్దిలపాలెం ప్రాంతంలో డిఫెన్స్ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కరరావు ఆదేశాల మేరకు ఆదివారం సిబ్బంది ఆ ప్రాంతంలో దాడి చేశారు.. ఈ మేరకు డిఫెన్స్ మద్యం విక్రయిస్తున్న ఏ జనార్ధన్,బి. గిరి ప్రసాద్ అనే వ్యక్తులను అదుపులోను తీసుకున్నారు.. వారి నుండి 12 డిఫెన్స్ మద్య సీసాలను స్వాధీనం చేసుకున్నారు.. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఎం.వి.పి పోలీసులకు అప్పగించారు..

## అక్రమ డిఫెన్స్ మద్యం విక్రయాలపై ఉక్కు పాదం

### 40 డిఫెన్స్ మద్యం సీసాలు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని గోపాలపట్నం ప్రాంతంలో అనధికార డిఫెన్స్ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఉక్కుపాదం మోపారు. ఎ.సి. ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అసిస్టెంట్ కమిషనర్ సి హెచ్.వి. మహేష్ కుమార్ ఆదేశాల మేరకు విశాఖపట్నం సిబ్బంది నిర్వహించిన పెట్రోలింగ్‌లో జీవీఎంసీ పరిధి పవన్ రెసిడెన్సీ, సింహాచలం రోడ్, గోపాలపట్నం ప్రాంతంలో దాడి నిర్వహించారు. ఈ మేరకు పి.రామ్మోహన్ అనే వ్యక్తి వద్ద సుమారు రూ.40 వేలు విలువ గల 40 డిఫెన్స్ మద్యం బాటిల్స్ ను గుర్తించారు. నేర నిర్ధారణ అనంతరం సదరు ముద్దాయిని అరెస్టు చేసి పెందుర్తి ఎక్సైజ్ స్టేషన్ కు తదుపరి విచారణ నిమిత్తం అప్పగించారు.ఈ దాడిలో పి అండ్ ఈ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్, పి అండ్ ఈ ఎస్సైలు ఎల్ అరుణ కుమారి, పి అప్పారావు, హెచ్సీలు వెంకట్రావు, కానిస్టేబుల్ కేఎస్ వీరభద్ర, జి విజయ్ కుమార్, ఎన్ తిరుపతిరావు, ఏ దేవి చంద్ర ఏం మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్ ప్రజలకు రుణ పడి ఉంటాను : 58వ కార్పొరేటర్ గులిగిందాల లావణ్య



గాజువాక, నవంబర్ 16, ప్రభాతవార్త

జీవీఎంసీ 58 వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య జన్మదిన వేడుకలు వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. వార్డ్ ప్రజలు,అభిమానులు, స్నేహితులు, బంధువులు,కుటుంబ సభ్యులు పార్టీ శ్రేణులు పాల్గొని లావణ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ కార్పొరేటర్ గా 5ఏళ్లు ప్రజలకు సేవలు అందించడంలో సంతృప్తి గా ఉందని అన్నారు. వార్డ్ ప్రజల ఆదరణ,నమ్మకానికి రుణ పడి ఉంటానని,ప్రజలు దీవనెలు తనపై ఎల్లపుడు చూపాలని కోరారు. కార్పొరేటర్లు పీవీ సురేష్, బల్ల లక్ష్మణ్ రావు, గుండపు నాగేశ్వరావు, వార్డ్ అధ్యక్షులు రేవళ్ల సత్యనారాయణ, అంగ వర్మ, బేశెట్టి గణేష్,రాజు, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు అనిల్, నాయకులు కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రౌడీ షీటర్లకు పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలే -సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు అన్నీ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రౌడీ షీటర్లకు హెచ్చరించారు. జోన్-1 లా అండ్ ఆర్డర్ డీసీపీ మణికంఠ ఆదేశాల మేరకు నార్త్ ఏసిపి అప్పలరాజు, ఈస్ట్ ఏసిపి లక్ష్మణ మూర్తి, ద్వారక ఏసిపి నరసింహమూర్తి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత అధికారుల చేత రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. అలాగే జోన్ 2 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డిసిపి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు హార్బర్ ఏసిపి కాళిదాసు, సౌత్ ఏసిపి శ్రీనివాసరావు, వెస్ట్ ఏసిపి పృథ్వి రాజు వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లో సంబంధిత పోలీస్ అధికారుల చేత రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహింప చేశారు..అలాగే టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో సీఐలు భాస్కరరావు, అప్పలనాయుడు ల ఆధ్వర్యంలో రెండు జోన్లలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా రౌడీ షీటర్లతో పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని హెచ్చరించారు.. సరైన నడవడికతో ఉండాలని ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు చేయుద్దని హెచ్చరించారు. నేరాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, బెదిరింపులకు సంబంధించి ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రౌడీషీటర్లంతా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండేలా ప్రతీ ఒక్కరూ ఆదివారం పోలీస్ స్టేషన్లో సంతకాలు చేసి వెళ్లాలని సూచించారు.జీవించడానికి సదరు వ్యక్తులంతా ఏయే వృత్తుల్లో ఉన్నారు అనే విషయాలను నమోదు చేసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు ఎటువంటి శాంతి భద్రతల సమస్య సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు.అలాగే, మంచి ప్రవర్తన చూపిస్తూ చట్టాన్ని గౌరవించే రౌడీషీటర్లకు ప్రోత్సాహం అందించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. అవసరమైతే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు..

### రౌడీ షీటర్లకు త్రీ టౌన్ టౌన్ ఎస్సై సురేష్ కౌన్సిలింగ్

సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఆదివారం రౌడీషీటర్లకు త్రీ టౌన్ సీఐ పర్యవేక్షణలో ఎస్సై సురేష్ ఆదివారం రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షింది లేదని హెచ్చరించారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీస్ శాఖ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందన్నారు. విశాఖను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పాత నేరస్థులు, సస్పెక్ట్ షీటర్లకు,రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చినట్టు త్రీ టౌన్ ఎస్సై సురేష్ ప్రభాత వార్తకు తెలిపారు.

## సమాజంలో మంచి వ్యక్తులుగా మారేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన పెందుర్తి ఎస్సై స్వామి నాయుడు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సమాజంలో మంచి వ్యక్తులుగా మారేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ పెందుర్తి ఎస్ఐ స్వామి నాయుడు రౌడీ షీటర్లకు హితవు పలికారు.. ఆదివారం పెందుర్తి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిఐ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు ఆయన రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కదలికపై పోలీస్ సర్వేలెన్స్ ఉందన్నారు.అసాంఘిక, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీ షీటర్ల ప్రవర్తన కుటుంబ సభ్యులపై కూడా ప్రతిఫలిస్తుందని గమనించాలని అన్నారు. అలాగే, తప్పుదారులు విడిచిపెట్టి, సమాజ హితానికి తోడ్పడే విధంగా నడుచుకోవాలని, చట్టానికి లోబడి జీవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కౌన్సిలింగ్‌లో రౌడీషీటర్లకు ప్రోత్సాహకరమైన మాటలతో, మంచి భవిష్యత్తు కోసం మార్పు అవసరాన్ని వివరించారు.


## సత్యసాయి సంస్థల సేవలు గొప్పవి :సీపీ శంకబ్రత బాగ్చీ

గాజువాక,నవంబర్ 16,ప్రభాతవార్త



త్రాగునీరు,విద్య,వైద్య రంగాల్లో సత్యసాయి ట్రస్టు చేస్తున్న సేవలు అమోఘమని విశాఖ నగర పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చీ అన్నారు. సత్యసాయి శతవర్ష జన్మదినోత్సవ వేడుకలు పెదగంట్యాడ సమీపం వెంపళ్ళ నగర్‌లో పెదగంట్యాడ సమితి,వెంపళ్ళ నగర్ భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 400 మంది నారాయణులకు 40 రకాల నిత్యావసర వస్తువులను అందజేశారు. ముఖ్య అతిథిగా సీపీ శంకబ్రత బాగ్చీమాట్లాడుతూ సామాజిక సేవ అన్నది సత్యసాయి ఆలోచన విధానం నుంచి పుట్టుకొచ్చిందన్నారు.ఆయన చూపిన మార్గంలో దేశ వ్యాప్తంగా ఉన్న సత్యసాయి భక్తులు పేదలకు అనేక సేవలు అందించారని కొనియాడారు.ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక భావాలు,సేవా లక్షణాలు కలిగినప్పుడే సమాజం అభివృద్ధి వైపు వెళ్తుందని అన్నారు.మానవ సేవ అన్నింటికన్నా గొప్పదని పేర్కొన్నారు. శంకర్ సాయిరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకటరామయ్య,కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి,చందు,టీడీపీ నేత పల్లా రమణ,సిఐలు శ్రీనివాస్, కామేశ్వరరావు, సమితి కన్వీనర్ బీరా బాబూరావు,భజన మండలి కన్వీనర్ కొండబాబు పాల్గొన్నారు.

## కోమటి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన 86వ వార్డ్ వైకాపా నేతలు



గాజువాక,నవంబర్16,ప్రభాతవార్త:

వైకాపా నేత కోమటి శ్రీనివాసరావును విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమింపబడ్డ సందర్భంగా ఆదివారం 86వ వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు భూపతి రాజు శ్రీనివాస్ రాజు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, వార్డ్ సీనియర్ నాయకులు నాగరాజు, వెంకట్రావు, నాయుడు తదితరులు తన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కోమటి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు అని అన్నారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/16/2025 10:33 PM Page 1






## ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మ్మాజి పాడేరులో ఘన స్వాగతం





**పాడేరు, నవంబర్16, ప్రభాతవార్త**

పాడేరులో పర్యటించిన ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మ్మాజి కీ లగిశపల్లి ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద పలువురు ప్రముఖులు ఘన స్వాగతం పలికారు.సి ఎం కు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికిన వారిలో జిల్లా ఇంచార్జి మంత్రి సంధ్యారాణి,రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్,జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,పీఓ శ్రీ పూజ,జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,జి సి సి చైర్మన్ శ్రావణ్ కుమార్ ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు వివిధ శాఖల అధికారులు,ముఖ్యనేతలు పాల్గొని పూల బైక్లను అందజేసి ఘన స్వాగతం పలికారు.








## నేషనల్ స్పైస్ కాన్ఫరెన్స్ లో "వాయిస్ ఆఫ్ ఫార్మర్" కంకిపాటి అక్కమ్మ..






**గూడెం కొత్తవీధి నవంబర్ 16, ప్రభాతవార్త**

వరల్డ్ స్పైస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 14,15 తేదీలలో గుంటూరు వేదికగా నేషనల్ స్పైస్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ కార్యక్రమానికి దేశంలోని పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, రైతు సహకార సంస్థలు మరియు ఉత్పత్తి దారుల కంపెనీలు హాజరయ్యాయి దీనిలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా,గూడెం కొత్త వీధి మండలం గిరి చైతన్య ఫార్మింగ్ అండ్ మార్కెటింగ్ మ్యూచువల్లి ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీ కి చెందిన రైతులు కూడా పాల్గొనడం జరిగింది. వాయిస్ ఆఫ్ ఫార్మర్ అనే కార్యక్రమంలో భాగంగా గూడెం కొత్త వీధి మండలం దేరాల గ్రామం కి చెందిన కంకిపాటి అక్కమ్మ మాట్లాడుతూ గిరి చైతన్య రైతు సహకార సంస్థ ద్వారా లభించిన సేంద్రీయ వ్యవసాయ మెలుకువలు, వాటి ద్వారా సాగు చేస్తున్న మిరియాల పంట గురించి తెలియజేశారు. తన లాగే గిరి చైతన్య సంస్థ లో సభ్యులుగా ఉన్నవారు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పర్యావరణ సమతుల్యత ను కాపాడుతూ అధిక దిగుబడి ని సాధించి తద్వారా మంచి ధరలకు అమ్ముకుంటున్నామని తెలిపారు.

## గ్రామీణ పాత్రికేయుల రెండు రోజుల శిక్షణ తరగతులు విజయవంతం

- సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు వారధులు కావాలి.
- ఏపీ ఫ్రెష్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్

**పాడేరు,నవంబర్16, ప్రభాతవార్త:**




అల్లూరి జిల్లా, చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రామీణ పాత్రికేయుల శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. శిక్షణా కార్యక్రమానికి సీఆర్ మీడియా-ఏపీ ఫ్రెష్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కీలక విషయాలపై పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే విలేకరులు గిరిజన చట్టాలు, హక్కుల గురించి లోతుగా అవగాహన పెంచుకుని, అవి పటిష్టంగా అమలు కావడానికి తమ వంతు ప్రజల తరపున వినియోగించాలని సూచించారు. జర్నలిజం అంటే కేవలం వార్త రాయడం కాదు, సమాజాన్ని సరిదిద్దే శక్తి కలిగిన సేవా రంగం. గిరిజన ప్రాంతాల్లో జరిగే ప్రతి చిన్న విషయం కూడా ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేలా నిజనిజాలతో వార్తలు రాయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సీఐ ఎం.వినోద్ బాబు మాట్లాడుతూ పాత్రికేయుల పాత్ర ప్రభుత్వానికి, ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య వారధిగా ఉంటుందన్నారు. గ్రామాల్లోని చిన్న సమస్యలనైనా నిజమైన వార్తల రూపంలో ముఖ్యమంత్రి స్థాయి వరకు తీసుకెళ్లి పరిష్కారం సాధించే అదృష్టం ఈ రంగానికే ఉందని అన్నారు. విశాలాంధ్ర ఎడిటర్ అర్ .వి .రామారావు మాట్లాడుతూ పత్రికారంగానికి భాష ఒక్కటేనని, ప్రాంతాలు మార్చినా విలేకరి ధ్యేయం మాత్రం మారకూడదని ఆయన పేర్కొన్నారు. సమస్యలపై వార్తల రాయడానికి ముందుగా వాస్తవాలను సమగ్రంగా తెలుసుకుని రాస్తే పత్రిక రంగంలో మంచి గుర్తింపుతో పాటు ప్రజల నమ్మకం పెరుగుతుందని సూచించారు. శిక్షణ తరగతుల్లో వార్తా రచనలో వాస్తవ నిర్ధారణ, ఎడిటింగ్ పద్ధతులు, గ్రామీణ సమస్యలను ఎలా డాక్యుమెంటేషన్ చేయాలి, ఎలక్ట్రానిక్ మీడియా బాధ్యతలు, గిరిజన ప్రాంతాల్లో న్యూస్ కవరేజ్‌లో ఎదురయ్యే సవాళ్లు, చట్టబద్ధ పరిమితులు వంటి అంశాలపై నిపుణులు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి సిహెచ్‌విఎల్ స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.నాగరాజు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కిషోర్, చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్), గౌరవ అధ్యక్షులు దయానంద్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సబ్బితి వనరాజు, కార్యదర్శి పద్మరాజు, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఏడి బాబు, సీనియర్ పాత్రికేయులు పీ.సత్యనారాయణ, నర్సీపట్నం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు విజయ్, అల్లూరి ఏజెన్సీకి చెందిన పలు పాత్రికేయులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళకు ఎమ్మెల్యే సహాయం

**రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాత వార్త**



ఈనెల 12 తేదీన చెరుకుంపాలెం పంచాయితీ మిరియాలవీధి గ్రామానికి కుంజం పెదకాపు మరణించడం, అదేరోజు నివాసం ఉంటున్న తాటాకు ఇల్లు ఆకస్మికం అగ్ని ప్రమాదంలో సర్వం కాలిపోవడంతో పెదకాపు భార్య సత్యవతి కట్టుబట్టలతో మిగిలింది. ఆదివారం సత్యవతిని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, పార్టీ శ్రేణులు పరామర్శించారు. సత్యవతికి 100 కిలోలు బియ్యం, దుప్పట్లు, కూరగాయలు, నూతన వస్త్రాలను ఎమ్మెల్యే అందించారు. ఏ ఇబ్బంది ఉన్నా తనకు తెలియజేయవచ్చునని సత్యవతితో ఎమ్మెల్యే అన్నారు. కష్టం, బాధ ఎవ్వరూ తీర్చలేనిదన్నారు. ధైర్యంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, మండల టిడిపి ఉపాధ్యక్షులు జెట్టి మధుశేఖర్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టు మాణిక్యం, సాగిన చిన్నమ్ములు, చెక్కా పండు, వూర వీరభద్రరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేపపిల్లలు పెంపకం ద్వారా ఆర్థికాభివృద్ధి చెందాలి..

### - ఎమ్మెల్యే యం. శిరీషాదేవి

**రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాత వార్త**



చేపపిల్లలు పెంపకం ద్వారా గిరిజనులు ఆర్థికాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. ఆదివారం కొట్టంపాలెం గ్రామంలో మత్యశాఖ అధికారి ఏ. అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజవొమ్మంగి మండలానికి చెంది 650 రైతులకు నూరుశాతం సబ్సిటీ పై 12 లక్షలు చేప పిల్లలను ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పంపిణీ చేసారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేపపిల్లలను అధికారులు చెప్పే పద్ధతుల్లో చెరువుల్లో వేసి వాటి సంరక్షణకు కొంత సమయం కేటాయిస్తే ఆదాయం సమకూరుతుందని అన్నారు. మేత కూడా అందేలా చూడాలని మత్స్య శాఖ అధికారికి ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, మత్య శాఖ అధికారి అనిల్ కుమార్, సిబ్బంది సత్యనారాయణ, రామకృష్ణ, శివసాయి, సత్యవతి, రైతులు పాల్గొన్నారు.



## ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మ్మాజీ కీ స్వాగతం పలికిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు

**పాడేరు,నవంబర్16, ప్రభాతవార్త**



పాడేరు పర్యటనకు వచ్చిన ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మ్మా జీ ని లగిశపల్లి హెలిప్యాడ్ వద్ద తుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకెను ఆ దజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## పోలీసు మెమోరియల్ గ్రంధాలయానికి సహాకారం అందించండి

**రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాత వా ర్త**




జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 18 సం. క్రితం జడ్డంగి ఎస్. ఐ.గా మైనేని సతీష్ విధులను నిర్వహిస్తూ మావోయిస్టులు దాడుల్లో మరణించడం జరిగింది. ఆయన పేరున కుటుంబీకులు జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక భవనాన్ని నిర్మించారు. ఆభవనంలో గ్రంధాలయాన్ని ప్రారంబించారు. ప్రస్తుతం ఆగ్రంధాలయం కొనసాగడం లేదు. మొమోరియల్ లైబ్రరీని వినియోగంలోకి తేవాలని విద్యార్థులు కోరుతున్నారు. విద్యార్థుల మేధస్సును పెంపాదించుకోవడానికి గ్రంధాలయాలు దోహదపడతాయని స్థానికులు అంటున్నారు.

## భవనం పై నుంచి జారిపడి తాపీ మేస్త్రీ మృతి

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు మూడంతుస్థుల భవనం పై నుంచి జారిపడి తాపీ మేస్త్రీ మృతి చెందిన ఘటన ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధి కాకాని నగర్లో చోటు చేసుకుంది. ఈ మేరకు ఘటనకు సంబంధించి స్థానికులు ఎయిర్పోర్ట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జీవీఎంసీ 90 వవార్డు విమాననగర్ రజకుల వీధికి చెందిన చిలకలపల్లి శ్రీను, తాపీ మేస్త్రి గా పనిచేస్తూ భార్య విజయలక్ష్మి ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నాడు. రోజువారి విధుల్లో భాగంగా శనివారం ఉదయం కాకాని నగర్ మీ సేవ ఎదురుగా గల మూడంతస్తుల భవనంలో పని చేసేందుకు వెళ్ళాడు. సాయంత్రం పనులు ముగించుకుని 5 గంటలకు ఇంటి కి వెళ్లిపోయాడు. కూలి డబ్బులు నిమిత్తం సాయంత్రం 6:30 గంటలకు మరలా పనిచేసే భవనం వద్ద కు వచ్చాడు. రేకుల అందించే పని ఉంది చేసి వెళ్ళమని కాంట్రాక్టర్ చెప్పడంతో పరంజి మీద నుంచి రేకులు అందిస్తుండగా మూడో అంతస్తు నుంచి ప్రమాదవాశత్తు కాలుజారి కిందకు పడిపోయాడు. తలకు ఎడమ కాలికి కుడి చేతికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు ఎయిర్పోర్ట్ పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరు ను పరిశీలించారు. వివరాలు సేకరించారు. తీవ్ర గాయాలైన శ్రీను ను చికిత్స నిమిత్తం 108లో కేజీహెచ్ తరలించారు. వైద్యుల పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడి కి ఇద్దరు కుమార్తెలు మొదటి కుమార్తె మరియకు వివాహం చేశారు. చిన్న కుమార్తె జ్యోతి తల్లిదండ్రులతో కలిసి ఉంటుంది. మృతుడి భార్య విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ శంకర నారాయణ నేతృత్వంలో కేసు నమోదు చేసి హెచ్ సి రామారావు దర్యాప్తు చేపట్టారు

## సంఘటితమైన బ్రాహ్మణుల ఆత్మీయ కలయిక

**చోడవరం,నవంబర్ 16, ప్రభాతవార్త**

బ్రాహ్మణులు సంఘటితంగా మెలగాలని, వేదమాత గాయిత్రి అనుష్టానంతో ఐక్యమవ్వాలని మిహీరా ట్రస్ట్ సొసైటీ మాసపత్రిక ఎడిటర్ శ్రీ మల్లంపల్లి అన్నారు. శ్రీ గణేశ గాయిత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ చైర్మన్ శ్రీ కందర్ప కృష్ణమూర్తి ( కిష్టప్ప) ఆధ్వర్యంలో ఆదివారం చైతన్య బిఈడి కాలేజీ ఆవరణలో నిర్వహించిన బ్రాహ్మణుల ఆత్మీయ కలయిక, కార్తీక వన సమారాధనకు మాస్టర్ ఈ.కె.శిష్యులు శ్రీ మల్లంపల్లి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీ గణేశ గాయత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు పుట్రేవు శ్యాం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమారాధనా సమావేశంలో లక్ష గాయిత్రి మంత్ర నామ లిఖిత దివ్య యజ్ఞం పుస్తకములను ఆవిష్కరించారు, అనంతరం మిహిర ట్రస్ట్ సొసైటీ మాసపత్రిక ఎడిటర్ మల్లంపల్లిని ఘనంగా సత్కరించారు వేదమాత గాయిత్రి ఎక్కడ పూజింప



బడుతుందో అక్కడ బ్రాహ్మణులు సంవృద్ధి చెందుతారని, ఐక్యతతో మనుగడ సాధించాలని, తెలియజేశారు. అనంతరం పిల్లలు, పెద్దలకు ఆటలు, పాటలు పోటీలు, అంత్యాక్షరి, డాన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వన సమారాధనలో బ్రాహ్మణ బంధువులు, పెద్దలు, కుటుంబ సభ్యులు సుమారుగా 650 మంది వరకు పాల్గొని ఆనందోత్సాహాలతో గడిపారు. దూర ప్రాంతాల నుంచి వారికి, వృద్ధులకు (రవాణా) ఆటో సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ న్యాయవాదులు శ్రీ కందర్ప రామేశం(రమేష్)గారు, శ్రీ మంథా గౌరీ శంకర్, విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ గుంటూరు సత్యనారాయణ మూర్తి, శ్రీ దక్షిణామూర్తి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ కందర్ప రమణమూర్తి, సేవా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, సంఘ కార్యదర్శ వింజమూరి శంకర్, కోశాధికారి శ్రీ కందర్ప సత్యనారాయణమూర్తి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, బ్రాహ్మణ సేవా ట్రస్ట్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ అదృశ్యం

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో లారీ డ్రైవర్ అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.. వివరాలు ఇలా ఉన్నాయి.. సుజాత్‌నగర్ కు చెందిన అబ్దుల్ హసేన్(44) లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.. ఈ మేరకు ఈనెల 4వ తేదీ ఉదయం తన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని, అతని బావమరిది షేక్ మోలాలి పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.దీంతో పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు పనులను హెడ్ కానిస్టేబుల్ డీ.కె.వి. స్వామి కి అప్పగించారు.అబ్దుల్ హసేన్ ఆచూకీ ఎవరికైనా తెలిసిన యెడల, పెందుర్తి పోలీస్ స్టేషన్: 9676797314,పెందుర్తి ఇన్స్పెక్టర్: 9440796039, దర్యాప్తు అధికారి డీ.కె.వి. స్వామి: 9848462678 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు..

## యువతి అదృశ్యం

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**

మూడవ పట్టిన పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యమైంది.. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మారికవలస ప్రాంతానికి చెందిన బోరా రాజ్యలక్ష్మి (39) తన కుమార్తె పావని తో కలిసి 20 రోజుల క్రితం చిన్న వాల్తేర్ , పోలీస్ క్వార్టర్స్ లో ఉన్న తన అక్క లక్ష్మి ఇంటికీ వెళ్ళారు. ఐదు రోజుల తర్వాత ఆమె తన కుమార్తెను అక్కడే విడిచి తాను మాత్రమే ఇంటికి వచ్చింది.. పావని అక్కడి నుండే తాను పనిచేస్తున్న ద్వారకా నగర్ ఫస్ట్ లైన్ లో ఉన్న ఐడిఎఫ్సీ బ్యాంకు కు ఉద్యోగం నిమిత్తం వెళ్ళేది.. ఇదిలా ఉండగా ఈనెల 14వ తేదీన డ్యూటీ కి అని వెళ్ళిన పావని తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో రాజ్యలక్ష్మి కి తన అక్క లక్ష్మి ఫోన్ చేసి తెలియజేసింది.. దీంతో ఆమె తన కుమార్తె కోసం అన్నిచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ తెలియకపోవడంతో త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి త్రీటౌన్ సీఐ పైడియ్య నేతృత్వంలోని ఎస్సై సంతోష్ కుమార్, ఉమెన్ హెచ్సి అప్పల రత్నములు కేసును దర్యాప్తు చేస్తున్నారు

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/16/2025 10:32 PM Page 1






## ఘనంగా "మీగడ" జన్మదిన వేడుకలు.!

నక్కపల్లి ,ప్రభాతవార్త



టిడిపి నాయకులు చిరంజీవి ఫ్యాన్స్ ఉత్తరాంధ్ర నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి జన్మదిన వేడుకలు నక్కపల్లిలో ఆదివారం అభిమానులు ,స్నేహితులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సత్యనారాయణమూర్తిని పట్టణానికి చెందిన పలువురు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉప సర్పంచ్ వీసం రాజు, పట్టణానికి చెందిన కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ), దేవవరపు వెంకట సత్తయ్య, పెద్దిరెడ్డి రమేష్ ,అడ్డూరి భూషణం, అల్లాడ తాతారావు, గొడుగుల బంగార్రాజు, కోసూరి శ్రీను (బిసి ),అల్లాడ కొండబాబు, బండారు మణికంఠ తదితరులు ఉన్నారు.

## పెద్దిరెడ్డి చిట్టిబాబును సత్కరించిన టిడిపి నాయకులు.!

నక్కపల్లి ,ప్రభాతవార్త



రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఎంపికైన పెద్దిరెడ్డి చిట్టిబాబును నక్కపల్లి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు ఆదివారం కలిసి సత్కరించారు. ఆయన కలిసిన వారిలో టిడిపి నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ( కే.వి). పెద్దిరెడ్డి రమేష్, కోసూరి శ్రీను (బిసి), వెదుళ్ళ పాలెం శ్రీను ,అల్లాడ తాతారావు ,పాయకరావుపేటకు చెందిన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గొర్ల రాజబాబు ఉన్నారు.

## భారీ అన్నదానానికి రెండు టన్నుల బియ్యం.!

నక్కపల్లి, ప్రభాతవార్త




అఖిలభారత అయ్యప్ప చిముద్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పంబ వద్ద గురు స్వామి చంటి ఆధ్వర్యంలో జరిగే భారీ అన్న సమారాధన కార్యక్రమానికి నక్కపల్లి పట్టణానికి చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం రామకృష్ణ, నానాజీ ల పీఠం వద్ద నుంచి అయ్యప్ప స్వామి మాలధారణ ధరించిన స్వాములు అందరూ రెండు టన్నులు బియ్యాన్ని ప్రత్యేక వాహనంలో ఆదివారం అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాల ధారణ ధరించిన భక్తులతో పాటు శివ మాల ధారణ ధరించిన భక్తులు వీసం శ్రీను, గొడుగుల బంగార్రాజు, నున్న గణేష్ ,సకురు రమణ,నగి రెడ్డి నరేష్ ,పోలినాటి వీరబాబు, అయ్యన్నపాలెం శ్రీను, అల్లాడపండు తోపాటు పలువురు ఉన్నారు.

## స్మశానవాటిక నిర్మాణ పనులు ప్రారంభం

గొలుగొండ నవంబర్ 16, ప్రభాతవార్త



ఏటి గైరంపేట గ్రామ స్మశాన వాటిక నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభించినట్లు కూటమి నాయకులు నల్లబెల్లి స్వామి తెలిపారు. పార్టీ నాయకులతో కలిసి నిర్మాణ పనులను ప్రారంభించామని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇచ్చిన హామీ మేరకు స్మశాన వాటిక నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు స్మశాన వాటిక నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు స్పీకర్కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఐద్వా మండల కమిటీ ఎన్నిక

గొలుగొండ నవంబర్ 16, ప్రభాతవార్త

మండలం కేంద్రం లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం( ఐద్వా) జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీ అధ్యక్షులు గా చిన్ని మంగ, కార్యదర్శి గాఉల్లి రమణమ్మ, కార్యదర్శి వర్గం లోవరాణి, మాణికుమారి, బి లక్ష్మి, మరో 5 మందిని సభ్యులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డి వరలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొనే సమస్యల పై ఐద్వా నిరంతరం పోరాడుతుందని అన్నారు. మహిళల హక్కుల కోసం ఐద్వా ఎల్లవేళలా ప్రతి మహిళకు అండగా నిలుస్తుంది అన్నారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా ట్రెజరర్ కె. వి సూర్య ప్రభ మాట్లాడుతూ ఎన్ గదభ పాలెంలో మంచినీళ్ల సరఫరా చేసే ట్యాంక్ నుండి తగినంత నీరు అందకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇందుకు అనుగుణంగా కావడంతో మరో అదనపు ట్యాంక్ నిర్మించి మంచినీళ్ల సమస్య ను పరిష్కారం కు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సత్యా తదితరులు పాలుగొన్నారు.




# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చోడవరం, నవంబర్ 17, ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ వైద్య సహాయం కోసం ఎదురుచూసే వారికి ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చోడవరం మండలంలో గల 11మంది లబ్ధిదారులకు ఏడు లక్షల రూపాయలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపకరిస్తుందని లబ్ధిదారులు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ మొత్తంలో గంధవరానికి చెందిన కురిని కొండలరావు కి 30000 రూపాయలు, పల్లా సత్యనారాయణ కు 32,510, దుద్దు పాలెం కి చెందిన కూర్మదాసు ఉషస్వినికి 70 వేల 183 రూపాయలు, గాలి వీరబాబు కు 40, ౨84 రూపాయలు, రాయపురాజుపేటకు చెందిన సరగడం నాగ సాయి సుజాత కు 30 వేల రూపాయలు, గవరవరానికి చెందిన రంగోలి ధనలక్ష్మికి 1,70, 341 రూపాయలు, లక్ష్మీపురం కాకర చిలుకమ్మకు 30 వేల రూపాయలు, గాంధీ గ్రామానికి చెందిన చవితిన వెంకటలక్ష్మికి 1, 20,000 రూపాయలు, అంకుపాలెం చెందిన మజ్జి సూర్యరావుకు 49 811 రూపాయలు, చాకిపల్లికి చెందిన బైన రాముకు 92, 701 రూపాయలు, చోడవరం చెందిన కామిరెడ్డి నారాయణమూర్తికి 30000 రూపాయలు విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెదబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఎర్రంశెట్టి చిన్న, గూనురు పెద్దచ్చిబాబు, మజ్జి గౌరీ శంకర్, జనసేన సీనియర్ నాయకులు సిరిపురం



రమేష్, జనసేన టౌన్ ప్రెసిడెంట్ రమేష్, టిడిపి యువనేత యువనేత సకురు కోటేశ్వరరావు, ఎంపీటీసీ కొట్టాపు రూపా దేవిచిన్న, దాడి రమేష్, సేనాపతి శ్రీనివాస్ రావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పుస్తకాన్ని నమ్ముకుంటే విజయం సులభం: హెచ్‌ఎం. "బాలాజీ"

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని చిన దొడ్డిగల్లు శాఖ గ్రంథాలయంలో ఆదివారము 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని, గ్రంథాలయాధికారి కే. జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. బాలాజీ మాట్లాడుతూ పుస్తకము మంచి నేస్తం, పుస్తకాన్ని నమ్ముకుంటే విజయం సాధించడం సులభమేనని అన్నారు. గ్రంథాల ఉద్యమ నాయకులు చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూవిద్యార్థులు పుస్తకాలు చదవడం వల్ల మేధాశక్తి పెరుగుతుందని, ప్రతి ఆదివారం గ్రంథాలయానికి వెళ్లి కావలసిన పుస్తకాలు చదువుకోవాలని, నేను కూడా చిన్నతనం నుంచే విజయనగరం గురజాడ స్మారక అతి



పెద్ద గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదువుకున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్త, నక్కపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులు జి. సన్యాసిరావు ( నానాజీ) గ్రంథాలయ ఉద్యమానికి కృషి చేసిన అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం ఎస్. ఆర్. రంగనాథన్ వీరికి సంస్మరణ దినోత్సవం గ్రంథాలయంలో నిర్వహించడం గొప్ప శుభ పరిణామనీ అన్నారు. సచివాలయం ఉద్యోగి ది. నూకరాజు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని, విద్యార్థులు పుస్తకాలు చదవడం ఓ అలవాటుగా చేసుకోవాలని, నేను కూడా ఈ గ్రంథాలయంలోని చదువుకొని ఉద్యోగం సాధించానని, విద్యార్థులు ఎక్కువ సమయం గ్రంథాలయాల్లోని గడపాలని నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఏ. అప్పలరాజు, గ్రంథాలయ సిబ్బంది వి. రమణమ్మ, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా నక్కపల్లి గ్రంథాలయ అధికారి జి. గోవిందరావు ఆధ్వర్యంలో సందర్భంగా పలువురు కవులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కనకరాజు ఉన్నారు.

## పల్లెల్లో అంబరాన్ని అంటుతున్న అయ్యప్ప స్వామి పూజలు.!

నక్కపల్లి, ప్రభాతవార్త





కోటవురట్ల మండల కేంద్రంలో నక్కపల్లి మండల పరిషత్ ఏవో దెందుకూరు సీతారామరాజు (గురు స్వామి) సారథ్యం లో అయ్యప్ప సేవ పీఠం వద్ద అయ్యప్ప స్వామి పూజలు ప్రతిరోజు మాలధారంలో ఉన్న భక్తులను ఆకట్టుకునే విధంగా పూజలు నిర్వహిస్తున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రతి పల్లెలో ఎన్నడు ఊహించిన రీతిలో స్వామివారి పూజా కార్యక్రమాలు అంబలం పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రధానంగా స్వామివారి కార్యక్రమాలు కోటవురట్ల గ్రామంలో గురుస్వామిగా పిలవబడుతున్న దెందుకూరు సీతారామరాజు 1986 సంవత్సరం నుంచి కన్య స్వామిగా మాల ధారణ ధరించి ఈనాటికి 27 సంవత్సరాలుగా ఏ ఒక్క సంవత్సరం కూడా విడిచి పెట్టకుండా మాల ధారణ చేపట్టడం అయ్యప్ప స్వామికి ఇష్టమైన కన్యస్వాములను ప్రతి ఏడాది తీసుకువెళ్లడం జరుగుతూ వస్తుంది. ఈ ఏడాది కూడా 16 మంది కన్యస్వాములను శబరిమలకు తీసుకువెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న కొంతమందిని ఏర్పాటు చేసుకున్న పీఠంలో ప్రతిరోజు ఉదయం తులసి చెట్టు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి రకరకాల పూల అలంకరణతో పూజలు ప్రారంభం జరుగుతుందని, దీక్ష ముగిసిన తర్వాత ప్రత్యేకమైన బస్సులో దక్షిణాది రాష్ట్రాలను కలుపుకొని అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం జరుగుతుందని, 12 రోజులు పాటు ఈ యాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఈ 27 సంవత్సరాల్లో ఏనాడు కూడా ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని, చిన్నచిన్న ఇబ్బందులు ఎదురైనప్పటికీ స్వామి అనుగ్రహంతో ఏదో విధంగా ఆ టైముకు కొంతమందిని ఏర్పాటు చేసి మా యాత్రకు ఏనాడు ఆటకం కలగకుండా ముందుకు సాగడం జరుగుతూ వస్తుందని చెప్పారు. ప్రతిరోజు పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్న పీఠంలో నిర్వహించడం జరుగుతుందని, 27 సంవత్సరాలు అదే పీఠం వద్ద పూజలు కొనసాగుతూ వస్తున్నాయని, ఈ మాల ధారణ వల్ల ఎన్నో దైవకమైన అనుభవాలు పొందగలుగుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల కోటవురట్ల, మాకవరపాలెం పాయకరావుపేట నియోజకవర్గం తో పాటు మండలాల్లో పలు గ్రామాల్లో కర్రెడ్ల శ్రీనివాస్ భరత్ వెంకట సాయి శెట్టి స్వామి వారికి చెందిన ప్రాంతాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.



## ఎమ్మెల్యే హామీతో దీక్షల విరమించిన ఆమ్ ఆద్మీ పార్టీ

చోడవరం, నవంబర్ 17, ప్రభాతవార్త




చోడవరం నియోజకవర్గంలో పూర్తిగా ధ్వంసమైన రహదారుల మరమ్మతులు కొత్త రహదారుల నిర్మాణానికి సంబంధించిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ 21 రోజులు గా చేపట్టిన రిలే నిరాహార దీక్ష లు ఆదివారంతో ముగిశాయి. ఈ నిరాహార దీక్షకు స్పందిస్తూ చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆదివారం ఇతర ప్రజా ప్రజాప్రతినిధులతో కలసి శిబిరం వద్దకు చేరుకొని వారితో చర్చించారు. నియోజకవర్గంలో రహదారుల మరమ్మతులు, కొత్త నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభిస్తామని అధికారికంగా హామీ ఇచ్చారు. ఈ హామీ, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శీర రమేష్ కుమార్ సమక్షంలో ఇచ్చినందున, ఆమ్ ఆద్మీ పార్టీ బాధ్యులు దీక్షను విరమించారు. ఈ రిలే నిరాహార దీక్షను ఏ ఏ పి అనకాపల్లి జిల్లా కన్వీనర్ కొణతాల హరనాథ బాబు, చోడవరం కోఆర్డినేటర్ వేగి మహాలక్ష్మీ నాయుడు నేతృత్వంలో నిర్వహించారు. ఈ దీక్షకు బి.వి.ఆర్ పవన్ కుమార్ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జ్,ఎం.నారాయణరావు,ఎ.నారాయణరావు, పీ.వి.ఆర్. మూర్తి, జె.ఉమామహేశ్వరరావుసనపతుల ఈశ్వరరావు అనేక మంది స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సహకారం అందించారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వ వ్యవస్థ స్పందించేందుకు ప్రజా పోరాటం ఎంత ముఖ్యమో ఈ దీర్ఘ పోరాటం మరోసారి నిరూపించింది.ఆమ్ ఆద్మీ పార్టీ తరపున, ఈ హామీని అమలు చేయడాన్ని పర్యవేక్షిస్తూ, రహదారుల మరమ్మతులు నిర్మాణ పనులు నిర్దేశిత కాలంలో పూర్తయ్యేలా ప్రజలతో కలిసి నిరంతరం పోరాడతామని ఏ ఏ పి స్పష్టం చేసింది.

## గ్రంథాలయ పితామహులు క్రీస్తుశేషులు అయ్యంకి వెంకటరమణయ్య నివాళులు..

ఎలమంచిలి, నవంబర్ 16, ప్రభాతవార్త




58వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భముగా పట్టణంలోని గ్రంథాలయంలోని గ్రంథాలయ శాఖ అధికారి ఆనంద్ ఆధ్వర్యంలో క్రీస్తుశేషులు అయ్యంకి వెంకట రమణయ్య,, రంగనాథ్, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరి గురించి పాఠకులకు పూర్తిస్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు మల్ల రామనాయుడు, రిటైర్డ్ ఉపాధ్యాయులు షేక్ అబ్దుల్లా, శేఖర్ మంత్రి నర్సింగరావు, ఎం సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ కే దుర్గారావు, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు, సీనియర్ సిటిజన్స్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్.!

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని దేవవరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఒక శిబిరంపై ఎస్సై సన్ని బాబు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం దాడి చేశారు. ఈ దాడిలో వారి వద్ద నుంచి 6 070 రూపాయలు నగదు స్వాధీనపరచుకొని, ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఆయనతోపాటు హెచ్ సి కిషోర్, లోవరాజు ఉన్నారు.


## శివాలయంలో భారీ అన్న సమారాధన.. ఘనంగా ఏర్పాట్లు.!


నక్కపల్లి, ప్రభాతవార్త

కార్తీక మాసం నాలుగవ సోమవారం ఉదయం 11 గంటల నుంచి శ్రీ భువనేశ్వరి దేవి సమేత శ్రీ లక్ష్మణేశ్వర స్వామి వారి దేవస్థానం (శివాలయం) ఉప్మాకలో స్వామి వారి భక్తులు,గ్రామ పెద్దలు, ప్రజలు సహాయ సహకారాలు, హెటిరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, రాజ్యసభ సభ్యులు, డాక్టర్ బండి పార్థసారధిరెడ్డి ఆర్థిక సహాయంతో భారీ "అన్న సమారాధన" కార్యక్రమం నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాటు చేశామని పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఈభారీ "అన్న సమారాధన"కార్యక్రమానికి విచ్చేసి స్వామివారి అన్నప్రసాదం స్వీకరించవలసిందిగా కోరారు.

# రేవు పోలవరం సముద్రతీరంలో కనిపించిన కార్తీక శోభ.!







నక్కపల్లి, ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా ఎస్. రాయవరం మండలం రేవు పోలవరం సముద్రతీరంలో జిల్లా నలుమూలలు నుంచి వచ్చిన సందర్శకులతో కార్తీక శోభ కనిపించింది. ముందుగా కొండపైనున్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీరంలో సందడి చేశారు. అత్యధికంగా ప్రజలు వస్త రనే అంచనాలతో సీఐ ఎల్. రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై విభీషణరావు డ్రోన్ కెమెరా ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ వచ్చారు. సముద్రంలోకి ఏ ఒక్కరు కూడా పెద్దగా వెళ్లకుండా చర్యలు చేపట్టారు. లోతైన ప్రదేశాలకు వెళ్ళవద్దని ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేశారు.



## కనులు పండుగగా అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం

కోటబొమ్మాళి, నవంబర్ 16 ప్రభాతవార్త:
జ్యోతిస్వరూపుడు, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శబరిమల అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం కోటబొమ్మాళి అయ్యప్పస్వామి ఆలయం లో ఆదివారం వందలాది మంది దీక్షా స్వాములు శరణు ఘోష మధ్య కనుల పండుగగా జరిగింది. వేకువ జామున ఆయ్యప్ప వ్యవస్థాప కుడు, గురు స్వామి తంగుడు క్రిష్ణస్వామి, గురుస్వాములు ధూపాన వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయప్రధాన అర్చకులు సుసరాపు క్రిష్ణబాబు వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి 18 రకాల అభిషేక పూజలు ఘనంగా జరిగాయి. అంతకు ముందు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సహస్ర ఘటాభిషేకంతో గర్భగుడిలో ఉన్న స్వామి అయ్యప్ప విగ్రహాన్ని దిగ్బంధనం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంతబొమ్మాళి, జలుమూరు, కోట బొమ్మాళి, నందిగాం, టెక్కలి మండలాలకు చెందిన అనేక సన్నిదానాలు నుండి దీక్ష స్వాములు హాజరై స్వామి వారిని కొలిచి తరించారు. మద్యాహ్నం స్వామివారి తిరువీధి కార్యక్రమంలో స్వామి వారి ఉత్సవ విగ్రహం ఊరేగించారు. ఈ సందర్భంగా దీక్షాస్వాములు పేటతుల్లి ఆడి, పలు దేవతా మూర్తుల వేషధారణలో భక్తులను అలరింపజేశారు.

## గోతులు తవ్వారు... మొక్కలు నాటడం మరిచారు

**మన్యంలో కానరాని అవెన్యూ ప్లాంటేషన్**

సీతంపేట, నవంబర్ 16 ప్రభాతవార్త

పర్యావరణం పరిరక్షించడానికి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి కాలుష్యం నియంత్రించడానికి ఏర్పాటు చేసిన అవెన్యూ ప్లాంటేషన్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. సీతంపేట మండలంలో ఉపాధి హామీ పథకం క్రింద కుసిమి జంక్షన్ నుంచి పులిపుట్టి వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి అవసరమైన రోడ్డుకు ఇరువైపులా గుంతలు ఉపాధి హామీ పథకం క్రింద తవ్వించారు. నెల రోజులు సమీపిస్తున్నప్పటికీ ఇంతవరకు మొక్కలు నాటలేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వీటికి అవసరమైన మొక్కలు అందుబాటులో లేకుండానే గోతులు తీసి వృధాగా వదిలేశారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పలువురు వృక్ష సంరక్షకులు కోరుతున్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ నవోదయ పరీక్షకు విశేష స్పందన


వీరఘట్టం, నవంబరు 16 ప్రభాతవార్త
యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన మోడల్ నవోదయ పరీక్షకు విశేష స్పందన లభిం చింది. పరీక్ష నిర్వహించిన అనంతరం నిర్వాహకులు ఫలితాలను కూడా వెల్లడించారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల నుండి టాప్ 5 విభాగంలో పి.గిరీష్ (జి బెలగాం 81.75), సిహెచ్ మోక్షజ్ఞ సాయిశ్రీ (కోటబొమ్మాళి 80), ఎస్.సాయితేజ (బూర్జ 77.5), వై.రోహిత్ శేష్ (కోటబొమ్మాళి 77.5), ఎం.హితిక (ఎల్ ఎన్ పేట మండలం బొర్రంపేట 75) విద్యార్థులు ముందంజలో ఉన్నారు. అలాగే ప్రైవేట్ విభాగంలో టాప్ 5కు సంబంధించి ఏ.వేణు మాధవ్ (గాయత్రి స్కూల్, జి.సిగడాం 85) రఘుచంద్ర (శ్రీవేద స్కూల్ పొందూరు 85), కే.వరుణ్ సాయి (జె వై పబ్లిక్ స్కూల్ శ్రీకాకుళం 80), ఎం.సమన్విత (డిఏవి స్కూల్ పాలకొండ 80), కే.భరత్‌చంద్ర (సంత ఉరిటి 78.75) సాధిం చారన్నారు. అదేవిధంగా కన్సోలేషన్ బహుమతులు సాధించిన వారిలో జనరల్ విభాగానికి చెందిన టాప్ 5లో కె.రాఘవ (తిరుమల సాయి పెదమేరంగి 77.5), ఎస్.దామిని (తిరుమల సాయి 76.25), సిహెచ్ వికాస్ (తిరుమల సాయి పదమేరంగి 76.25), సాయి సుదీప్ (వైస్ స్కూల్ సంతకవిటి 75), గంటా హనుక్ (తిరుమల సాయి పెదమేరంగి 73.75)లు ఉత్తమ మార్కులతో టాపర్లుగా నిలిచారు. అలాగే ప్రభుత్వ విభాగంలో టాప్ 5 లో ఏ.మన్విత్ సాయి దుర్గ (జి.సిగడాం మండలం నాగులవలస జి. సిగడాం 75), ఎస్.జ్ఞాన దీపక్ సిద్ధార్థ (పొందూరు 75), జి.చేతన (ఆమదాలవలస 73.75), చాందిని( జోగివలస 67.5), యశ్వంత్ (పాలకొండ మండలం వాటపాగు 65) లు అధిక మార్కులతో విజయం సాధించినట్లు యుటిఎఫ్ నాయకులు మజ్జి పైడిరాజు, ఏ.స్వామి బాబు బోనంగి దుర్గాప్రసాద్, సూర్యనారాయణలు తెలిపారు. ఈ సందర్భంగా వీరికి బహుమతులను అందజేశారు.

## గ్రంథాలయంలో ఉద్యమకారులకు ఘనంగా నివాళులు

సంతబొమ్మాళి, నవంబర్ 16, ప్రభాతవార

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భం గా సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో ఆదివారం ఉద్యమకారులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఉద్యమకారులైన ఎస్సార్ రంగనాథ్ గాడిచర్ల సహరి సర్వోత్తమరావు, పాతూరు నాగభూషణరావు, అయ్యంకి వెంకటరమణ ఇయ్యాల చిత్రపటాలకు స్థానిక నాయకులు చల్ల జగ్గారావు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలతో నివాళులర్పించారు. హై స్కూల్ విద్యార్థులు రీడర్స్ గ్రంథాలయ అధికారి కే.రామకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప గురు స్వాములకు సన్మానం


ఆముదాలవలస, నవంబర్ 16 ప్రభాతవార్త
కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వామి మాలధారణ దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాస సందర్భంగా ఆదివారం బొబ్బిలిపేట గ్రామంలో సర్పంచ్ గొండు రమణమూర్తి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గొండు రమణమూర్తి మాలధారణ ధరించడంతో బొబ్బిలి పేట గ్రామంలో అయ్యప్ప అభిషేకాలతో పాటు భక్తులు భక్తిశ్రద్ధలతో, శరణు ఘోషతో, అయ్యప్ప పాటలతో బొబ్బిలిపేట గ్రామంలో మారు మోగింది. అయ్యప్ప భక్తులకు అన్న వితరణతో పాటు భక్తులకు వస్త్ర దానం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప గురుస్వాములు ఎడ్ల రమణయ్య గురుస్వామి, తమ్మినేని విద్యాసాగర్(తంబి) గురు స్వామి, తమ్మినేని కృష్ణారావు గురుస్వామి, రాము గురుస్వామి, అన్నెపు సురేష్ గురు స్వాములకు సర్పంచ్ గొండు రమణమూర్తి ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు పలహారంతో పాటు వస్త్ర దానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు కెవి రమణమూర్తి స్వామి, ముద్దాడ గోవిందరావు స్వామి,రేగన సత్యనారాయణ స్వామి,గొండు మురళి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను అందజేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు


పాతపట్నం, నవంబర్ 16 ప్రభాతవార్త:

పాతపట్నం మండలం కాగువాడ గ్రామానికి చెందిన హసనసేన సాహెబ్ మొగల్ దుబాయి దేశంలో కుటుం బ పోషణ నిమిత్తం పనులు నిర్వహిస్తూ జీవిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆ విషయాన్ని గ్రామ పెద్దలు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్ష రూపాయలు సిఎం ఆర్ఎఫ్ చెక్‌ను ఆదివారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా ఎన్డీఏ ప్రభుత్వం నిలుస్తుందని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిధి కోసం ఒక్క దరఖాస్తు అయినా చేయలేదని ఆయన నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు. హసనసేన సాహెబ్ కుటుంబ సభ్యులు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందజేసిన సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి తిరువీధుల మహోత్సవం


కవిటి, నవంబర్ 16 (ప్రభాతవార్త)
మండలం కొత్త వరక గ్రామంలో అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి తిరువీధుల మహోత్సవం ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. కొత్తవరక రాజేంద్ర గురు స్వామి, జగదీశ్ గురు స్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వామికి అలంకారాలు, ప్రత్యేక పూజలు, భజనలు, మంగళహారతులతో కార్యక్రమం వైభవంగా సాగింది. తిరువీధుల సందర్భంగా గ్రామంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి దర్శనంతో ఆధ్యాత్మిక పరవశాన్ని అనుభవించారు. గ్రామంలో పుణ్యశోభను నింపిన ఈ మహోత్సవం భక్తుల హర్షాతిరేకాల మధ్య ముగిసింది.

## నీటి గుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

సంతబొమ్మాళి, నవంబర్ 16 ప్రభాతవార్త


సంతబొమ్మాళి మండలంలో ఇద్దరు చిన్నారుల మృతి ఘటన తీవ్ర కలకలం రేపింది. వంది గుంట గ్రామానికి చెందిన పిల్లలు సుధీర్ (9), ముద్ద అవినాష్ (9)లు మృతి చెందారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, గ్రామస్తులు అందించిన వివరాలు మేరకు ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో తోటి పిల్లలతో కలసి ఆటలాడు కోవడా నికి వెళ్లిన ఈ ఇద్దరు పిల్లలు గ్రామానికి ఆనుకుని ఉన్న పొలంలో పంట సంజీవని నీటి గుంటలో పడిపోయారు. ఇది గమనించిన మిగతా పిల్లలు గ్రామస్తులకు కేకలు వేసి చెప్పినప్పటికి ఇద్దరు చిన్నా రులు అప్పటికే మృతి చెందారు. సుధీర్ తల్లి దండ్రులు రాము, పుష్ప తన కుమారుడు విగత జీవిగా కనిపించడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. అవినాష్ తల్లిదండ్రులు పాపారావు, అనురాధలు కూడా కొడుకు ఇక లేడని కుమిలి కుమిలి రోదించారు. దీంతో వంది గుంట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతి చెందిన ఇద్దరు పిల్లలు ఆదే గ్రామంలోని పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంతబొమ్మాళి ఎస్ఐ సింహాచలం గ్రామానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



## జనసైనికులతో ఆత్మీయ సమావేశం

మెళియాపుట్టి, నవంబర్ 16 ప్రభాతవార్త
పరుశురాంపురం పంచాయతీ నందవ గ్రామంలో గిరిజన సేన కార్యక్రమంలో భాగంగా పంచాయతీ జనసైనికులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పంచాయతీలో ఉన్న గ్రామాల లో ఉన్న సమస్యలు అదే విధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులకు ఓటు నమోదు చేసుకునే విదంగా జనసైనికులు పని చేయాలనీ సూచించడం మరియు రాబోయే స్థానిక ఎన్నికలు కోసం మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సవర రామ్మూర్తి, లక్ష్మిపురం కిరణ్ కుమార్, ఢిల్లీ, సోమేశ్, యాంగ్ కుమార్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ధరణి సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

ఇచ్ఛాపురం, నవంబర్ 16 ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ 12వ వార్డులో ధరణి సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. స్థానిక కస్తూర్బా స్కూల్‌లో జరిగిన ఎన్నికకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి హాజరయ్యారు. అధ్యక్షులుగా జమున, ఉపాధ్యక్షురాలుగా జె.లక్ష్మి, కార్యదర్శిగా జి.ఈశ్వరి, సంయుక్త కార్యదర్శిగా రేవతి, గోపమ్మలను ఎన్నుకున్నారు. రోడ్లు, వీధిలైట్లు సమస్యపై కొండ శంకర్ దృష్టికి సభ్యులు తీసుకెళ్లగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీఓ సంతోష్‌కుమార్, ఆర్‌పిలు నాగమణి, భారతి, రవికుమార్, తిప్పన కూర్మా, పాల్గొన్నారు.



## చేనేత కార్మికులకు సరుకులు పంపిణీ

ఇచ్ఛాపురం, నవంబర్ 16 ప్రభాతవార్త:
మున్సిపాలిటీ పరిధి రత్తకన్న 18, 19, 20వ వార్డుల్లో ఉన్న చేనేత కార్మికులకు రేషన్ సరుకులను పంపిణీ చేశారు. ఇటీవల మొంథా తుపాన్ కారణం గా బాధిత చేనేత కుటుంబాలకు ఉచిత బియ్యంతో పాటు రేషన్ సరుకులను ప్రభుత్వం అందజేసింది. ఈ మొత్తాన్ని 20వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ సుభాష్ రౌళో అందజేశారు. ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బుగత జగన్, లెంక ప్రకాష్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉద్యమకారుల చరిత్ర విషయాలపై ప్రేరణ

కంచిలి, నవంబర్ 16 ప్రభాతవార్త

58వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కంచిలి మండ లం బీపీ కాలనీ గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులకు ఉద్యమకారుల చరిత్ర విషయాలపై ప్రేరణ కల్పించారు. ఎంటీఎస్ ఉపాధ్యాయులు, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డెపు కామేష్‌రెడ్డి, లైబ్రేరియన్ ధర్మా రావు, కొల్లి తాతయ్య స్వామి, మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న కళింగ కోమటి సంఘ నాయకులు


నరసన్నపేట, నవంబర్ 16 ప్రభాతవార్త:
మడపాం వద్ద 108 అడుగుల ఆంజనేయ స్వామిని ట్రస్ట్ బోర్డు చైర్మన్ తంగుడు జోగారావు ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం బోయిన గోవిందరాజులు, జిల్లా సంఘం అధ్యక్షులు సానా షణ్ముఖరావు, శ్రీ కొత్తమ్మతల్లి చైర్మన్ కోరాడ గోవిందరావు, టిడిపి రాష్ట్ర సాధికారిక డైరెక్టర్ జామి వెంకటరావు, నరసన్నపేట సంఘం అధ్యక్షులు ఊన్న వెంకటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త బోయిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు శాసనపురి మధుబాబుతో పాటు తదితరులు దర్శించుకున్నారు.

## రైతుల కష్టానికి న్యాయం చేయండి

**రైతులను కూటమి ప్రభుత్వం విస్మరిస్తోంది : చింతాడ సూర్యనారాయణ**

కొత్తూరు, నవంబరు 16 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రైతులను విస్మరిస్తోందని, 2025 ఖరీఫ్ సీజన్‌లో పంట కోతలు 50 నుంచి 60 శాతం పూర్తయ్యిన ప్పటికీ కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించకపోవడం రైతులకు మహా ద్రోహమని మాజీ పిఎసిఎస్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతాడ సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధరను కూడా ఇంకా ప్రకటించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విత్తనాలు, ఎరువులు రైతులకు సకాలంలో అందకపోవడం వల్ల సాగు తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపారు. కొత్తూరు మండలంలో సుమారు 6 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినప్పటికీ 2 వేల ఎకరాలు మాత్రమే నష్టం జరిగినట్లు చూపించడం రైతులను మోసం చేయడమేనని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్వయంగా శ్రీకాకుళం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, జిల్లాలోనే రైతులు ఇబ్బందులకు గురవడంపై సూర్యనారాయణ విచారం వ్యక్తం చేశారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో పంట కోతల ముందుగానే మద్దతు ధరలు ప్రకటించడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, సబ్సిడీపై యంత్ర సామగ్రి అందించడం వంటి చర్యలు రైతులకు ఊరట ఇచ్చాయని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం రైతుల మద్దతు ధర హక్కును దెబ్బతీస్తూ దళారీ వ్యవస్థలను ప్రోత్సహిస్తోందని, మధ్యవర్తుల ఆధీనంలో రైతులు తక్కువ ధరలకు ధాన్యం అమ్మాల్సిన పరిస్థితి వస్తోందని ఆరోపిం చారు. ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరిచి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, పంటనష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సర్పంచ్ తిర్లంగి కృష్ణమోహన్, జిల్లా క్రిస్టియన్ సంఘం కార్యదర్శి యస్.తమ్మి నాయుడు, మాజీ డిప్యూటీ తహసీల్దార్ గంగరాపు దేవదాసు, మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మురపాక శంకరరావు, మాజీ మండల కార్యదర్శి యస్. వరహాలింగం తదితరులు పాల్గొన్నారు.

## చిదంబరేశ్వరాలయంలో ఎమ్మెల్సీ రామారావు పూజలు


ఇచ్ఛాపురం, నవంబర్ 16 ప్రభాతవార్త:
స్థానిక చిదంబరేశ్వరాలయంలో సింహాద్వారం మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు పూజల్లో పాల్గొన్నారు. అలాగే ఆలయ ఆవరణలో నూత నంగా నిర్మించిన అభిషేకాంజనేయ ప్రతిష్ట మహోత్స వంలో పాల్గొన్నారు. గంగాహారతి, అఖండ దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు రామారావును ఘనంగా సత్కరించారు.

## అమ్మవారి ఆలయ ప్రాంగణంలో రోడ్డు నిర్మాణానికి రూ.25 వేలు విరాళం

పాతపట్నం, నవంబర్ 16 ప్రభాతవార్త:

ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం కోసం పాతపట్నంకు చెందిన వట్టి శ్రీనివాసరావు 25 వేల రూపాయలు విరాళంగా ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావుకు, ఆలయ సిబ్బంది సుధాకరరావుకు అందజేశారు. వట్టి శ్రీనివాస్‌కు పలువురు అభినందనలు తెలిపారు. దాతలు ముందుకు రావాలని, అమ్మవారి సేవలో పాలు పంచుకుని, ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ సన్యాసిరావు కోరారు.




## అయ్యంకి వెంకట రమణయ్యకి ఘన నివాళి

సీతంపేట, నవంబర్ 16 ప్రభాతవార్త
గ్రంథాలయ ఉద్యమకారులు ఆచార్య యస్.ఆర్.రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్యకు ఘన నివాళి అర్పించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం 3వ రోజు శాఖా గ్రంధాల యంలో ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీరాములు మాట్లాడుతూ గణిత శాస్త్రజ్ఞుడైన ఆచార్య షియాలీ రామా మృత రంగనాథన్ గ్రంథాలయాలకు చాలా మేలు చేశారు. ఇతనే ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, డాక్యుమెంటేషన్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌గా పేరు పొందారు. గ్రంథాలయశాస్త్రానికి ఐదు సూత్రాలు రూపొందించి గ్రంథాలయ వర్గీకరణ, నిర్వహణ సులభతరం చేశారు. కోలన్ క్లాసిఫికేషన్ రూపొందించి ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. ప్రపంచ దేశాలు కూడా ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని కొనియాడారు. గ్రంథాలయాధికారి బబ్బురు గణేష్ బాబు, సహాయకుడు రామకృష్ణ పాల్గొన్నారు.

## వీరఘట్టంలో చోరీ

వీరఘట్టం, నవంబర్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టంలోని గెంబలివీధికు చెందిన తంగుడు నరసింహమూర్తి నివాసంలో శనివారం రాత్రి 8 తులాల బంగారం, 20 తులాల వెండి వస్తువులు చోరీకి గురయ్యాయి. అదే రోజు రాత్రి వీరఘట్టంలోని స్వామి అయ్యప్ప నూతన ఆలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా పూజలో పాల్గొనేందుకు కుటుంబ సభ్యులు వెళ్లారు. పూజ అనంతరం కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి తలుపులు తెరిచేసరికి తాళాలు పగలగొట్టినట్లు గుర్తించడంతో దొంగతనం జరిగినట్లుగా తెలుసుకొని వెను వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఘటనా స్థలానికి డి.ఎస్.పి ఎం.రాంబాబు సిఐ ఏ.ప్రసాదరావు ఎస్ఐ జి.కళాధర్ చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. అలాగే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ కూడా సంఘటన స్థలానికి వెళ్లి నిశితంగా వివరాలను సేకరించారు. నరసింహ మూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.కళాధర్ విలేకరులకు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## తాగు నీటి బోరు మోటారుకు మరమ్మత్తులు


సంతబొమ్మాళి, నవంబర్ 16 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మేజర్ పంచాయతీలో తాగునీటి కుళాయిలకు సంబంధించిన బోర్ మోటార్‌కు మరమ్మత్తు పనులు చేసి నీటి సరఫరా చేశారు. గత వారం రోజులు మోటారు పనిచేయక ప్రజలు నీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని స్థానిక సర్పంచ్ లక్ష్మీ అప్పారావు దగ్గరుండి లక్ష్మీపురం వద్ద బోరు మోటర్‌ను బాగు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. సహకరించిన గ్రామ పెద్దలు, సెక్రెటరీ దుంపల శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహేష్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీహార్ గెలుపుతో ఎన్డీయే ప్రభంజనం

**నియోజకవర్గ బీజేపీ సమన్వయకర్త డా.సలాన శరత్ కుమార్**

మెళియాపుట్టి, నవంబర్ 16 ప్రభాతవార్త

బీహార్ గెలుపుతో ఎన్డీయే ప్రభంజనం దేశంలో మళ్ళీ కనిపించిందని నియోజకవర్గ బీజేపీ పార్టీ సమన్వయకర్త సలాన శరత్ కుమార్ అన్నారు. ఇటీవల బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆదివారం స్థానిక మెళియాపుట్టి మండలం మూడు రోడ్ల కూడలిలో బిజెపి పార్టీ నాయకులతో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న 2029 ఎన్నికల్లో సైతం బీజేపీ ప్రభంజనం సృష్టిస్తుందని తెలిపారు. మోదీతోనే దేశం అభివృద్ధి సాధ్యమని దేశంలో అన్ని రాష్ట్రాలు విశ్వసిస్తున్నారన్నారు. నూతన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌తో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెరిగిందని స్థానిక సంస్థలకు కూడా కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం జై బీజేపీ, జై మోదీ అంటూ నినాదాలు చేశారు. సీనియర్ నాయకులు సలానా రాఘవరావు, మండల అధ్యక్షులు రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనజంగి రమేష్,మాజీ మండల అధ్యక్షులు నక్క వెంకట్రావు నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వ్యవసాయంలో సాంకేతికతతో సత్ఫలితాలు

**వ్యవసాయ శాఖాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు**


కోటబొమ్మాళి, నవంబర్ 16 ప్రభాతవార్త:
వ్యవసాయంలో సాంకేతికతతో సత్ఫలితాలు వస్తాయని, రైతులకు అవగాహన పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నా యుడు సూచించారు. ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఇటీవల పదోన్నతి పొందిన వ్యవసాయ శాఖ అధికారులు మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎనిమిదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యను పరిష్కరించడంపై హర్షం వ్యక్తం చేశారు. అన్నివేళలా అన్నదాతలకు అందుబాటులో ఉంటూ సాగు దిగుబడులు పెంచి వ్యవసాయం లాభసాటిగా మార్చాలని మంత్రి సూచించారు. రైతులకు పూర్తి స్థాయిలో సాంకేతిక సలహాలు,అవగాహన కార్యక్రమాలు చేపడతామని మంత్రికి హామీ ఇచ్చారు. ఎనిమిదేళ్లుగా ఎటువంటి పదోన్నతులకు నోచుకోని 22 మందికి డిడిఏల నుంచి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారులుగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో ప్రమోషన్స్ లభించాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నేతలు మంత్రి అచ్చెన్నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. డి.ప్రవీణ్,శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పాతపట్నం, నవంబర్ 16 ప్రభాతవార్త:

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయం నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఆదివారం నిర్వహించారు. ముందుగా గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకట రమణయ్య, గ్రంథాలయ శాస్త్ర పితామహులు ఎస్.ఆర్ రంగనాథన్ చిత్రపటాలకు పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు సైలాడ సతీష్, మానసిక శాస్త్ర నిపుణులు డాక్టర్ జి.రాజేశ్వరావు, ఏఎస్ఐ ఎల్.అప్పారావు, అమర జ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సోమేశ్వరావు, గ్రంథాలయ అధికారిణి డి.సాయమ్మ, విశ్రాంత గ్రంథాలయ అధికారి కాళ్ళ రాజు పూలమాలలు వేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్యల జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని భావి జీవితంలో విద్యార్థులు కూడా ఆ స్థాయికి చేరాలని సూచించారు. ఈ గ్రంథాలయం చాలామంది దాతలు ద్వారా అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా గ్రంథాలయ ప్రాంగణంలోని సమావేశ మందిరాన్ని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎంపీ నిధులతో నిర్మించిందని వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారం : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు


కోటబొమ్మాళి, నవంబర్ 16 ప్రభాతవార్త:
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలను ప్రజలు సంతృప్తి చెందేలా పరిష్కరించేందుకు చర్యలు తీసు కుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్‌లో మాట్లాడి పలు సూచలను జారీ చేశారు. అధికారులు సమస్యను పరిష్కరిస్తారనే నమ్మకంతో ప్రజలు వినతులు సమర్పి స్తారని, అందుకు తగ్గట్టుగానే అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు పదే పదే అర్జీలు సమర్పించే అవసరం లేకుండా ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. విజ్ఞప్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మంత్రి. నాలుగు మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రిని కలిసారు.

## దానాల్లో వస్త్రదానం గొప్పది

కోటబొమ్మాళి, నవంబర్ 16 ప్రభాతవార్త:

కార్తీక మాసంలో వచ్చిన వృశ్చిక సంక్రాంతి సందర్భంగా ఆదివారం కోటబొమ్మాళిలో నిరు పేదలకు తలగాపు ఝాన్సీ మెమోరియల్ నిర్వహకులు వస్త్ర దానం చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రోటరాక్ట్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్, టిడిపి పట్టణ నాయకుడు నౌగాపు నాగరాజు మాట్లాడుతూ, వస్త్ర దానం చేయడం నిజంగా మహా పుణ్య కార్యమని, దశ దానాలలో వస్త్రదానం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, సామాజిక సామరస్యంతో పాటు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత సంతరించుకుం టుందన్నారు. కలియుగంలో పుణ్యం పొందే మార్గం దానధర్మాలు ఒకట న్నారు. ఈ కార్యక్రమంలో తలగాపు ఝాన్సీ మెమోరియల్ వ్యవస్థాపకులు తలగాపు వెంకటరమణ, గాంధీ సేవా సమితి ప్రతినిధులు సకల భక్తుల త్రినాథ్, శ్రీనివాస్, సూరిబాబు, భాస్కర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉద్యమించాలి.. హక్కులను సాధించుకోవాలి.. దళిత నేతల పిలుపు..

చీపురుపల్లి నవంబర్ 16, ప్రభాతవార్త



దళితుల సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించి హక్కులను సాధించుకోవాలని దళిత సంఘాల నేతలు పిలుపు నిచ్చారు. ఆదివారం చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో సామూహిక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు దళిత ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు సీనియర్ నాయకులు పాల్గొని దళితులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు సహకరించుకొని ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దళిత కులానికి చెందిన పలువురు ప్రముఖులను క్రీడాకా రులను ప్రశంసించి జ్ఞాపికలు అందజేశారు. పలు సంఘాల నాయకులు రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి: ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు

నెల్లిమర్ల, నవంబర్ 16 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు) డిమాండ్ చేశారు. ఆదివారం వివిధ గ్రామంలో జరిగిన కోటి సంతకాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్సీ సురేష్ బాబు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వల్ల పేద ప్రజలకు వైద్యం దూరమవుతుందని అన్నారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వము నడపడం వలన ఉచిత వైద్య విద్యతో పాటు పేద ప్రజలకు ఉచిత వైద్యం కూడా అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. వైఎస్ఆర్సిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ధవళ లక్ష్మణరావు. మొయిద సర్పంచ్ అట్టాడ కృష్ణ.. వైసిపి నాయకులు జమ్మూ సూర్యసత్యం. చనమల్ల గౌతమి. పి శ్రీను. ధర్మ. ఎం లక్ష్మణరావు. మీసాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ద్వారా పేదలను ఆదుకోవడం హర్షణీయం : ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట,నవంబర్16, ప్రభాతవార్త



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదుకోవడం హర్షణీయమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.ఆదివారం ఎస్.కోట లోని సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల ఎస్.కోట పీఏసీఎస్ చైర్మన్‌గా నియమితులైన జీఎస్.నాయుడును సాలువా కప్పి ప్రశం సా పత్రాన్ని అందజేసి సన్మానించారు. ఎస్.కోట రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వరలక్ష్మీ,టీడీపీ నాయకులు బీశెట్టి అరుణ,బోనంగి జ్యోతి, బీజేపీ నాయకులు దొడ్డి సూర్యారావు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఆరుబయట చెట్టునీడలో విద్యార్థులకు బడిపాఠాలు

### సర్కార్ పాఠశాల భవనాలు లేక ఇక్కట్లు

సాలూరు నవంబర్ 16 ప్రభాతవార్త



సాలూరు మండలంలో ఉన్న కొన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల భవనాలు లేకపోవడంతో ఉపాధ్యాయులు చెట్టునీడలో విద్యార్థులకు పాఠాలు బోధించవలసిన పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే గంగన్న దొరవలస, చీపురు వలస, జిల్లేడు వలస గ్రామాల్లో పాఠశాల భవ నాలు లేక వంటశాలలో ఇంకా ఆరుబైట చెట్టు నీడలో ప్రభుత్వ పాఠశాల బడి పిల్లలు చదువులు కొనసాగిస్తున్నారు.ఈ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల పక్కా భవనం లేకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై గిరిజన సంక్షేమశాఖ మంత్రి అలాగే సంబంధిత అధికారులు స్పందించి కొత్త ప్రభుత్వ పాఠశాల భవనాలు నిర్మించే విధంగా దృష్టి సారించాలని వారు కోరారు. నాయకులు జన్ని ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

రామభద్రపురం, నవంబర్ 16 ప్రభాతవార్త



శాఖా గ్రంథాలయం రామభద్రపురంలో 58వ జాతీయ గ్రంథాల య వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులైన డా.ఎస్.ఆర్.రంగనాధన్ అయ్యంకి వెంకటరమణయ్య, జయంతి రామ లక్ష్మణమూర్తి, పాతూరి నాగభూషణం మొదలైన వారి గురించి, వారు గ్రంథాలయ ఉద్యమానికి చేసిన సేవలు గురించి లైబ్రేరియన్ బి.సత్యవాణి విద్యార్థులకు వివరించడం జరిగింది. తదుపరి విద్యార్థులచే గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నీతికథల పుస్తకాలను చదవడం జరిగింది.

## వైద్య కళాశాలను ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలి..

దత్తిరాజేరు, నవంబరు 16, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలయం ప్రైవేటీకరణ చేయకుండా ఆపాలని వైఎస్ఆర్ పార్టీ యువజన నాయకుడు దత్తి చిరంజీవి అన్నారు వైయస్సార్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య ఆదేశాలతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వంగర గ్రామంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలతో సంతకాలు పెట్టించడం జరిగింద న్నారు. ప్రజలు సంతకాలతో ప్రైవేటీకరణ నిలుపుదల చేస్తారని పిలుపునిచ్చారు.

## ఉద్యోగులు నిరంతరం సేవకే కాకుండా మానసిక ఉల్లాసం ఉండాలి..

బొబ్బిలి నవంబరు 16 ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగులు ఎల్లప్పుడూ కార్యాలయంలో బిజీగా ఉంటూ కాలాన్ని వెల్లపిస్తారు వీరికి కుటుంబ సభ్యులతో తోటి సిబ్బందితో ఆహ్లాదకర వాతావరణం ఉండాలంటే ఎలాంటి కార్తీక నిర్వహిం చడం చాలా ఉపయోగంగా ఉంటుందని సబ్ ట్రెజరీ ఆఫీసర్ పివి పద్మనాభం అన్నారు. స్థానిక సింహాల తోటలో ఏర్పాటుచేసిన కార్తీక వనభోజనాలు పెన్షనర్లు ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎన్జీవోలు పాల్గొని ఆత్మీయ సమ్మేళనం కొనసాగించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోటరీ రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ ఎల్లప్పుడూ దయనందన కార్యక్రమంలో పాల్గొనలేక ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్షనర్లు తమ యొక్క విధి జీవితాన్ని వెళ్ళగొట్టుకున్నారు. శ్రీనివాస రావు చిలకలపల్లి ఎన్జీవో నాయకులు రామారావు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రొంపల్లిలో సిఐ పల్లె నిద్ర

రామభద్రపురం , నవంబరు 16 ప్రభాతవార్త



రామభద్రపురం మండలం పరిధిలోని రొంపల్లి గ్రామంలో శనివారం రాత్రి బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణరావు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక యమ్పీటిసి సభ్యుడు భవిరెడ్డి శంకరరావుతో కలిసి స్థానిక రామ మందిరం వద్ద గ్రామస్తులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,వాటికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.ఖైనీ,గుట్కాలు మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాలు వాడిన,అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక సచివాలయంలో పల్లె నిద్ర చేశారు.

## పిలిచి అవమానించారు......... ఇదేమి మిత్ర ధర్మం?

గజపతినగరం, నవంబర్ 16 (ప్రభాతవార్త)



స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం( పిఏసిఎస్) వద్ద ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మిత్రపక్షాలైన బీజేపీ, జనసేన నాయకులు కూడా హాజరయ్యారు. జనసేన, టిడిపి నాయకులను వేదికపైకి పిలిచి బీజేపీ నాయకులను పిలవకపోవడంతో మండల పార్టీ అధ్యక్షులు మేకలోటి భాస్కరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిలిచి అవమానించడమేనని? మిత్ర ధర్మం అంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో కూడా వేయక పోవడాన్ని కూడా ఆయన తప్పుబట్టారు.

## తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంకు పోటెత్తిన భక్తులు

### దేవస్థానం ఈఓ బంద్ధమూడి శ్రీనివాస్-స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు

గరుగుబిల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త



: పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో వెంచేసియున్న స్వయం భు ఉత్తరాంధ్ర తిరుపతిగా పేరు గాంచిన శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తికమాసం ఆఖరి ఆదివారం సందర్భంగా ఆయా ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం సుప్రభా తసేవ, అభిషేకములు, పూజా కార్యక్రమాలు జరిగాయి. శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకు నేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఇబ్బందులకు గురికాకుండా ఉండేలా భారీ క్యూలై న్లు, త్రాగునీటి సదుపాయంను దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బంద్దమూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. సుమారు ఎనిమిది వేల మంది భక్తులు స్వామివారిని దర్శిం చుకున్నారు. తోటపల్లి టెంపుల్ డెవలెప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థా పకులు డాక్టర్ డొల్లు పార్వనాయుడు, మార్కొండ పకీరునాయుడు, మోసంగి ప్రకాశరావు, తామాడ దుర్గారావు, మార్కొండ వాసుదేవ రావు, మార్కొండ గౌరునాయుడు, శ్రీవారి సేవకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

వేపాడ, నవంబరు16, ప్రభాతవార్త



పుట్టినరోజును పురస్కరించుకొని దుప్పట్లు (రగ్గులు) పంపిణీ చేసిన డ్రిల్ మాస్టారు వంటాకు దేముడు ఆదర్శప్రాయుడు, అభినందనీయు డని నీలకంఠరాజపురం గ్రామ సర్పంచ్ గొలివాడ దేవి కొనియాడారు. మండలంలోని నీలకంఠరాజపురం గ్రామంలో 50 మంది వృద్ధ పేదలకు రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేముడు మాస్టారు మాట్లాడుతూ పుట్టినరోజున పేదలకు ఏదో ఒక రకంగా ఉపయోగపడాలన్న ఉద్దేశంతో చలికాలం దృష్ట్యా పెట్టుకొని రగ్గులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే పారిశుద్ధ్య కార్మికుల కు ఏక రూపదుస్తులను పంపిణీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

## పాచిపెంటలో ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పాచిపెంట, నవంబర్ 16,ప్రభాతవార్త



పాచిపెంట మండల కేంద్రంలో గ్రంథాలయ అధికారి లైబ్రరియన్ కే ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో వారోత్స వాల సందర్భంగా జ్యోతిని వెలిగించి గ్రంథాలయా భివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐటి యు నాయ కులు కోరాడ ఈశ్వరరావు అన్నారు. గ్రంథాలయం కోసం వారి అభివృద్ధి కోసం పాటుపడినటువంటి నాయకులకు లక్ష్మణరావు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మన్మధరావు మాస్టారు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధి కోసం దాతలు మంచి మంచి పుస్తకాలు ఇచ్చేందుకు ముందుకు రావాలని శాస్త్రీయ అవగాహన కోసం కృషి చేయాలని కోరారు. గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ లైబ్రరీ యన్ ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వరస మారుతున్న వనభోజన కార్యక్రమాలు

### కుల సంఘ సమావేశాలకు వేదికలుగా పిక్నిక్‌లు

గరివిడి నవంబర్, 16 ప్రభాతవార్త

వనభోజన కార్యక్రమా లు వరస మారు తున్నాయి. కుల సంఘాల సమావేశాల వేదికలుగా పిక్నిక్‌లు నిలుస్తున్నాయి. బంధు మిత్రులతో కలసి వనాల్లో వంటలు చేసుకొని, ఉసిరి చెట్టు కింద విందారగించి ఆనందోత్సాహాలతో గడుపుకొని తమ ఆత్మీయ తలు పంచుకొనే పిక్నిక్ కార్యక్రమం నేడు కేవలం కుల సంఘాల సమావేశాలు వేదికలుగా మారిపోతుండటం గర్హనీయం. ఎవరి సామాజిక వర్గం వారు పిక్నిక్ లు ఏర్పాటు చేసుకొని సంఘ సామాజిక,రాజకీయ ఎదుగుదల కోసం ప్రసంగాలు చేసుకొని ,తీర్మానాలు జరుపు కోవడం ఎంతైనా విచారకరం. వనబోజన తంతు మారే పరిస్థితి ఏర్పడటం బాధాకరం. తరం మారుతున్న తరుణంలో కుల సంఘాల సమావేశాలు గా వనబోజన కార్యక్రమాలు మారడం విచారకరం. మున్ముందు అయినా గతంలో మాదిరిగా పిక్నిక్‌లు ఆహ్లాదకరమైన వాతావరణంలో కుల రహిత వనభోజన కార్యక్రమంగా రూపుదిద్దుకోవాలని ఆశిద్దాం. సామాజిక వర్గాలు కాకుండా కేవలం ఆత్మీయులు,బంధుమిత్రులు తో పిక్నిక్ లు నిర్వహించి పిక్నిక్ నిర్వచనానికి అర్థం చేకూరేపరిస్థితి కల్పించాలని అభిలషిద్దాం.

## ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులు :ఎంఈఓ సూర్యనారాయణమూర్తి

### నెల్లిమర్లలో ఘనంగా ఉపాధ్యాయుల కార్తీక్ వన సమారాధన

నెల్లిమర్ల, నవంబర్ 16, ప్రభాతవార్త



ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులు అని మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయుల సూర్య నారాయణ మూర్తి అన్నారు. నెల్లిమర్ల మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక రివర్ వ్యూ బంగ్లా సమీపంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ లు సూర్యనారాయణమూర్తి, జ్ఞాన శంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయుల ఉద్దేశించి సూర్యనారాయణమూర్తి మాట్లాడారు. ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసి ఇటు అధికారుల నుంచి పాటు విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు అందుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా వారిని తీర్చిదిద్దేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయ సంఘాలన్నీ సంయుక్తంగా కార్తీక్ వన సమారాధన నిర్వహించడం శుభపరిణామని అన్నారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ, జ్ఞాన శంకర్, పూర్వపు ఎంఈఓ అంబల్ల కృష్ణారావు, రిటైర్డ్ ఎంఈఓ ఈపు విజయ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగిం చారు. కార్యక్రమానికి మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, ఎంఆర్సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఉపాధ్యా యులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, గీతా లాపనతో కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది.రామా రావు,మార్క్ఫెడ్ డి.ఎం వెంకటేశ్వరరావు ,సీఈఓ నారాయణరావు రైతులు పాల్గొన్నారు.

## 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం :మంత్రి "కొండపల్లి"



గజపతినగరం, నవంబర్ 16, (ప్రభాతవార్త)

ఈ ఏడాది జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యమని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక పిఏసిఎస్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ఏడాది 3 లక్షల 34 వేలు టన్నులు కొనుగోలు చేసామని, ఈ ఏడాది 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కనీస మద్దతు ధర క్వింటాకు –కామన్ వెరైటీ 2369 రూపాయలు, గ్రేడ్ ఏ 2389 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందన్నారు .ఇది గత ఏడాది కంటే 69 రుపాయలు ఎక్కువ అన్నారు. ధాన్యం సేకరణ కు జిల్లాలో 382 కొనుగోలు కేంద్రాలను , 261 క్లస్టర్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రైతుసేవా కేంద్రం లో సేకరణకు అవసరమగు సామగ్రిని సిద్ధం చేయడం జరిగిందన్నారు. అలాగే గోనె సంచులు, వాహ నాలను సిద్ధం చేయడం జరిగిందని, ఈ వాహనాలన్నీ జి.పి.ఎస్ పద్ధతిలో పని చేస్తాయన్నారు. 159 మిల్లు లను గుర్తించడం జరిగిందని, వాటి సామర్థ్యాన్ని బట్టి ధాన్యం సిద్ధం చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది ఆర్.ఎస్.కేలలో ఉండే తేమ యంత్రాలనే మిల్లుల వద్ద కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. ధాన్య సేకరణ చేసిన 48 గంటల్లోనే చెల్లింపులు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో 89789 75284 కంట్రోల్ రూం ఏర్పాటు చేయడమైనదని, మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసామని తెలిపారు. అలాగే సేకరణ పై 1967 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ ఒక్క రైతు కు నష్టం జరగకుండా సేకరణ చేయడం జరుగుతుందని చెప్పారు. మాజీ మంత్రి పడాల అరుణ, ఏ.ఎం.సి చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, పిఏసిఎస్ అధ్యక్షులు లెంక బంగారు నాయు డు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి,డి.ఆర్.ఓ శ్రీనివాసమూర్తి , పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ బి.శాంతి , జిల్లా పౌర సరఫరాల అధికారి మురళీ, డి.సి.ఓ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామా రావు,మార్క్ఫెడ్ డి.ఎం వెంకటేశ్వరరావు ,సీఈఓ నారాయణరావు రైతులు పాల్గొన్నారు.

## బాడంగి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు

బాడంగి, నవంబర్ 16, (ప్రభాతవార్త)



రెండవ రోజు గ్రంథాలయాధికారి ఆర్ దుర్గా ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ముఖ్య సభ్యులైన వై.వి బాబు ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమ నాయకులు వారి సేవలను స్మరించుకొనుట జరిగినది అనంతరం వక్తృత్వ పోటీలు నవంబర్ 14 నుండి20 వరకు నిర్వహించే వివిధ కార్యక్రమాలు మరియు విద్యార్థిని విద్యార్థులకు వివిధపోటీలలో భాగంగా 3వ రోజు గ్రంథాలయ ఏర్పాటుకు, అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసిన గ్రంథాలయ ఉద్యమ నాయకులు అయ్యంకి వెంకట రమణ, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు, ఆర్ రంగనాథ్, పాతూరి నాగభూషణం, వావిలాల గోపాల కృష్ణయ్య, జయంతి రామలక్ష్మణ మూర్తి వారి చిత్రపటాలకు పూల మాలతో అలంకరించి వారు చేసిన ఎన్నో సేవలు గుర్తుకు తెచ్చుకొని వారిని స్మరించుకోవడం అలాగే విద్యార్థిని విద్యార్థులకు నేటి యువత పై మాదక ద్రవ్యాలు ప్రభావం అనే అంశం పై ఉపాద్యాయులు వై.రవి బాబు మరియు నారాయణ మూర్తి సార్ ఆధ్వర్యంలో వక్తృత్వం పోటీలు నిర్వహించడం జరిగింది ఇందులో గెలుపొందిన వారికి నవంబర్ 20 వారోత్సవాలు ముగింపు వేడుకలలో బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.

## గొల్లాం గ్రామంలో నిర్వహించిన ఎల్ఎస్ ఆస్పత్రి వైద్య శిబిరానికి విశేష స్పందన

లక్కవరపుకోట, నవంబర్ 16, ప్రభాతవార్త




మండలంలోని గొల్లాం గ్రామంలో ఆదివారం విశాఖ పట్నం సుజాత నగర్‌లో ను అలాగే బొద్దాం కేంద్రం గా సేవలు అందిస్తున్న ఎల్ ఎస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఆర్ వి సంతోష్ నాయుడు డాక్టర్ కళ్యాణి డాక్టర్ అశోక్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం కీ విశేష స్పందన లభించింది ఈ శిబిరంలో 115 మంది రోగులకు పాల్గొనగా వారకీ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా వైద్య పరీక్షలు మందులు పంపిణీ చేశారు. అలాగే రాయితీపై ఆస్పత్రిలో అందించే వైద్య సేవలను వారికిరోగులకు వివరించారు. అలాగే బీపీ, షుగర్ వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్ నాయిడు తెలియజేసారు. ఈ వైద్య శిబిరం విజయవంతానికి గ్రామ పెద్దలు యువత తదితరులు సహకరించారు వారికి డాక్టర్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## అంతర్జాతీయ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకోవాలి

### ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

### కొండ వెలగాడలో ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

### ..ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన విజయనగరం జిల్లా క్రీడాకారులు

నెల్లిమర్ల, నవంబర్ 16 ప్రభాతవార్త




అంతర్జాతీయ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొండవెలగాడలో మూడు రోజులు పాటు నిర్వహించిన 12వ రాష్ట్ర స్థాయి మెన్ అండ్ ఉమెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. విజేతలకు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నీలంశెట్టి లక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, నగరపంచాయతీ అధ్యక్షులు లెంక అప్పలనాయుడు, టిడిపి నాయకులు దంతులూరి అజయ్ బాబు చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పతకాలు సాధించిన కొండవెలగాడలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం శుభపరిణామని చెప్పారు. త్వరలో గ్రామంలో ఏర్పాటు చేసిన జిమ్ ని పరిశీలించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. ముందుగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సత్యజ్యోతి ఆత్మశాంతించాలని మౌనం పాటించారు. విజయనగరం క్రీడాకారులు సత్తాచాటారు. ఉమెన్, మెన్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ సాధించారు. ఉమెన్స్ విభాగంలో బెస్ట్ వెయిట్ లిఫ్టర్ గా విజయనగరం జిల్లా కొండవెలగాడ క్రీడాకారిణి సుస్మిత నిలిచారు. అలాగే మెన్స్ విభాగంలో కడప జిల్లాకు చెందిన రవిశంకర్ బెస్టు లిఫ్టర్ గా సత్తా చాటారు. వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు చల్లా రాము, వల్లూరు శ్రీనివాసరావు, అట్టాడ లక్ష్మనాయుడు, టిడిపి నాయకుడు మోయిదా సత్యనారాయణ (శ్రీను ) పాల్గొన్నారు.

## 10 లక్షల కోట్ల భారం మోపారు : మంత్రి "కొండపల్లి"

గజపతినగరం, నవంబర్ 16( ప్రభాతవార్త)



గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వెళ్తూ వెళ్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పై పది లక్షల కోట్ల భారాన్ని మోపారని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. స్థానిక పిఏసిఎస్ వద్ద ఏర్పాటుచేసిన ధాన్యము కొనుగోలు కేంద్రం ప్రారం భోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. గత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని, ఇప్పుడు దాన్ని సరి చేయడం తలకు మించిన భారం అవుతుందన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. యూరియా పై అనవసరమైన రాద్ధాంతం చేసి, ఇదే పిఏసిఎస్ పై వైకాపాశ్రేణులు దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. గత ఏడాది 12 వేల టన్నుల యూరియా అందజేయగా, ఈ ఏడాది 13 వేల టన్నుల యూరియా అందజేశామన్నారు. కొద్ది రోజులు యూరియా సరఫరాలో జాప్యము జరగగా, దాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని వైకాపా చేసిన ఆలోచన దుర్బుద్ధితో కూడుకున్నదన్నారు. విశాఖలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి, అలాగే ఉత్తరాంధ్రకు పారిశ్రామికంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం పదిమంది ఒకటిగా ఏర్పడి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### ఆశ్చర్యానికి గురిచేసిన మర్రపు వ్యాఖ్యలు

అయితే, ఇదే సభలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ మర్రపు సురేష్ మాట్లాడిన మాటలు సభికులను కొంత ఆశ్చర్యానికి గురిచేశాయి. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అంటే ఇష్టం ఉన్నా.. లేకపోయినా.. కూటమి సిద్ధాంతం ప్రకారం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందనే వ్యాఖ్యలు అందరిని ఆశ్చర్యపరిచాయి. దీంతో సభలో కొద్దిసేపు గుసగుసలు వినిపించాయి. అయితే ఆయన వెంటనే సర్దుకుని ఇది ఒక ఉదాహరణ గా చెప్తున్నాను, మంత్రి శ్రీనివాస్ అంటే ఇష్టం లేక కాదు. మన కూటమి నాయకులు కలిసికట్టుగా, ఎంత గట్టిగా పని చేయాలన్న దానికోసమే చెప్పాను మాత్రమే మరో ఉద్దేశం కాదు అంటూ సెలవిచ్చారు.

## జోరుగా మటన్,చికెన్, ఫిష్ బిజినెస్

### పిక్నిక్ సీజన్ కుషీగా నాన్ వేజ్ పార్టీస్ ..రూల్స్ పాటించని దుకాణ్ ఓనర్స్..తూతూ మంత్రంగా ఆఫీసర్స్ విజిట్స్

సాలూరు నవంబర్ 16 ప్రభాతవార్త



సాలూరు పట్టణ పెద్దమార్కట్‌లో మేక,గొర్రె, కోడి, చేప మాంసాహార దుకాలు అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఇంకా ఈ మధ్యన సందులు గొందల్లో అనేక చిన్న చితక దుకాణాల్లో మటన్, చికెన్,ఫీష్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఇది ఓకే గాని అసలు వియానికి వద్దాం ముందుగా మటన్ గురించి ఆరా తీస్తే అసలు చచ్చిన మేకల లేక చంపిన మేకమాంసం కొంటున్నామనే కన్ఫ్యూజన్ లో జనాలు మటన్ కోసం దుకాణాల వద్ద ఎగబడడం పెద్ద హైలెట్. అలాగే ఇంకా హొటల్స్‌లో వేటమాంసం అనే మాట మర్చిపోలడం చాలా బెటర్ ఇది ఎలాగూ ఓపెన్ సీక్రెట్.ఇంకా చికెన్,ఫిష్ విక్ర యాల్లో కూడ చాలా పెద్దమోసాలు జరుగుతున్నాయని పలు ఆరోపన లు వినిపిస్తున్నాయి. అసలు మటన్ షాపుల రూల్స్‌పై ఒక లుక్కేస్తే దిమ్మ తిరిగే నిజాలు బయటకు వచ్చి మైండ్ బ్లాక్ అవుతుంది. ఎందు కంటే ప్రజల హెల్త్‌కు సంబంధించింది కాబట్టి ఎంతో స్టిక్ట్ రూల్స్ పాటించాల్సిన హెల్త్ ఆఫీసర్స్ లైట్ తీసుకొని కొద్దిగా ఫైన్ వేసి వార్నింగ్ ఇచ్చి వదిలేదిస్తున్నారని టౌన్‌లో టాక్ నడుస్తుంది. దీంతో నాన్ వేజ్ దుఖాణ యజమానులు జనాల జేబులకు చిల్లు పెడుతుంటే తరువాత హస్పెటల్‌లో డాక్టర్స్ రోగానపడిన వారిచేతిలో మెడిషన్ బిల్ పెడు తున్నారు. ఇదిఇలా ఉంచితే అసలు మేక,గొర్రె మాంసం అమ్మకాలు జరపాలంటే దుకాణ యజమానులకు మున్సిపాల్టీ ఇచ్చే రూల్స్ ఏమిటో ఒక కన్నెద్దాం. మొదటిగా దుకాణదారుడు మున్సిపల్ అధికారుల వద్ద ట్రేడ్ లైసెన్స్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.అలాగే పబ్లిక్ హెల్త్ విభాగం ఆఫీసర్ అలాగే వెటర్నరీ డాక్టర్ (పశు వైద్యడు) సమక్షంలో కమేళాలో వారి సర్టిఫికెట్ ఆమోద ముద్ర వేసిన తర్వాత మేక ఇంకా గొర్రె మాంసం విక్రయించాలనే గట్టి నిబంధనలు ఉన్నాయి. మున్సి పాల్టీ ఈ ప్రోసెస్ కోసం గతంలో పట్టణ సమీపంలో వేగవతి నదిదగ్గర నీలాటిరేవు వద్ద కమేళా(జంతు వధశాల)ను మున్సిపల్ నిధులతో నిర్మించి వాడుకులో తేకుండా అధికారులు ఎప్పుడో మరిచిపోయారు.అలాగే ఇప్పుడున్న ఉరుకులు పరుగులు జీవనవిధానంలో ఇష్టారాజ్యాంగ అమ్మేవాడు రూల్స్ బ్రేక్ చేస్తూంటే కొనేవాడికి టైంలేకపోవడంతో నిల్వఉన్న కుళ్లిన గొర్రె మేక మటన్ కొని జనాల హెల్త్ పణంగా పెట్టి మోసపోతున్నారు. అలాగే టౌన్ లో చిన్నపెద్ద కలిపి ఒక 50 మటన్, చికెన్,ఫీష్ దుకాణాలు,షాపుల ఉంటే ఓనర్స్ ఏ మాత్రం రూల్స్ పాటిస్తున్నారో అని అప్పుడప్పుడు పబ్లిక్ హెల్త్ విభాగం ఆఫీసర్స్ కు గుర్తొస్తుంది.దీంతో అక్కడకు హడావడిగా అధికారి బృందం చేరుకొని కుళ్ళిన నిల్వఉన్న మటన్,చేపలు, చికెన్ గుర్తించి వారికి వార్నింగ్ ఇచ్చి చిన్న ఫైన్ వెసి తరువాత డంపింగ్ యార్డ్ లో పాతిపెట్టడం ముడుపులు అందుకొని మమ అనిపించి డ్యూటీ ముగించేస్తారు.మరలా కథ మొదటికి రావడం అధికారుల ఎన్నిసార్లు వార్నింగ్ ఇచ్చినా మాంసాహర దుకాణ ఓనర్స్ డోంట్ కేర్ గా మున్సిపల్ అధికారులకు సవాల్ విసురుతూ వ్యాపారం చేయడం హైలట్ గా చెప్పుకోవచ్చు.

### బారీ ఫైన్ వేసి లైసెన్స్ క్యాన్సల్ చెయ్యాలి పబ్లిక్ టాక్ ..

ఇలా జనాలను మోసం చేసే నాన్ వెజ్ దుకాణాలపై కఠినమైన రూల్స్ పెట్టాలని వార్నింగ్‌లతో సరిపెట్టక బారీ ఫైన్ వేసి స్టార్స్ (చుక్కలు) చూపెట్టాలని టౌన్‌లో పబ్లిక్ టాక్ నడుస్తుంది. అలాగే పలుమార్లు నిల్వ ఉంచిన కుళ్ళిన మాంసాహర విక్రయాలు జరిపే దుకాణ,షాపుల లైసెన్స్ క్యాన్సిల్ చేసి క్లోజ్ చెయ్యాలని జనాలు డిమాండ్ చేస్తున్నారు.అలాగే మున్సిపల్ అధికారులు ప్రజల ఆరోగ్యం గురించి శుభ్రత పరిశుభ్రత ఎలా ఉండాలో ర్యాలీలు చేపట్టి ఫోగ్రామ్స్‌లో మెసేజ్‌లు ఇవ్వడం కాదు డామేజ్ అయినా మాంసాహరాలు తిని జనాలు హెల్త్ పాడైపోకుండా చూసే భాద్యత ఆఫీసర్స్‌కు ఉందని ప్రజలు గుర్తుచేస్తున్నారు. అంతే కాకుండా కార్తిక మాసం ఎండ్ అవడంతో పిక్నిక్ సీజన్ స్టార్ట్ అవుతున్న నేపథ్యంలో టౌన్ లో ఉన్న మటన్, చేపలు,చికెన్, షాపులు దుకాణాల పై అలాగే నాన్ వేజ్ హొటల్స్ పై పబ్లిక్ హెల్త్ విభాగం ఆఫీసర్లు కొరడా ఝులిపించి కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రతిరోజు ముక్కలేనిదే ముద్దదిగని నాన్ వేజ్ భోజనప్రియులు ఇంకా ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

17-11 pg 9.qxd:17-11 pg 9.qxd 1/1/02 6:19 AM Page 1






## అమ్మాయిలు దూసుకుపోతున్నారు!

కాలం, పరిస్థితులకు అనుగుణంగా నడుచుకునే మిలీనియల్స్ పక్కకు నెత్తి... 'మీరు నెమ్మదస్తులు. ట్రెండ్ సెట్ చేయాలన్నా, దాన్ని కొనసాగించాలన్నా మేమే ముందుంటాం' అంటూఅన్ని విషయాల్లోనూ దూసుకుపోతున్నారు జెన్ జీ అమ్మాయిలు. ఒకటా రెండా ఇంటి నుంచి పనిచేసే ప్రాంతాల వరకూ వీళ్ల తీసుకొచ్చిన ఎన్నో మార్పులు. అన్నింటితోనూ శభాష్ అనిపించుకున్నారు. ధైర్యవంతులు, భవిష్యత్ మీద వీళ్లకు ఎంత స్పష్టత అంటూ ప్రశంసలు అందుకున్నారు. అందుకే జైన్ జీ అమ్మాయిల జీవనశైలినే మిలీనియల్స్ కూడా ఫాలో అవ్వడానిక్ ఆసక్తి చూపిస్తున్నారు. ఇన్ని విషయాల్లో ముందున్న వారు... స్నేహం విషయంలో మాత్రం వెనకబడుతున్నారట. పాత స్నేహితుల్ని మరచిపోతున్నారట. జీవనశైలిలో మార్పులు, అలవాట్లు, అభిరుచులు మారడమే ఇందుకు కారణం అంటున్నారు. వయసు పెరిగేకొద్దీ వీటిలో మార్పులు సహజమే... దీనికోసం పాత కోసం కంపాటబిలిటీ లేదని విడిపోవడం ఎంత వరకూ సమంజసం? కమ్యూనిటీ బిల్డింగ్, విస్తృత పరిధి పేరుతో ఇలా బంధాలను వదులుకుంటూ పోతే... మంచి స్నేహితుల్ని ఎలా సంపాదించు కుంటారు? ఒక్కసారి ఆలోచించండి అంటున్నారు రిలేషన్ షిప్ నిపుణులు.

## ఆందోళనకి చెక్ చెప్పొచ్చు..

రోజూ ధ్యానం చేస్తే... మనసు నెమ్మదిస్తుంది. భావాలు నియంత్రణలో ఉంటాయి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. ఇలా చెప్పుకొంటూ పోవాలె కానీ దీనివల్ల వచ్చే ప్రయోజనాలు బోలెడు. కానీ ఆచరణలోకి వచ్చేటప్పటికి వెనకడుగు వేస్తాం. ఎందుకంటే పెద్దా చిన్నా తేడా లేకుండా ఇప్పటితరం మహిళలందరికీ సమయంతో పరుగులే. ఈ



జీవనశైలి పర్యవసానమే మానసిక సమస్యలు. ఇవన్నీ ఎంత సతమతం చేస్తున్నా... పనుల నుంచి తీరిక దొరకడం లేదంటూ వ్యాయామం చేయాలంటే దీన్ని కూడా రేపూ, ఎల్లుండీ అంటూ వాయిదాలు వేస్తుంటాం. అలాంటి వారిని 'మైక్రో మెడిటేషన్' చేయమంటు న్నారు నిపుణులు. అంటే.. ఆలోచనల ప్రవాహంలో కొట్టుకుపోతున్నప్పుడు, వృత్తిగత నిర్ణయాలు తీసుకునేటప్పుడు, సమావేశాలకు ముందు, ఒత్తిడీ, ఆందోళన, డిప్రెషన్ చుట్టు ముడుతున్న సమయాల్లో ఉన్న చోటును, చేస్తున్న పనిని కొన్ని నిమిషాల పాటు విడిచిపెట్టి... శ్వాస మీద ధ్యాస పెట్టమంటు న్నారు. దీనికి గంటలకొద్దీ సమయం కేటాయించాల్సిన అవసరం లేదు. ప్రత్యేక గది, వాతావరణంతోనూ పనిలేదు. ఉన్నచోటే 30 సెకన్ల నుంచి 5 నిమిషాల వరకు కళ్లు మూసుకుని ప్రశాంతంగా ఉంటే చాలు. సాధారణంగా మెడిటేషన్ అంటే 30 నిమిషాల నుంచి గంట వరకూ చేయమంటారు కదా. కానీ ఈ విధానంలో ఐదు నిమిషాలు ధ్యానం చేస్తే చాలు... ఫలితం ఉంటుంది. నిపుణులు అంటున్నారు. అందుకే దీన్ని మైక్రో మెడిటేషన్ అంటున్నారు. దీనివల్ల మనసుకు సాంతంగా కలుగుతుంది. ప్రస్తుతం మీదకు దృష్టి మరలుతుంది. ఒత్తిడి హార్మోన్ల విడుదల తగ్గుతుంది. దాంతో మానసిక సమస్యల నుంచి బయట పడొచ్చు, చేసే పనిలో ఉత్పాదకత మెపెరుగుతుందట. దీన్ని మైండ్‌ఫుల్నెస్ టెక్నిక్‌గానూ చెబుతున్నారు.



## మహిళలకు ఉపాధి కల్పిస్తూ..

**ఉన్నత చదువులు చదివారామె. ఉద్యోగం కాదు... నలుగురికి ఉపాధి కల్పించాలి. అనుకున్నారు. అందుకు మోక్ష మేరీ ఎంపిక మార్గం యూనిఫామ్‌లు కుట్టి, అందించడం. ఆ ప్రయత్నం ఆమెను మూడు రాష్ట్రాల్లో రాణించేలా కాదు... పారిశ్రామికవేత్తగానూ నిలిపింది!**

హైదరాబాద్ లోని రామంతాపూర్ మోక్ష మేరీది. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తిచేశాక వివాహమైంది. తరువాత సొంతంగా ఏదైనా చేయాలనుకున్నారు మేరీ. ఈమె పాఠశాల విద్యాభ్యాసమంతా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోనే సాగింది. అందుకే ఆ విద్యార్థులకు తగిన యూనిఫామ్‌లు కుట్టిస్తే బాగుంటుందన్న ఆలోచన తట్టింది దీనితో 29015లో రామంతాపూర్‌లోనే రెండు గదుల రేకుల షెడ్డులో 12మంది మహిళలతో 'కృషి గార్మెంట్'.. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ) కింద బ్యాంకు నుంచి రూ.20 లక్షల రుణం తీసుకుని కావాల్సిన మెషీన్లను తీసుకున్నారు. తొలి ఏడాదే రూ.25 లక్షల టర్నోవర్ చేశారు. మూడో ఏడాదికి రూ.2కోట్లకు చేరేసరికి వ్యాపారంపై మరింత నమ్మకం పెరిగింది. దీంతో గిరిజన, బిసి గురుకులకూ యూనిఫామ్‌లు అందించాలనుకున్నారు మేరీ. అయితే ఇందుకు టెండరు సాధించాలి. ప్రయత్నించి కాంట్రాక్టు దక్కించుకున్నారు. ఇందుకు కావాల్సిన ముడిసరకును గుజరాత్, తమిళనాడు,



పంజాబ్, మహారాష్ట్రల నుంచి.. కుట్టు, కటింగ్‌లకు ప్రత్యేకమైన మెషీన్లను బెంగళూరు నుంచి తెప్పించు కున్నారు. నాణ్యత పాటిస్తూ ఆర్డర్లు సకాలంలో పూర్తిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఆపై వ్యాపారాన్ని ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలకీ విస్తరించారు మేరీ. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోని గురుకులాలకు యూనిఫామ్‌లూ, క్రీడాసంస్థలకు దుస్తులనూ అందిస్తున్నారు. పదేళ్లలోనే.. ప్రస్తుతం ఆమె వ్యాపారం రూ.20 కోట్లకు చేరింది. రేకులషెడ్డు స్థానంలో నాలుగు అంతస్తుల భవనాన్ని సమకూర్చు కున్నారు. ఒంటరి మహిళలు, పేదయువతులకు ఉపాధి ఇవ్వ డంతోపాటు వాళ్లు ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. ఇప్పుడామె దగ్గర 200 మంది ఉద్యోగులున్నారు. బెస్ట్ మాన్యు ఫ్యారర్ అవార్డునీ అందుకున్నారు. తాజాగా వనస్థలిపురం లోనూ మరో యూనిట్‌ని ప్రారంభించారు మేరీ.

## శ్రీకృష్ణుని కలిసిన హనుమంతుడు!

త్రేతాయుగంలోని ఆంజనేయుడు, ద్వాపరయుగంలోని శ్రీకృష్ణుడు పలుమార్లు కలుసుకున్నారని మనలో చాలా మందికి తెలియదు. ఒకసారి కృష్ణార్జునులు నదీ తీరానికి వాహ్యాళికి వెళ్లారు. పార్థుడు కృష్ణా! శ్రీరాముడు గొప్ప విలువిద్య ప్రవీణుడు కదా! తన ధనుర్విద్యతో సముద్రంపై వార నిర్మించాల్సింది కదా! మరి వానరమూక సాయంతో చెట్లు, రాళ్లతో ఎందుకు వంతెన నిర్మింపజేశాడు. అనడిగాడు. పార్థ సారథి తన సహజ చిరునవ్వుతో 'నీ సందేహాన్ని తీర్చగల వాడు హనుమంతుడే' అంటూ ఆంజనేయుని స్మరించాడు. వెంటనే కపిశ్రేష్ఠుడు ప్రత్యక్షమ య్యాడు. అర్జునుని సంశయాన్ని తీర్చమని సూచిం చాడు శ్రీకృష్ణుడు. అప్పుడు అంజనీసుతుడు 'అర్జునా! బాణాలతో ఈ నదిపై వంతెన కట్టి చూపించు' అని అడగ్గా.. వెంటనే అర్జునుడు నదిపై వారధి నిర్మించాడు. తక్షణం కపీంద్రుడు ఆకాశంలోకి ఎగిరి, ఆ వంతెన మీదికి దూకాడు. అది కాస్త విరిగి పోయింది. అది చూసిన అర్జునుడు మరిన్ని బాణాలతో బలోపేతమైన వారధిని నిర్మించాడు. ఈ మారు కూడా మారుతి దాని మీదకు దుమికాడు. అది కూడా విరిగిపోయింది. చివరిసారిగా మరింత దృఢమైన వంతెన నిర్మిస్తానని, అది గనుక విరిగితే అగ్నిప్రవేశం చేస్తానని శపథం చేశాడు. అప్పుడు శ్రీకృష్ణుడు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ఈ మారు నిర్మించిన వంతెన కింద శ్రీకృష్ణ పరమా త్ముడు కూర్మరూపం దాల్చి ఆధారంగా నిలిచాడు. రాయబారంలో సంధి నిమిత్తం కౌరవుల దగ్గరకు వెళ్లినప్పుడు కృష్ణుడు పలికిన మాటల్ని తిరుపతి వేంకట కవులు హృద్యంగా రాశారు. అందులో 'జెండాపై కపిరాజు..' అన్న పద్యం జనప్రియమైంది. దుర్యోధనుణ్ణి ఉద్దేశించి శ్రీకృష్ణుడు ధ్వజం మీద ఆంజనేయుణ్ణి ఉంచి, తెల్లని గుర్రాల్ని కట్టి, కొరడాతో నేను రథం నడుపుతుంటాను. దాని మీద భూమ్యాకాశాలు దద్దరిల్లే విధంగా వింటి వారిని సారిస్తూ, గాండీవాన్ని ధరించిన అర్జునుడు సైన్యాన్ని చీల్చి చెండాడాడు. అలాంటి పరిస్థితిలో నువ్వు సంధి కావాలని ఎంత మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథుడు ఉండడు అంటూ హెచ్చరిస్తాడు.


## లిప్‌స్టిక్ ఎలా వేస్తున్నారు !



ఎంత అందంగా మేకప్ వేసుకున్నా పెదవులకు లిపిస్టిక్ లేకపోతే వెలితిగానే అనిపిస్తుంది. కదా! అయితే లిప్ స్టిక్ ఈ చిన్న చిట్కాలు అను సరిస్తూ చూడండి చక్కనైన అందం మీ సొంతం. ముందుగా మీ శరీర ఛాయకు నప్పే రంగును ఎంపిక చేసుకోవాలి. లిప్ స్టిక్ వేసే ముందు. పెదవులకి మాయిశ్చరైజర్ తప్పక రాయాలి. ఇలా చేస్తే లిప్ స్టిక్ పెదాలపై సమంగా పరుచు కుంటుంది. లేదంటే ప్యాచ్‌లో కనిపిస్తుంది. అన్నీ వద్దు అనుకుంటే లిక్విడ్ లిపిస్టిక్ ఎంచుకుంటే సరి. లిప్ లైనర్ వేసిన తర్వాత లిపిస్టిక్ వేస్తే ఎక్కువసేపు నిలిచి ఉంటుంది. సన్నని పెదాలున్నవారు దీన్నీ ఎంపిక చేసుకుంటే లిప్ ఫిల్లర్ల వైపు అడుగు వేయనవసరం లేదు. అయితే వీరు మాత్రం ముదురు రంగులనే ఎంచుకోవాలి. మేకప్ అంతా అయ్యాక చివర్లో పెదవులకి ఒకసారి టచ్ చేసి, లిప్‌స్టిక్ వేస్తే రంగు చెరిగిపోకుండా ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

## సీతాఫలం మహిళలకు అమృతం

**మామిడి పండ్లకోసం వేసవి ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురు చూసేవారే కాదు... శీతకాలంలో వచ్చే సీతాఫలాల కోసం వేయికళ్లతో వేచి ఉండేవారే ఎక్కువ. ఇవి రుచిలోనే కాదు... ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మరి అవేంటో తెలుసుకుందామా!**



- సీతాఫలాల్లోని విటమిన్ సి, ఫోలేట్లు రోగనిరోధక వ్యవస్థను బలంగా ఉంచుతాయి. ఇందులోని ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణప్రక్రియ సరిగా జరిగేలా చేస్తుంది. అంతేకాదు, ఇది తీపి తినాలనే కోరికను తగ్గించి బరువుతో పాటు పీసీఓఎస్ సమస్యని అదుపులో ఉంచుతుంది.
- ఈ ఫలంలో పుష్కలంగా లభించే బి6... సెరటోనిన్, డోపమైన్ వంటి న్యూరోట్రాన్స్ మిటర్లను ఉత్పత్తి చేయడానికి సాయపడుతుంది. మానసిక ఆందోళనల్ని నియంత్రిస్తుంది.
- మహిళలకు వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో బలం తగ్గుతుంది. అవి దృఢంగా ఉండాలంటే ఎముక సాంద్రతను కాపాడుకోవాలి. ఇందుకోసం సీతాఫలం తింటే సరి. తింటే సరి. వీటిలోని కాల్షియం, మెగ్నీషియం ఆ పనిచేస్తాయి.
- గర్భధారణ సమయంలోనే కాదు, ప్రసవానంతరం కూడా తగిన శక్తిని సీతాఫలం తింటే మంచిది. ఇంట్లో ఇనుము, కాల్షియం త్వరగా కోలుకునేలా చేస్తుంది. ప్రసవనంతర వాపుల్ని తగ్గిస్తాయి.

## తెర

### 'వసుదేవసుతం' చిత్రం నుంచి మెలోడీ సాంగ్ రిలీజ్



రెయిన్‌బో సినిమాస్ బ్యానర్‌పై రూపొందుతున్న 'వసుదేవసుతం'చిత్రం నుంచి మరో అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రానికి సంబంధించి ఏమైపోతుందో అనే మెలోడీ సాంగ్‌ను ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ పాటల రచయిత చంద్రబోస్ అధికారికంగా విడుదల చేశారు. ఇప్పటికే పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసుకున్న ఈ సినిమాపై కొత్త పాట మరింత ఆసక్తి పెంచుతోంది. ఈ చిత్రానికి వైకుంఠ్ బోను దర్శకత్వం వహిస్తుండగా బేబీ చైత్ర శ్రీ బాదర్ల, మాస్టర్ యువ్వాంశ్ కృష్ణ బాదర్ల సమర్పణలో, ధనలక్ష్మి బాదర్ల నిర్మిస్తున్నారు. చిన్న హీరోలతో వస్తున్నప్పటికీ, సినిమా ప్రమోషన్‌కి వస్తున్న స్పందన మాత్రం పెద్ద సినిమాల రేంజ్‌లోనే ఉందనే అనిపిస్తుంది. ఇటీవల హీరో ఆకాశ్ జగన్నాథ్ రిలీజ్ చేసిన టైటిల్ సాంగ్ మంచి ఆదరణ పొందింది. ఇప్పుడు తాజాగా బయటకు వచ్చిన మెలోడీ పాట మాత్రం ప్రేక్షకుల హృదయాలను దోచుకుంటోంది.

### 'అఖండ 2' 3డిలో అద్భుతమైన అనుభూతి ఇస్తుంది



: ప్రెస్ మీట్ లో బ్లాక్ బస్టర్ గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్స్, ఫస్ట్ సింగిల్ తాండవం అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు సృష్టించాయి. ఈ చిత్రం డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ రోజు మేకర్స్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రాన్ని 3డీలోనూ రిలీజ్ చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా బిగ్ రివిల్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ, ఈ వేడుకకు విచ్చేసిన మీడియా మిత్రులకు, నందమూరి అభిమానులకు, త్రీడీ ఎక్స్పీరియన్స్‌ని అద్భుతంగా ఎంజాయ్ చేయడానికి వచ్చిన ప్రేక్షకులకి, అందరికీ ధన్యవాదాలు. చూడాలనుకుంటున్నాం. అందుకే ప్రచారాన్ని ముంబయి నుంచి ప్రారంభించాం. భగవద్గీత, రామాయణం, భారతం. ఇవి మన దేశం ఆత్మ. ఈ మూడిటికి ఉన్న ఆత్మే అఖండ2. అందుకే ఈ సినిమా ఈ దేశ ఆత్మ పరమాత్మ అని చెప్పాను. నిర్మాత గోపి ఆచంట మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ కథ, కాన్వాస్, లొకేషన్ కి త్రీడీలో చేస్తే బాగుంటుందని అనుకున్నాం. డిఓపి సంతోష్ మాట్లాడుతూ, ఇది అద్భుతమైన సినిమా. బాలకృష్ణ తో బోయపాటితో వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. రేస్ త్రీడీ రాజు మాట్లాడుతూ, మా డైరెక్టర్ బోయపాటి శ్రీనుకి నిర్మాతలకు మా హీరో బాలకృష్ణ కి ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. 'అఖండ 2: తాండవం'2దీ, 3దీ రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

### 'ఘంటసాల ది గ్రేట్' టీజర్ లాంచ్



దర్శక, నిర్మాత ఆదిత్య హాసన్..సినీ సంగీత ప్రపంచంలో ఘంటసాల వేంకటేశ్వరరావు (ఘంటసాల)వారి చరిత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఆయన జీవిత చరిత్రను ఆధారంగా చేసుకుని 'ఘంటసాల ది గ్రేట్' అనే మూవీని అన్యుక్త్ రామ్ పిక్చర్స్ సమర్పణలో సి.హెచ్. ఫణి నిర్మాణ సారథ్యంలో సి.హెచ్. రామారావు రచన, దర్శకత్వంలో తెరకెక్కించారు. ఈ సినిమాలో కృష్ణ చైతన్య ఘంటసాలగా, మృదుల ఘంటసాల సావిత్రమ్మగా, చిన్న ఘంటసాలగా తులసి మూవీ ఫేమ్ అతులిత నటించగా.. సుమన్ ముఖ్య పాత్రను పోషించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 12న విడుదల చేయబోతోన్నారు అన్నారు. ఆదిత్య హాసన్ మాట్లాడుతూ, 'నాకు ఇండస్ట్రీలో అశోక్ అనే మిత్రుడు ద్వారా బాలాజీ, రామారావు వద్ద పని చేసే అవకాశం వచ్చింది అన్నారు. హీరో కృష్ణ చైతన్య మాట్లాడుతూ, 'ఘంటసాల ది గ్రేట్' చిత్రంలో ఘంటసాల గారి పాత్రను పోషించడం అదృష్టంగా భావిస్తున్నాను..దర్శకుడు రామారావు మాట్లాడుతూ, నా శిష్యుడు ఆదిత్య హాసన్ నా చిత్ర కార్యక్రమానికి వచ్చి టీజర్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. పాట అని అనగానే అందరికీ ఘంటసాల గుర్తుకు వస్తారు. సింగర్‌గా కంటే ఆయన వ్యక్తిత్వం గురించి అందరికీ తెలియాలని ఈ సినిమాను తీశాను.

### '12ఎ రైల్వే కాలనీ' లో నా క్యారెక్టర్ గుర్తుండిపోతుంది

**హీరోయిన్ కామాక్షి భాస్కర్ల**



హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12 రైల్వే కాలనీ' ఎక్స్‌యిటింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో పొలిమేర మూవీ సిరీస్ తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తున్నారు. నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కామాక్షి భాస్కర్ల ఈ సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలాఉండబోతుంది?**

ఇందులో నరేష్‌కి జోడిగా కనిపిస్తాను. నా క్యారెక్టర్ పేరు ఆరాధన. నా క్యారెక్టర్ ఎక్కడ నుంచి వచ్చింది ఏం చేస్తుందనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.

**నరేష్‌తోవర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నరేష్ చాలా సైలెంట్ పర్సన్. మేము ఎప్పుడు కూడా సినిమాలు గురించి మాట్లాడుతుంటాము.

**కొత్తగా చేస్తున్న సినిమాలు గురించి?**

ప్రస్తుతం డెకాయిట్ షూటింగ్ జరుగుతోంది. ఇంకొక పెద్ద సినిమా ఉంది. అది మేకర్స్ ఏ అనౌన్స్ చేస్తారు. అలాగే పొలిమేర 3 కూడా మొదలు పెట్టాలి.

### మహేందర్, పరుచూరితో తిరువీర్ మరో కొత్తచిత్రం





లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'ప్రీ వెడ్డింగ్ షో'తో అద్భుతమైన విజయాన్ని అందుకున్న యంగ్ హీరో తిరువీర్ మరో ఎక్స్‌యిటింగ్ ప్రాజెక్ట్ సైన్ చేశారు. ఈ చిత్రానికి మహేందర్ కుడుదుల దర్శకత్వం వహిస్తున్నారు. ఆధ్య మూవీ మేకర్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1గా పరుచూరి వెంకటేశ్వరరావు నిర్మిస్తున్నారు. ఈ రోజు ఈ చిత్రాన్ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు వివేక్ ఆత్రేయ క్లాప్ కొట్టారు. దామోదర ప్రసాద్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఫస్ట్ షాట్ కు తమ్మారెడ్డి భరద్వాజ గౌరవ దర్శకత్వం వహించారు. దర్శకుడు స్వరూప్ మేకర్స్ కు స్క్రిప్ట్ అందించారు. పూజా కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ చిత్రం పల్లెటూరు నేపథ్యంలో సరదా, సందడితో కూడిన ఓ అద్భుతమైన ప్రేమకథగాఉండబోతోంది.

### "మా రాముడు అందరివాడు" ఆడియో లాంచ్

అనుముల ప్రొడక్షన్స్, శ్రీరామ్ క్రియేషన్స్ సంయుక్తంగా యద్దనపూడి మైకిల్ దర్శకత్వంలో అనుముల లక్ష్మణరావు, పల్లకొండ శ్రీరాములు నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం మా రాముడు అందరివాడు. శ్రీరామ్, స్వాతి జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో హీరో సుమన్, సమ్మెట గాంధీ, నాగ మహేష్, బాహుబలి ప్రభాకర్, ఆనంద్ భారతి, జబర్దస్ అప్పారావు, చిట్టి బాబు, గడ్డం నవీన్, లక్ష్మణ్ రావు తదితరులు కీలకపాత్రలు పోషించారు. మనిష్ కుమార్ సంగీత దర్శకత్వంలో వినోద్ సినిమాటోగ్రాఫర్‌గా తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం భాషలో పాన్ ఇండియా స్థాయిలో యాక్షన్, డ్రామా, సస్పెన్, ఎమోషన్స్ చిత్రంలో క్యారీ చేస్తూ ఈ చిత్రం రానుంది. నర్ర సాయికుమార్ కోరియోగ్రఫీ చేయగా గీత మాధురి, రమ్య బెహర, నల్గొండ గద్దర్ నరసన్న, మనీష్ కుమార్ ఈ చిత్రంలోని పాటలను తన స్వరాన్ని అందించారు. త్వరలో ప్రేక్షకులను వెండి తెరపై అలరించనున్న ఈ చిత్ర టీజర్, ఆడియో లాంచ్ కార్యక్రమం పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో హైదరాబాద్ లోని ప్రసాద్ లాబ్స్ లో లాంచ్ కావడం జరిగింది. ఈ సందర్భంగా నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ముందుగా మంచి టైటిల్‌తో ప్రేక్షకుల ముందు రావడం గొప్ప విషయం. దర్శకుడు మైకిల్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఈ సినిమాలోని 4 పాటలు అన్ని నేను రాసాను, దానికి నేను ఎంతో గర్విస్తున్నానునిర్మాతలక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, మా చిత్ర టీజర్, ఆడియో లాంచ్ వేడుకకు విచ్చేసిన అందరికీ నానమస్కారం. అందరికీ సినిమాలో నటించినందుకు థాంక్స్ అన్నారు.

